మెయిన్ గత వారం రోజుల్లో విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
19-5-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 109 పేజీలు: 12 వెల: 8.00

**హర్యానాలో బస్సు దగ్ధం 10 మంది మృతి**

**కొత్త ఎంపీల స్వాగతానికి పార్లమెంటులో ఏర్పాట్లు** 5లో

# వడివడిగా సిట్ దర్యాప్తు

## క్షేత్రస్థాయికి తరలి వెళ్లిన టీమ్ సభ్యులు

## పోల్ అల్లర్లపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు, సిసి టివి ఫుటేజ్‌ల పరిశీలన

## డిజిపితో సిట్ చీఫ్ వినీత్ బ్రిజ్‌లాల్ భేటీ

## రెండు రోజుల్లో పురోగతి సాధిస్తాం: బ్రిజ్‌లాల్



**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్**

ఎన్నికల పోలింగ్ తరువాత రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో చెలరేగిన అల్లర్లు, హింసాకాండలపై దర్యాప్తు చేయడానికి నియమించిన సిట్ బృందం క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రారంభించింది. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో శుక్రవారం రాత్రి సమయంలో వినీత్ బ్రిజ్‌లాల్ నేతృత్వంలో ఏర్పాటైన సిట్ బృందం దర్యాప్తు ముమ్మరం చేసింది. శనివారం ఉదయం కమిటీలోని 13 మంది అధికారులు సిట్ చీఫ్ వినీత్ బ్రిజ్‌లాల్‌కు రిపోర్టు చేశారు. దర్యాప్తుపై సమీక్ష నిర్వహించిన తరువాత మూడు బృందా లుగా విడిపోయి మాచర్ల, తిరుపతి, తాడిపత్రికి తరలివెళ్లాయి. అనంతరం సిట్ చీఫ్ బ్రిజ్‌లాల్ రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్‌గుప్తతో భేటీ అయ్యారు. ఎన్నికల సమయంలోను, ఆ తరువాత జరిగిన ఘటన గురించి సుదీర్ఘంగా చర్చించారు.

దర్యాప్తు కొనసాగించే విధానం, ఏయే అంశాలపై దృష్టి సారించాలి అన్న అంశాలపై ప్రధానంగా సమీక్షించారు. ఒక పథకం ప్రకారం ఈ దాడులు జరిగాయని, ఇందులో కీలక వ్యక్తులు ఏ స్థాయిలో ఉన్నా వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు వెంటనే అరెస్టులు చేయాలని సిట్ చీఫ్ బ్రిజ్‌లాల్‌కు డిజిపి గుప్తా ఆదేశించారు. ఇందులో పోలీసుల వైఫల్యంపై కూడా సమగ్ర దర్యాప్తు చేసి నివేదిక అందించాలని సూచించారు. కాగా ఎప్పటికప్పుడు దర్యాప్తుకు సంబంధించిన నివేదికలను ఎన్నికల కమిషన్‌కు ఇవ్వడానికి రంగం సిద్ధం చేశారు. ఈ సందర్భంగా బ్రిజ్‌లాల్ మాట్లాడుతూ సిట్ అధికారులు క్లూస్ టీమ్, ఇతర ప్రత్యేక బృందాల సహకారం తీసుకుని దర్యాప్తు చేస్తారని వివరించారు. ఘటనలకు సంబంధించి ఆయా పోలీసు స్టేషన్లలో నమోదైన ఎఫ్ఐఆర్‌ను పరిశీలించడంతో పాటు అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో ఉన్న సిసి టివిలు ఫుటేజీలను సేకరించి నిందితులను గుర్తిస్తామని ఆయనఅన్నారు. రెండు రోజుల్లోగా ఈ అల్లర్లకు సంబంధించి సమగ్ర నివేదికను రూపొందించి డిజిపికి, ఎన్నికల కమిషన్‌కు ఇస్తామని ఆయన పేర్కొన్నారు. సిట్ అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి అల్లర్లు జరిగిన ప్రాంతాలకు తరలివెళ్లారని ఆయన వివరించారు.

సిట్ అధికారులు తాడిపత్రి, మాచర్ల, గురజాల, నరసరావుపేట, సత్తెనపల్లి, తిరుపతి, కారంపూడి తదితర ప్రాంతాలకు తరలివెళ్లారు. ఆయా జిల్లా ఉన్నతాధికారులతో సమావేశమై ప్రాథమిక వివరాలు సేకరించారు. ముఖ్యంగా అల్లర్ల సమయంలో నమోదైన ఎఫ్ఐఆర్‌లను పరి >>2



శనివారం విశాఖలో ఇవిఎంలు భద్రపరచిన స్ట్రాంగ్ రూంలను పరిశీలిస్తున్న సిఇఒ ముకేష్‌కుమార్ మీనా

## స్ట్రాంగ్‌రూంల వద్ద భద్రతను

# పరిశీలించిన సిఇఒ

### కలెక్టర్, పోలీసు కమిషనర్‌తో కలిసి తనిఖీలు

**విశాఖపట్నం, మే 18, ప్రభాతవార్త:** ఇవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద అన్ని రకాల భద్రతా ప్రమాణాలు పాటించాలని పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్త వహించాలని జిల్లా అధికారులకు సూచించారు. ఎయు ఇంజినీరింగ్ కళాశాల పరిధిలో ఏర్పాట్లు చేసిన ఇవిఎంల స్ట్రాంగ్‌రూమ్‌లను జిల్లా ఎన్నికల >>2



లట్కర్ శ్రీకేశ్ బాలాజీ



హర్షవర్ధన్



గౌతమిశాలిని



మల్లికా గార్గ్

## కొత్త కలెక్టర్, ఎస్పీలను

# నియమించిన ఇసి

### పల్నాడు కలెక్టర్ : లట్కర్ శ్రీకేశ్ బాలాజీ

### తిరుపతి, అనంతపురం, పల్నాడు ఎస్పీలుగా హర్షవర్ధన్, గౌతమి శాలిని, మల్లికా గార్గ్

**విజయవాడ,మే18,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ఇటీవల కేంద్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు బదిలీ అయిన ఐఎఎస్.ఐపిఎస్ అధికారుల స్థానే కొత్తవారు నియమితులయ్యారు. ఎపిలో ఎన్నికల పోలింగ్ అనంతరం చోటు చేసుకున్న అవాంఛనీయ పరిస్థితులు నియంత్రించడంలో విఫలమయ్యారనే అభియోగంపై పల్నాడు జిల్లా కలెక్టర్‌తో తిరుపతి, అనంతపురం.పల్నాడు కలెక్టర్లను వారి విధులకు దూరంగా పెట్టింది.వారి స్థానే కొత్త వారిని నియమించేందుకు ప్రతిపాదనలను పంపాలను ఎపి ప్రభుత్వాన్ని ఇసి ఆదేశించింది.

ప్రభుత్వం ప్రతిపాదించిన ఫ్యానల్స్‌ను పరిశీలించిన తరువాత పల్నాడు జిల్లా కలెక్టరుగా లట్కర్‌శ్రీకేశ్ బాలాజీని, పల్నాడు ఎస్పీగా మల్లికా గార్గ్, తిరుపతి ఎస్పీగా హార్షవర్దన్, అనంతపురం ఎస్పీగా గౌతమి సాలిని నియమించింది.ఏపీలో పోలింగ్ రోజు,ఆ తరువాతి రోజుల్లో చెలరేగిన హింసాత్మక అంశాలను కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా తప్పుబట్టింది. అసహనం వ్యక్తం చేసింది. ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి. డిజిపి హరీష్‌కుమార్ గుప్తాలతో బేటీ తరువాత వారి నివేదికలను అనుసరించి మూడు జిల్లాల ఉన్నతాధికారులను బదిలీ చేసి,వారిపై శాఖాపరమైన విచారణకు ఆదేశించింది.

ఇక బదిలీ చేసిన పలువురు డీఎస్పీ, డిసిపి, ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారుల స్థానే కొత్త వారి నియామకానికి కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది.ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ కావాల్సి ఉంది.



## లండన్‌లో సిఎం జగన్

### విజయవాడ ఎయిర్‌పోర్టులో అనుమానాస్పదుని అరెస్టు

**విజయవాడ,మే 18, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల్లో కీలక ఘట్టమైన పోలింగ్ ముగియడంతో విదేశీ పర్యటనకు వెళ్లారు వైఎస్సార్సీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిన్న అర్ధరాత్రి కుటుంబ సభ్యులతో కలిసి విజయవాడ (గన్నవరం ఎయిర్‌పోర్ట్) నుంచి బయల్దేరి వెళ్లారు. ఆయన ఇప్పటికే లండన్ చేరుకున్నారు.ఆయనకు అక్కడి ఎన్ఆర్ఐ వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.అయితే లండన్ పర్యటనకు వెళ్తున్న సిఎం వైఎస్ జగన్‌కు గన్నవరం ఎయిర్ పోర్ట్‌లో మంత్రులు జోగి రమేష్, కొట్టు సత్య నారాయణ, ఎంపీ నందిగం సురేష్, చెవిరెడ్డి, సామినేని ఉదయభాను, మల్లాది విష్ణు తదితర వైఎస్సార్సీ నేతలు సెండాఫ్ ఇచ్చారు. ఈ నెల 31వ తేదీ తిరిగి >>2

# అనుమానితులపై నిఘా



- ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో పాత నేరస్తులపై వల: డిజిపి
- విధిగా వాహనాల తనిఖీ
- ఇసి ఆదేశాలతో గట్టి చర్యలు తీసుకున్న పోలీసు యంత్రాంగం

**విజయవాడ, మే18, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులు,రౌడీ షీటర్లు,అనుమానితులపై నిఘా పెట్టాలని ఎపి డిజిపి హరీష్‌కుమార్ గుప్తా ఆదేశాలు జారీ చేసారు.ప్రతి స్టేషను పరిధిలోను గత సార్వత్రిక ఎన్నికల సందర్భంలో నేరాలకు పాల్పడిన వారిని విచారించాలని ఆదేశించారు. అవసరం అనుకుంటే వారిని బైండోవర్ చేయడం, అదుపులోకి తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా ఎక్కడైనా ప్రజలను రెచ్చగొట్టేరీతిలో వ్యవహరిస్తున్నారనే అభియోగాలు వస్తే, వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. సామాజిక సున్నిత పరిస్థితులకు కారణమవుతారను కుంటే వారిని గృహనిర్భందం చేయాలని ఆదేశించారు.

ఎక్కడా గుంపులు,గుంపులు జనం కూడి వున్న అక్కడి నుంచి వారిని పంపించి వేయాలని ఆదేశించారు.నగరాలు,పట్టణాల్లో రద్దీగా ఉండే ప్రాంతాలు, శివారు ప్రాంతాల్లో గతంలో తారస పడని,అనుమానస్పద ప్రవర్తన కలిగిన వారు కన్పిస్తే వారిపై దృష్టిపెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఎపిలో ఎన్నికల పోలింగ్ తేదీ.తరువాత రోజుల పరిణామాలపై ఎపి పోలీసు సీరియస్‌గా ఉంది.ఇప్పటికే ఇంచుమించు గత వారం రోజులుగా చోటు చేసుకుంటున్న పరిణామాలపై రాష్ట్ర ప్రభుత్వంపైన,పోలీసు వ్యవస్థపై కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపిలకు సమన్లు ఇచ్చింది.వారిని ఢిల్లీకి పిలిపించి ప్రత్యక్ష వివరణ తీసుకుంది. పల్నాడు,తిరుపతి జిల్లాల్లో ఐఎఎస్,ఐపిఎస్ అధికారులతో పాటు పలువురిపై చర్యలు తీసుకుంది.అంతేకాకుండా ఇసి ఆదేశాలకు అనుగుణంగా డిజిపి అల్లర్లపై సిట్‌ను నియమించారు.పల్నాడు జిల్లా 144వ ఐపిసి సెక్షన్ కొనసాగుతుంది. గురజాల నియోజకవర్గంలో 192 మందిపై కేసులు నమోదు చేసారు.

కేసునుపల్లి.నడికుడి,ఇరికెపల్లి,మాదినపాడు,దాచేపల్లి, ముత్యాలంపాడు గ్రామాల్లో గొడవలు జరిగాయి. దాచేపల్లిల్లో 70మందిపై కేసులు నమోదు చేసారు.గురజాల మండలంలోని చర్లగుడిపాడు, దైద గ్రామాల్లో గొడవలు జరిగాయి. మాచవరం మండలంలో 45 మంది మీద కేసులు నమోదయ్యాయి.పిడుగు రాళ్ల మండల పరిధిలోని పెద్ద అగ్రహారం, కరాలపాడు, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో మొత్తం 67మందిపై సెక్షన్ 307,324,323 కింద కేసులు నమోదు చేసారు. సత్తెనపల్లి నియోజకవర్గం పరిధిలో 34 మందవి కేసులు నమోదు చేసారు.

అనంతపురం జిల్లాల్లో అల్లరు అధికంగా జరిగాయి.ఈ పరిస్థితుల నడుమ డిజిపి హరీష్‌కుమార్ గుప్తా ఎక్కడిక్కడ పోలీసు భద్రతను పెంచుతున్నారు. ఇసి ఆదేశాల మేరకు డిజిపి నియమించిన వినీత్ బ్రిజ్‌లాల్ ఆధ్వర్యం లోని సిట్ తిరుపతిలో హింసాత్మక ఘటనలు జరిగిన చోట విచారణ ప్రారంభించింది. డిజిపి రాష్ట్రంలోని 25 పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోను పోలీసు నిఘా,భద్రత చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. ప్రతి స్టేషన్ నుంచి ఎప్పటికప్పుడు నివేదికలుండాలని ఆదేశించారు. కొత్తగా తిరుగాడే వాహనాలు, అనుమానం అన్పించిన వాహనాలను తనిఖీచేయా లని డిజిపి ఆదేశించారు.వాహానాల తనిఖీ నిరంతర ప్రక్రియ సాగాలన్నారు.

## మరో నాలుగు రోజులు

# వర్ష సూచన

**విజయవాడ,మే18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వాతావరణం చల్లబడింది. రాగల మూడు, నాలుగు రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.రాయలసీమను ఆనుకుని ఉత్తర తమిళనాడు మీదుగా ఆవర్తనం ఛత్తీస్ గఢ్ నుంచి కొమోరిన్ వరకు విస్తరించి ఉన్న ద్రోణి. ఏపీలో కొన్ని ప్రాంతాల్లో వాతావరణం చల్లబడింది. ఉపరితల ఆవర్తనం, ద్రోణి కారణంగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తుండడమే అందుకు కారణం. ఇంచుమించు గత రెండు నెలల నుంచి మండుటెండలతో అల్లాడిపోయిన ప్రజలు, గత కొన్ని రోజులుగా కురుస్తున్న ఓ మోస్తరు వర్షాలతో సేదదీరుతున్నారు. తాజాగా, ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ(ఏపీఎస్డీఎంఏ) రాష్ట్రానికి వర్ష సూచన చేసింది. ఏపీలో మరో నాలుగు రోజుల పాటు వర్షాలు పడతాయని వెల్లడించింది. రాయలసీమను ఆనుకుని ఉత్తర తమిళనాడు మీదుగా ఆవర్తనం కొనసాగుతోంది, అదే సమయంలో ఛత్తీస్ గఢ్ నుంచి కొమోరిన్ ప్రాంతం వరకు ద్రోణి విస్తరించి ఉన్నట్టు తెలిపింది. ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో రేపు నెల్లూరు, ప్రకాశం, అల్లూరి సీతారామరాజు, తిరుపతి, అనతంపురం, అన్నమయ్య, సత్యసాయి. చిత్తూరు, నంద్యాల, వైఎస్సార్ కడప, కర్నూలు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఏపీఎస్డీఎంఏ వివరించింది. కోనసీమ, కృష్ణా, పార్వతీపురం మన్యం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, బాపట, పల్నాడు, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

## భారీ వర్షాలతో దాళ్వా ధాన్యానికి నష్టాలు

### పొలాల్లో తిరగబడుతున్న కోత మిషన్లు, సంచులు దొరక్క అగచాట్లు

2లో

# అందరి దృష్టి రాయ్‌బరేలిపైనే



శనివారం రాయ్‌బరేలీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తెలంగాణ మంత్రి సీతక్క

### అక్కడే మకాంవేసిన తెలంగాణ కాంగ్రెస్ నేతలు

### ఇంటింటి ప్రచారంలో మంత్రి సీతక్క, విహెచ్

### రాహుల్ నియోజకవర్గంలో రేపే ఎన్నిక

**హైదరాబాద్, మే 18,ప్రభాతవార్త:** దక్షిణ భారత భాషల ప్రభావం,ఉర్దూ,తెలుగు పదబంధాలతో ఉండే హైదరాబాద్ హిందీ అంటే ఉత్తరాది వారికి తెగ ముచ్చట ఇప్పుడు మనోళ్లు రాయబరేలీలో ప్రచారం చేస్తుండటంతో అక్కడి ప్రజలు మన యాసను హైదరాబాద్ బిర్యానీ తింటున్నట్లుగా తెగ ఎంజాయ్ చేస్తున్నారు. 'చిచా' ఇసితాహాను 'ఐసీస్', 'కిరాక్' 'పొట్టి'"దేదే' 'నక్కొ" వంటి విభిన్న పదబంధాలతో కూడిన వ్యాఖ్య నిర్మాణాలతో రాయ్ బరేలీలో రాహుల్‌గాంధీ ప్రచారంను పరుగులు పెట్టిస్తున్నారు మన తెలంగాణ కాంగ్రెస్ నాయకులు. రాహుల్ కోసం కిరాక్ (అద్భుతమైన) ప్రచారం కొనసాగిస్తున్నారు. తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు ముగిసినవెంటనే తెలంగాణ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పోటీ చేస్తున్న రాయబరేలీకి పరుగులు పెట్టి అక్కడ వీధుల్లో ప్రచారం చేస్తూ చెమటోడ్చి శ్రమిస్తున్నారు. రాహుల్‌గాంధీ మే 3న నామినేషన్‌దాఖలు చేయగా ఆ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరైనారు. మే 20న రాయబరేలీలో దిగువసభ సభ్యుడిని ఎన్నుకోవడానికి >>2



శనివారం గుత్తి శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

## ఘోర ప్రమాదం

## పెళ్లికొడుకు సహా

# ఆరుగురు దుర్మరణం

## లారీని ఢీకొన్న కారు

### పెళ్లిపనులకు హైదరాబాద్ వెళ్లివస్తుండగా గుత్తి శివారులో దుర్ఘటన

**గుత్తి, మే 18 ప్రభాతవార్త:** వివాహం నిశ్చయమై వచ్చే నెలలో పెళ్లి జరగాల్సి వుంది. పెళ్లి పనుల్లో భాగంగా హైదరాబాద్‌లో షాపింగ్ చేసుకుని ఒక గంటలోపు ఇంటికి చేరుకుంటామన్న ఆ కుటుంబీకులు రెప్పపాటులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మినహా కుటుంబం యావత్తు మృత్యుపాలైంది. పెళ్లిబాజాలు మోగాల్సిన ఆ ఇంట మృత్యుఘంటికలు మ్రోగాయి. అనంతపురం జిల్లా గుత్తి పట్టణ శివారులోని 44వ జాతీయ రహదారిపై హైదరాబాద్ నుండి అనంతపురం వస్తున్న కారు డ్రైవర్ నిద్రమత్తు కారణంగా హైదరాబాద్‌కు వెళుతున్న లారీని ఢీ కొనడంతో ఒకే కుటుంబానికి చెందిన అనంతపురం పట్టణవాసులు 6 మంది మృత్యువాతపడగా. డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం అనంతపురంకు తరలించారు.

అనంతపురంకు చెందిన వారు హైదరాబాద్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా డ్రైవర్ నిద్రమత్తు కారణంగా కారు డివైడర్ ఎక్కి హైదరాబాద్ వెళుతున్న లారీని ఢీ కొంది. రెప్పపాటులోజరిగిన ఈ ప్రమాదం సంఘటనలో ఒకే కుటుంబానికి చెందిన >>2

19-5pg2exHMNWJQE.qxd:19-5pg2exHMNWJQE.qxd 1/1/02 6:27 AM Page 1





శనివారం శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో ఇవిఎంలు భద్రపరచిన స్ట్రాంగ్‌రూంలను పరిశీలిస్తున్న సిఇఒ

# పరిశీలించిన సిఇఒ

>> అధికారి కలెక్టర్ డా ఎ మల్లికార్జున, పోలీసు కమిషనర్ డా. ఎ రవిశంకర్‌తో కలిసి శనివారం ఉదయం ఆయన పరిశీలించారు విశాఖ పార్లమెంటుతో పాటు ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్‌లను తనిఖీ చేశారు. అక్కడ పరిస్థితులను గమనించారు. తలుపులకు వేసి తాళాలను వాటికున్న సీళ్లను సునిశితంగా పరిశీలించారు. అన్ని చోట్లా సిసి కెమెరాలు ఉన్నాయా లేదా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారా లేదా అనే అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు తనిఖీ అనంతరం లాగ్ బుక్లో సంతకం చేశారు. మూడెంచల భద్రతను పాటించాలని ఇక్కడి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. అనధికార వ్యక్తులను స్ట్రాంగ్ రూమ్‌లు ఉన్న ప్రాంతంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ అనమతించరాదని చెప్పారు.

**శ్రీకాకుళంలో..**

ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్టమైన భద్రత ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనా ఆదేశించారు. శ్రీకాకుళంలోని శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌లను ఆయన జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సమూన్, జిల్లా ఎస్పీ జిఆర్. రాధికలతో కలిసి శనివారం పరిశీలించారు. శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గంతో పాటు ఎనిమిది శాసనసభా నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్‌లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. తలుపులకు వేసిన తాళాలను, తాళాలకున్న సీళ్లను ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. అనధికార వ్యక్తులను స్ట్రాంగ్ రూమ్‌లు ఉన్న ప్రాంతంలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించ వద్దని ఆయన ఈ సందర్భంగా జిల్లా అధికారులకు స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తమీమా అన్సారియా, టెక్కలి రిటర్నింగ్ అధికారి నూరుల్ కమర్, జిల్లా పరిషత్ సీఈవో వెంకటేశ్వరరావు, డిపీవో వెంకటేశ్వరరావు, ఆయా నియోజకవర్గాలకు సంబంధించిన రిటర్నింగ్ అధికారులు, తహాశీల్దార్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వడివడిగా సిట్ దర్యాప్తు

>> శీలిస్తున్నారు. అల్లర్లకు కారకులైన వ్యక్తులపై ప్రధానంగా దృష్టి సారించారు. అల్లర్లకు స్థానిక పోలీసులు సహకరించారని ఆరోపణలు ఉండటంతో ఆ దిశగా కూడా పరిశీలిస్తున్నారు. స్థానిక పోలీసులు ఉద్దేశ్యపూర్వకంగా అల్లర్ల సహకారం ఇస్తే వారి వివరాలతో మరో నివేదికను తయారు చేస్తున్నారు. ప్రాథమికంగా ఈ అల్లర్లు జరిగే సమయంలోను స్థానిక పోలీసుల సకాలంలో స్పంధించలేదన్న విషయం సిట్ అధికారుల దృష్టికి వచ్చింది. అదేవిధంగా అల్లర్లు, హింసాకాండ జరిగే పరిస్థితులు ఉన్నాయని ముందుగానే సమాచారం అందినప్పటికీ క్షేత్రస్థాయిలో సీరియస్‌గా తీసుకోలేదని, దీనితో అల్లర్లు కాస్తా హింసాకాండకు దారితీసిందన్న అభిప్రాయానికి సిట్ అధికారులు వచ్చారు. ఎన్నికల ఓట్ల కౌంటింగ్ జరిగే వరకు కూడా ఉద్రిక్తతలు కొనసాగే పరిస్థితులు ఉన్నాయని నిఘా వర్గాలు హెచ్చరించడంతో అన్ని జిల్లాల ఎస్పీలకు డిజిపి అప్రమత్తం చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా అల్లర్లు జరిగిన పరిధిలో ఉన్న పోలీసు స్టేషన్లలో పనిచేస్తున్న అధికారులకు మెమోలు జారీ చేయాలని నిర్ణయించారు. ఈమేరకు కడప ఎస్పీ సిద్దార్థ కౌశల్ ఇప్పటికే ఒక సిఐకు, ఆయిదుగురు ఎస్ఐలకు ఛార్జి మెమోలు జారీ చేశారు. అదేవిధంగా హింసాత్మక ఘటనలకు పాల్పడటానికి ప్రయత్నించే రాజకీయ నేతలు, సిట్టింగ్ ఎమ్మెల్యేలపై నిఘా పెంచారు. వారి కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో రెండవ టౌన్ పోలీసు స్టేషన్‌లో సిట్ బృందం దర్యాప్తు చేపట్టింది. స్థానిక పోలీసులతో ఘటనా వివరాలపై ఆరా తీయడంతో పాటు ఎఫ్ఐఆర్‌లను పరిశీలించారు. అదేవిధంగా తెలుగుదేశం, వైసీపీ నేతలు ఇచ్చిన ఫిర్యాదులపై కూడా సమీక్ష జరిపారు. అదేవిధంగా ఈ ఘటనల్లో గాయపడిన వారిని, ఘటనాస్థలంలో ఉన్న ప్రత్యక్ష సాక్షులను విచారించే అవకాశం ఉంది. స్థానికంగా ఉన్న పరిస్థితులను బేరిజు వేయడం ద్వారా ఈ హింసాకాండ ఒక పథకం ప్రకారం జరిగాయా, లేక ఒక్కసారిగా చెలరేగిన ఉద్రిక్తతల వల్ల జరిగాయా అన్న అంశంపై కూడా సిట్ బృందాలు దృష్టి సారిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 12 మంది ఎమ్మెల్యేలు, కీలక నేతలు గృహనిర్భందంలో ఉంచారు. తిరుపతిలో జరిగిన ఘటనలో 13 మంది అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మరికొందరిని అరెస్ట్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొందరు నేతలు పుదుచ్చేరికి వెళ్లిపోయినట్లు సమాచారం అందడంతో ప్రత్యేక బృందాలు తరలివెళ్లాయి. ఇప్పటి వరకు 29మంది అధికారులపై ఎన్నికల కమిషన్ క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. కొందరిని సస్పెండ్ చేయగా, మరికొందరికి ఎటువంటి బాధ్యతలు కల్పించకుండా హెడ్‌కార్వర్ట్స్‌లో రిపోర్టు చేయాలని ఆదేశించింది. ప్రస్తుతం సిట్ బృందం క్షేత్రస్థాయిలో దర్యాప్తుచేసి రెండు రోజుల్లో నివేదికను సమర్పించనుంది. ఈ నివేదికలో పొందుపరిచిన అంశాలను పరిశీలించిన తరువాత మరికొందరు అధికారులు, సిబ్బందిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# భారీ వర్షాలతో దాళ్వా ధాన్యానికి నష్టాలు

## పొలాల్లో తిరగబడుతున్న కోత మిషన్లు,

## సంచులు దొరక్క అగచాట్లు

**ప్రభాతవార్త : నరసాపురం:** వేసవి సీజన్‌లో రోహిణి కార్తెకు ముందు భారీ వర్షాలు కురవడంతో దాళ్వా ధాన్యానికి నష్టాలు ఎదురయ్యాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల్లో ఏలూరు జిల్లాల్లో 15శాతం, పశ్చిమలో 20శాతం వరకు ధాన్యం ఇంకా సురక్షిత ప్రాంతానికి చేరాల్సి వుంది కాలువ శివారు ప్రాంతాలలో ఇంకా కోతలు కూడా పూర్తికాలేదు. ఆఖరున ఊడ్చిన చేలు కష్టాలను ఎదుర్కొంటున్నాయి. ఈ ఆయకట్టు రైతులు కూడా ధాన్యాన్ని గట్టుకు చేర్చలేక చేర్చిన ధాన్యాన్ని రవాణ చేయటానికి సంచులు అందక ఇబ్బందులు పడుతున్నారు. సగటున 45 నుండి 50 బస్తాలు దిగుబడి వచ్చింది ముందు ఊడ్చిన రైతులు బాగానే గట్టుకు చేరుకున్నారు వారికి ఎకౌంట్‌లోకి ధాన్యం డబ్బులు కూడా పడ్డాయి. ఎటువచ్చి ఆఖరి వరకు వున్నవారికే వర్షం కష్టాలు తెచ్చింది. ఇంతవరకు ఏలూరు జిల్లాల్లో 2,16,740 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేశారు. దాదాపు 2లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి రైస్‌మిల్లులకు సెలెక్ట్ చేసి పంపడం జరిగింది. రైతుల వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలకు 225.65 కోట్ల రూపాయలు జమచేశారు. భీమవరం జిల్లాలో కూడా ఇదే పరిస్థితి నెలకొనివుంది అయితే ఈ జిల్లాల్లో గోదావరి, సముద్ర పరివాహక ప్రాంతాలలోని మండలాలలో మాత్రం ధాన్యం పూర్తిగా ఒబ్బిడికాలేదు.

వర్షం దెబ్బకు తడిచిన ధాన్యం, రంగు మారిన ధాన్యంతో రైతులు నష్టపోయారు. క్వింటాకు గ్రేడ్1 ధాన్యానికి రూ.2203 లు గిట్టుబాటు ధరగా ప్రకటించిన పెద్దగా ప్రయోజనం లేకుండా పోయింది. పశ్చిమలో 306 రైతు బరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుకు ఉపక్రమించారు. జూన్ మొదటి వారానికి గాని రబీలో పండిన ధాన్యం మొత్తం మిల్లులకు చేరదు అయితే అకస్మాత్తుగా కురుస్తున్న భారీ వర్షాలకు రైతులు సతమతమవుతున్నారు.



శనివారం ఢిల్లీ మెట్రో రైలులో ప్రయాణించిన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

# లండన్‌లో సిఎం జగన్

>> బెజవాడ చేరుకోనున్నారు సిఎం వైఎస్ జగన్. అయితే, సిఎం జగన్ లండన్ వెళ్లే సమయంలో ఎయిర్‌పోర్ట్‌లో అనుమానస్పదంగా కనిపించిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వ్యక్తి అమెరికాలోని వాషింగ్టన్‌కు చెందిన డాక్టర్ తుళ్లూరు లోకేష్‌గాగుర్తించారు. లోకేష్‌కి అమెరికన్ సిటిజన్ షిప్ ఉన్నట్టు కూడా నిర్ధారణకు వచ్చారు పోలీసులు. అయితే సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విదేశీ పర్యటనకు సంబంధించిన కొన్ని మెసేజ్‌లు ముందుగానే లోకేష్ పెట్టినట్టు గుర్తించారు. సిఎం జగన్ వెళ్లే సమయంలో ఎయిర్‌పోర్ట్‌లో లోకేష్ కనపడటంతో అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. అయితే, పోలీసులు గట్టిగా ప్రశ్నించడంతో గుండె పోటు వచ్చిందని లోకేష్ చెప్పినట్టుగా తెలుస్తుండగా ఆ వెంటనే లోకేష్‌ను ఆస్పత్రిలో చేర్చారు పోలీసులు. అయితే, సిఎం జగన్ విదేశీ పర్యటనకు లోకేష్‌కి సంబంధంఏంటి..ఆ సమయంలో ఎందుకు ఎయిర్‌పోర్ట్‌కు వచ్చాడు..లోకేష్ సిఎం విదేశీ పర్యటనకు సంబంధించిన మెసేజ్‌లను ఎవరికి పెట్టాడు..తదితర అంశాలను తెలుసుకునే ప్రయత్నాల్లో పోలీసులు ఉన్నారు.

# దేశంలో మోడీ వేవ్ కనిపిస్తోంది

## బిఆర్ఎస్ నాయకుడు వినోద్‌కుమార్ సంచలన వ్యాఖ్య

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మే18:** పార్లమెంట్ ఎన్నికల పలితాల వేళ బిఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ షాకింగ్ కామెంట్స్ చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా బిజెపికి 272 సీట్లు రాకపోతే బిజెపి అగ్రనేతలే మోడీని ప్రధానమంత్రి పదవి చేపట్టకుండా చేస్తారని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నిన్న ఉత్తర ప్రదేశ్‌లో చేసిన ప్రసంగం చూస్తే మోడీలో ఉన్న ఫ్రస్టేషన్ కనిపిస్తోందని విమర్శించారు.

రామ మందిరం కూల్చే దమ్ము ఎవరికైనా ఉంటుందా? అని మాట్లాడుతున్నారు. అంటే ఓడిపోతున్నారు అని తెలిసే మళ్లీ విద్వేశాలు రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. మరోవైపు దేశంలో మోడీ వేవ్ కనిపిస్తోందని.... ఆ ప్రభావం తెలంగాణలో కూడా ఉన్నదని కీలక వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఓటింగ్ బిజెపికి షిఫ్ట్ అయింది. కావాలంటే కరీంనగర్ వచ్చి అడగండి అని సూచించారు. 2019లో పొన్నం ప్రభాకర్‌కు డిపాజిట్ రాలేదు. ఈసారి వెలిశాల రాజేందర్‌రావుకు కూడా డిపాజిట్ పోతుందని అన్నారు. కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులే బీజెపికి ఓటు వేయాలని చెప్పారు. నా దగ్గర ఆధారాలు కూడా ఉన్నాయని వినోద్‌కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ సమావేశంలోనైనా మంచి నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు. రైతుబంధు పథకం గురించి సమావేశంలో చర్చించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన రైతుబంధు పథకాన్ని ప్రధానితో సహా చాలా మంది స్వాగతించాలని తెలిపారు. పిఎం కిసాన్ పథకానికి స్ఫూర్తి ఇదే అని పేర్కొన్నారు. రోహిణి కార్తె సమయంలో రైతులు పెట్టుబడి కోసం తిరుగుతారని తెలిపారు. కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పంట కోతల తర్వాత రైతుబందు ఇచ్చిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తామన్న రైతు భరోసా ఇప్పటి వరకు అమలు కాలేదని విమర్శించారు. రైతు భరోసా అమలు చేసి ఎకరాకు రూ.15వేలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వరి పండించిన రైతులకు రూ.500 బోనస్ ఇప్పటి వరకు అందించలేదని చెప్పారు.

## వారం - వర్జ్యం

తేది : 19-05-2024, ఆదివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
ఏకాదశి, మ.1.51
హస్త రా.3.15
వర్జ్యం ఉ.9.47-11.34
దు.సా.4.53-5.45
శుభసమయం ఉ.7.00-8.00
సా.6.50-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వారాఫలం

**మేషం :** ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**వృషభం :** నూతన ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**మిథునం:** మిత్రుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.

**కర్కాటకం :** ఆరోగ్యంపట్ల శ్రద్ధ అవసరం. కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు.

**సింహం :** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కన్య :** మిత్రులతో ఏర్పడిన మాటపట్టింపులు తొలగుతాయి. దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు.

**తుల :** స్థిరాస్థి వివాదాలు పరిష్కారమై లబ్ది పొందుతారు. కుటుంబ సభ్యులతో కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**వృశ్చికం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు తీరతాయి. శత్రువులు సైతం మిత్రులుగా మారతారు.

**ధనుస్సు:** ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది.

**మకరం :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

**కుంభం :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారమవుతాయి. దూర ప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకుంటారు.

**మీనం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. నూతన ప్రయత్నాలు కలిసి వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అందరి దృష్టి రాయ్‌బరేలిపైనే

>> పోలింగ్ జరగబోతున్నది. లోక్‌సభ ఎన్నికలలో ఓటు వేసిన వెంటనే మాజీ పిసిసి అధ్యక్షుడు వి హనుమంతరావు రాయబరేలీకి వెళ్ళి అక్కడి డిసిసి అధ్యక్షుడు పంకజ్ తివారితో కలిసి పనిచేయడం ప్రారంభించారు. రాయబరేలీలో ప్రియాంక గాంధీ, మల్లికార్జునఖర్గే పాల్గొనే బహిరంగసభ ఏర్పాట్లను మంగళవారం దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రియాంక వెంట బుధవారం ఉంచహార్, నూకడ్ సమావేశాల్లో హనుమంతారావు పాల్గొన్ని దేశానికి మతోన్మాద పార్టీల వల్ల ముప్పు ఉందని రాహుల్ నాయకత్వంకు ఓటు వేసుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఆశిస్తున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రచారంలో రాయబరేలీ అభ్యర్థి అగ్రనేత రాహుల్ వెంటనే ఉంటున్నారని పనిలో పనిగా అగ్రనేతను ప్రసన్నం చేసుకోవచ్చని పార్టీవర్గాలు చర్చించుకుంటున్నాయి. పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకూడా బుధవారం రాయబరేలీ ప్రచారంకోసం లక్నోకు చేరుకోగా అక్కడి పార్టీ శ్రేణులు స్వాగతంపలికారు. ఆమె వెంటనే రాయబరేలీలో ప్రచారకార్యక్రమంలో నిమగ్నమైపోయారు. ఆమె అక్కడ ప్రచారం చేస్తూనే తెలంగాణలో అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ములుగు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతులకు భరోసాను ఇచ్చారు. తడిచిన ప్రతి గింజను కొంటామని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె రైతులలో మనోధైర్యం నింపారు. వరిధాన్యం కొనుగోలు వేగం చేయాలని రాయబరేలీ నుంచే అధికారులను ఆదేశించారు. మరోవైపు ఆమె మహిళలను పేదలను కలుస్తు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. ఆమె ప్రచారసరళి చూసి ఉత్తర ప్రదేశ్ నాయకులు ఆశ్చర్యపోతున్నారు. భావిభారత ప్రధాని రాహుల్‌గాంధీని రాయబరేలిలో గెలిపించడానికి నాగర్‌కర్నూల్ ఎంపి అభ్యర్థి మల్లురవి, అచ్చంపేట శాసనసభ్యుడు వంశీకృష్ణ,నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, వనపర్తిసభ్యులు మెగారెడ్డి, గద్వాల జడ్పీచైర్మన్ సరిత, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జీ మధుసూధన్‌రెడ్డి నాగర్‌కర్నూల్ ఓబిసి నాయకుడు గిరి వర్ధన్‌గౌడ్ ,సీనియర్‌నాయకులు తిరుపతయ్య గురువారం నుంచి అక్కడే బసచేసి ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు ప్రోటోకాల్ ఇంచార్జీ హర్కవేణుగోపాల్ కూడా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. రాయబరేలీ వీధుల్లో ఎక్కడ చూసినా హైదరాబాద్ హింది యాసలో మనోళ్ళు చేసే ప్రచారం ఆకట్టుకొంటున్నది.

# ఆరుగురు దుర్మరణం

>> 6 మంది మృతి చెందారు. వివరాలు ఇలా వున్నాయి. అనంతపురంలోని గుత్తి రోడ్డులో నివాసం వుంటూ, పామిడిలో గుజిరీ వ్యాపారం చేసుకుంటూ షేక్‌అలీసాహెబ్ జీవనం సాగిస్తున్నారు. తన కుమారుడు బ్యాంకు ఉద్యోగి అయిన ఫిరోజ్‌బాషకు వివాహం నిశ్చయమై వచ్చే నెల 26న వివాహం జరగనుంది. ఈ నేపథ్యంలో ఆయన తన కుటుంబసభ్యులతో కలిసి పెళ్లి సామాగ్రి కొనుగోలు కోసం హైదరాబాద్‌కు వెళ్లారు. తిరిగి వస్తుండగా బాచుపల్లి శివారు ప్రాంతంలో డ్రైవర్ గౌస్ నిద్రమత్తుకు లోనై కనురెప్ప మూయడంతో వాహనం అదుపుతప్పి డివైడర్ దాటుకుని హైదరాబాద్ వైపు వెళుతున్న లారీని వేగంగా ఢీ కొంది. ఈ సంఘటనలో అలీసాహెబ్ (58)తో పాటు అతని సోదరుని భార్య రెహనాభాను (44), మనవళ్లు ఆహిల్ (6), ఆయాన్ (3), పెళ్లికుమారుడు ఫిరోజ్‌బాష (28)లు దుర్మరణం పాలయ్యారు. డ్రైవింగ్ చేస్తున్న కుటుంబసభ్యుడు మహమ్మద్‌గౌస్ గాయాలు పాలుకావడంతో చికిత్స నిమిత్తం అనంతపురంకు తరలించారు. అతని కోడలు జాహిదా (36) తీవ్రంగా గాయపడి అనంతపురంలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఒకే కుటుంబానికి చెందిన వారు మృత్యుపాలు కావడంతో కుటుంబీకులు శోకసముద్రంలో మునిగిపోయారు. సంఘటనా స్థలాన్ని గుంతకల్లు డిఎస్‌పి శివభాస్కర్‌రెడ్డి పరిశీలించారు. ప్రమాదం సంఘటనపై సిఐ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ రబీరసూల్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**నిజాయితీ చాటుకున్న పోలీసులు :**

రోడ్డు ప్రమాదంలో నుజ్జు అయిన కారులో వున్న 73 వేల రూపాయల నగదు, మరికొన్ని బంగారు ఆభరణాలను పోలీసులు బాధిత కుటుంబానికి అందచేసి తమ నిజాయితీ చాటుకున్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను అనంతపురంకు తరలించేందుకు సహకరించి మానవత్వాన్ని చాటుకున్నారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:18/05/24

DAY - SINGAM SERIES Dr No:239
1st Prize Rs.100000/- 581178
2nd Prize Rs.7000/- 01453
3rd Prize Rs.3500/-
19656 20377 23083 33767 36489
50262 51949 54411 64161 69839
4th Prize Rs.200/-
0947 1550 2294 3373 4043 4615 4948
6976 7600 9137
5th Prize Rs.100/-
0203 1166 2871 3522 5055 5988 6403
6515 7167 8074
6th Prize Rs.50/-
0170 2141 3620 4711 5640 7599 8630
0231 2182 3663 4770 5654 7712 8650
0256 2214 3784 4835 6912 7800 8723
0330 2267 3848 4872 6968 7835 8941
0360 2322 3850 5054 6993 7968 8965
0618 2334 3918 5073 7228 7971 9142
0824 2595 3954 5164 7230 7980 9294
0867 2615 4211 5180 7293 7999 9361
0986 2687 4313 5181 7424 8002 9444
1187 3020 4321 5217 7431 8016 9726
1475 3044 4363 5238 7480 8047
1547 3116 4506 5336 7539 8137
1858 3190 4588 5453 7549 8146
1895 3454 4597 5510 7564 8372
1965 3474 4647 5547 7590 8522

DAY - KUIL SERIES Dr No:239
1st Prize Rs.100000/- 376797
2nd Prize Rs.7000/- 11731
3rd Prize Rs.3500/-
00228 04034 16749 21245 57262
73269 86181 87661 93814 99223
4th Prize Rs.200/-
1667 2293 3546 3782 4943 4985 5357
7781 7865 8432
5th Prize Rs.100/-
2252 3238 4542 4625 5477 7828 8028
8127 8971 9067
6th Prize Rs.50/-
0085 1739 2854 4204 6029 7044 8609
0177 1759 2863 4229 6095 7122 8626
0193 1818 2880 4266 6100 7205 8921
0338 2000 3166 4357 6129 7362 8956
0376 2008 3206 4635 6159 7393 8981
0483 2141 3225 4755 6185 7605 9183
0649 2225 3242 4975 6298 7920 9500
0685 2416 3305 4980 6365 8025 9641
0998 2426 3408 5115 6436 8145 9648
1445 2570 3411 5118 6459 8157 9656
1483 2573 3439 5289 6569 8223
1495 2580 3516 5330 6811 8359
1523 2690 3683 5457 6846 8360
1642 2779 3746 5519 6862 8554
1699 2829 4060 5777 7002 8581

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:18/05/24

DAY - ROSA SERIES Dr No:239
1st Prize Rs.100000/- 468526
2nd Prize Rs.7000/- 72740
3rd Prize Rs.3500/-
19290 24385 34169 36904 40110
54873 57735 73555 88486 90563
4th Prize Rs.200/-
1798 1810 1870 3691 4363 5366 6883
8003 9555 9593
5th Prize Rs.100/-
1522 3111 4214 5451 5606 6833 7095
9216 9518 9576
6th Prize Rs.50/-
0135 1132 2799 4150 6311 7413 9299
0139 1176 2881 4296 6339 7523 9402
0172 1393 3020 4404 6405 7596 9418
0327 1439 3097 4469 6448 7635 9472
0495 1557 3128 4509 6460 7750 9489
0554 1790 3271 4543 6605 7759 9559
0812 1857 3338 5159 6707 7925 9678
0821 1963 3427 5231 6728 8142 9752
0828 1968 3440 5291 6828 8158 9813
0859 2015 3686 5396 6959 8402 9893
0872 2225 3759 5430 7006 8772
0880 2233 3774 5538 7046 8811
0972 2298 3800 5716 7051 8842
1100 2373 4073 6041 7331 8901
1131 2650 4145 6093 7341 9289

DAY - DEAR SERIES Dr No:239
1st Prize Rs.100000/- 133145
2nd Prize Rs.7000/- 89893
3rd Prize Rs.3500/-
37667 42545 65159 73512 75101
81853 90040 91247 97745 98499
4th Prize Rs.200/-
0205 2550 3434 3833 4949 6006 6557
9259 9475 9880
5th Prize Rs.100/-
0070 0766 1063 1492 6643 6668 8022
8596 8630 9775
6th Prize Rs.50/-
0331 1662 3022 4872 6238 7337 9146
0400 1712 3156 4992 6291 7557 9414
0409 1854 3157 5058 6292 7592 9490
0482 1901 3262 5100 6327 7868 9587
0559 2104 3482 5201 6329 7944 9685
0589 2174 3535 5244 6345 8186 9740
0700 2181 3637 5477 6413 8443 9761
0888 2411 3935 5575 6641 8465 9785
0977 2501 3939 5599 6739 8566 9860
1193 2522 3965 5739 6781 8583 9979
1213 2632 4046 5741 6837 8640
1220 2683 4393 5760 6885 8794
1475 2714 4496 5785 7101 8819
1494 2765 4532 5942 7296 9005
1595 2891 4570 5943 7328 9132

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:18/05/24

DAY - THANGAM SERIES Dr No:239
1st Prize Rs.100000/- 247969
2nd Prize Rs.7000/- 14734
3rd Prize Rs.3500/-
02178 15671 26230 27665 48017
50172 52678 83205 85812 94213
4th Prize Rs.200/-
2511 2545 3568 3737 3900 5627 8368
8831 9048 9788
5th Prize Rs.100/-
0263 0888 2657 3054 4588 5299 5970
8367 9855 9996
6th Prize Rs.50/-
0044 1143 3083 4789 6321 7884 8966
0063 1211 3120 4827 6383 8011 9056
0223 1810 3202 5023 6436 8294 9188
0333 1829 3334 5094 6474 8326 9476
0400 1977 3390 5126 6497 8382 9480
0408 2048 3739 5305 6797 8402 9482
0418 2332 3759 5326 6805 8481 9596
0526 2508 3795 5381 6869 8484 9630
0533 2643 3847 5870 7041 8763 9834
0549 2670 3931 5889 7067 8766 9871
0658 2716 4032 5962 7134 8785
0816 2721 4196 6085 7326 8791
0856 2780 4383 6126 7352 8873
0868 2833 4505 6133 7465 8880
0985 3050 4652 6303 7700 8964

DAY - VAIRAM SERIES Dr No:98
1st Prize Rs.50000/- 672334
2nd Prize Rs.7000/- 19677
3rd Prize Rs.3500/-
21266 28068 35730 53554 54048
60877 69684 82382 86622 93913
4th Prize Rs.200/-
1099 2168 2774 3208 3315 3743 4342
4945 6957 7346
5th Prize Rs.100/-
0067 0273 2303 2617 3210 4574 5418
6216 7314 9652
6th Prize Rs.50/-
0124 1728 2591 4619 6561 7776 9101
0410 1756 2682 5021 6737 7878 9163
0525 1775 2728 5029 6829 7976 9382
0542 1808 2763 5062 6859 7988 9659
0628 1885 2850 5211 6884 8011 9705
0646 2113 3169 5375 6930 8097 9712
0696 2132 3241 5433 7011 8265 9826
0984 2140 3395 5554 7022 8289 9944
1011 2150 3448 5566 7036 8342 9983
1077 2175 3555 5626 7099 8528 9988
1107 2186 3786 6008 7109 8599
1232 2316 3807 6032 7225 8768
1329 2322 3918 6038 7600 8908
1511 2483 4309 6163 7605 8927
1682 2491 4370 6513 7717 8964

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:18/05/24

DAY - NALLANERAM SERIES Dr No:239
1st Prize Rs.50000/- 415269
2nd Prize Rs.7000/- 13188
3rd Prize Rs.3500/-
05197 06913 11160 26308 30152
51601 58137 72429 72551 79187
4th Prize Rs.200/-
0247 0270 1444 4778 6177 7904 9073
9369 9410 9759
5th Prize Rs.100/-
0624 1426 2589 2706 3309 3666 4151
4911 8183 8336
6th Prize Rs.50/-
0091 2210 3297 4912 6318 7577 8999
0143 2561 3487 4916 6420 7659 9058
0317 2679 3538 4969 6443 7829 9189
0337 2707 3578 5144 6598 7837 9346
0795 2722 3670 5169 6600 7941 9453
1081 2742 3741 5234 6645 8039 9504
1355 2782 3766 5281 6698 8060 9579
1472 2913 3919 5298 6720 8072 9601
1534 2953 4055 5420 7021 8193 9745
1745 2956 4206 5559 7026 8601 9815
1787 3026 4627 5728 7089 8612
1806 3125 4669 5755 7140 8619
1839 3147 4790 6162 7330 8749
2117 3168 4848 6193 7424 8838
2144 3274 4892 6221 7512 8966

DAY - MANI SERIES Dr No:98
1st Prize Rs.50000/- 494981
2nd Prize Rs.7000/- 41021
3rd Prize Rs.3500/-
26775 29560 51915 58506 63765
68366 88247 89634 93254 93284
4th Prize Rs.200/-
0701 1924 1975 3111 3185 3645 4576
8532 8976 9767
5th Prize Rs.100/-
1881 5627 6490 7469 7741 7967 8079
8691 9262 9855
6th Prize Rs.50/-
0271 1565 2869 4091 5806 7509 9243
0394 1601 2926 4363 5992 7951 9441
0734 1632 2956 4443 6054 8045 9532
0753 1703 3026 4528 6097 8046 9555
0833 1747 3053 4585 6107 8139 9601
0950 1778 3155 4618 6196 8188 9658
0962 1897 3162 4636 6253 8297 9668
1031 1972 3163 4853 6304 8312 9745
1037 1987 3203 5079 6329 8375 9779
1082 2069 3282 5136 6489 8496 9936
1134 2101 3572 5199 6587 8545
1174 2199 3649 5274 6625 8556
1269 2209 3757 5545 6793 8725
1361 2250 3828 5547 6857 8761
1469 2334 3895 5707 6878 9049

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:18/05/24

DAY - KUMARAN SERIES Dr No:239
1st Prize Rs.50000/- 847613
2nd Prize Rs.7000/- 38337
3rd Prize Rs.3500/-
15420 23992 29264 43678 44105
52394 58103 63414 63731 93734
4th Prize Rs.200/-
1670 1758 2105 3525 3539 4584 5335
6456 8733 8937
5th Prize Rs.100/-
0599 0741 1005 2944 4138 6384 7434
9176 9262 9782
6th Prize Rs.50/-
0121 1262 2947 3854 5452 7616 9059
0140 1299 3029 3962 5595 7663 9147
0142 1458 3154 4005 5737 7777 9259
0189 1619 3289 4093 5887 7830 9376
0207 1623 3358 4375 5892 7989 9381
0299 1639 3379 4397 6009 8126 9382
0427 1914 3477 4449 6182 8200 9417
0545 2095 3554 4462 6421 8292 9667
0553 2152 3580 4574 6555 8486 9750
0615 2266 3604 4579 6652 8492 9813
0682 2294 3621 4611 6938 8508
0697 2295 3651 5072 7303 8549
0855 2569 3679 5100 7304 8709
1141 2674 3758 5372 7405 8768
1214 2863 3795 5378 7516 8845

DAY - VISHNU SERIES Dr No:239
1st Prize Rs.50000/- 763629
2nd Prize Rs.7000/- 54972
3rd Prize Rs.3500/-
08711 11127 14653 24356 45593
58845 59387 68610 78086 90647
4th Prize Rs.200/-
0033 0098 0870 1214 4735 5090 5171
6222 6491 7452
5th Prize Rs.100/-
1649 2812 3845 3952 4464 5076 7063
7411 9229 9913
6th Prize Rs.50/-
0026 0943 2687 4665 6114 7475 9066
0106 0958 2895 4713 6183 7509 9153
0107 0998 2978 4773 6188 7559 9386
0166 1178 3268 5021 6279 7644 9429
0316 1386 3289 5320 6358 7841 9565
0321 1494 3499 5335 6436 7850 9706
0400 1503 3537 5355 6471 8142 9757
0569 1626 3617 5371 6575 8190 9793
0595 1827 3624 5409 6685 8290 9860
0624 1849 3813 5482 6875 8561 9979
0679 2095 3855 5662 6935 8584
0744 2369 3963 5718 6987 8755
0784 2373 4092 5825 7062 8778
0797 2401 4254 5914 7182 8864
0901 2603 4502 6015 7369 8924

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:18/05/24

SWARNALAXMI SERIES Dr No:239
1st Prize Rs.50000/- 638906
2nd Prize Rs.7000/- 62999
3rd Prize Rs.3500/-
16362 27179 38359 49800 51779
62544 73522 84242 84761 95624
4th Prize Rs.200/-
1700 2964 3987 4927 4935 7972 8296
8813 9129 9686
5th Prize Rs.100/-
2327 2728 2850 3413 4149 4608 5492
6596 8356 9163
6th Prize Rs.50/-
0128 1737 3667 4686 6284 8363 9418
0583 1870 3862 4858 6290 8366 9487
0591 2029 3997 4957 6370 8577 9535
0643 2139 4007 5114 6404 8681 9601
0669 2212 4020 5142 6498 8733 9638
0788 2269 4070 5226 6555 8838 9671
0823 2812 4206 5412 6921 8846 9744
0844 3002 4263 5419 7464 8875 9748
1128 3123 4316 5512 7498 8916 9822
1450 3383 4347 5539 7529 8980 9848
1490 3416 4396 5604 7761 9049
1522 3425 4425 5742 7917 9147
1530 3556 4600 5795 7977 9242
1578 3564 4624 5854 8144 9364
1665 3610 4636 6224 8339 9403

DAY - LION SERIES Dr No:98
1st Prize Rs.50000/- 126555
2nd Prize Rs.7000/- 83415
3rd Prize Rs.3500/-
15254 26259 26889 37343 48660
59481 59680 61501 72935 94132
4th Prize Rs.200/-
0373 2568 4607 4823 6177 6462 7354
7662 7796 9145
5th Prize Rs.100/-
0262 1468 1808 1928 2104 2509 3400
3846 4413 6087
6th Prize Rs.50/-
0187 1388 3039 4027 5757 6988 8529
0195 1452 3071 4170 5886 7004 8562
0269 1462 3140 4186 5965 7124 8804
0272 1592 3145 4363 5996 7132 8870
0288 1618 3199 4408 6001 7252 9173
0371 1890 3293 4592 6011 7405 9336
0455 1893 3354 4620 6053 7552 9354
0527 1969 3395 4669 6125 7666 9545
0586 2059 3700 4728 6286 7692 9594
0724 2129 3791 5166 6563 7720 9882
0815 2473 3888 5277 6585 7727
0848 2548 3935 5559 6630 7748
0945 2588 3946 5565 6686 7819
1022 2754 3975 5575 6852 7825
1294 2817 3998 5697 6935 8384

## సీమ రైల్వే డివిజన్‌లో రైలు మార్గం పనులు

## పలు రైళ్ల రద్దు, ఇంకొన్ని పాక్షిక రద్దు

### మరిన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, మే 18 ప్రభాతవార్త:** రాయల సీమకే తలమానికమైన గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో జరుగుతున్న రైలు మార్గం పనుల కారణంగా ఈ మార్గం మీదుగా తిరిగే అనేక రైళ్లనురద్దు చేయడంతోపాటు,మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేశారు. ఇంకొన్ని రైలు సర్వీసులను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**రద్దు చేసిన రైళ్లు :** తిరుపతి–కాట్పాడి–తిరుపతిల మధ్య తిరిగే రైలు సర్వీసు నెంబర్07581, 07660,చ 07659, 07582, 06417, 06418 సర్వీసులను ఈ నెంబర్ 27 నుంచి 30 వరకు రద్దు చేశారు.

**పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు :** ఈ నెల 28, 30 తేదీల్లో క ఓయంబత్తూరు నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 22616 ఎక్స్‌ప్రెస్‌తోపాటు, తిరుపతి నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 22617 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 27, 29 తేదీల్లో బెంగుళూరు నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 22618 ఎక్స్‌ప్రెస్‌ను, తిరుపతి నుంచి కోయంబత్తూరు బయల్దేరే నెంబర్ 22615 ఎక్స్‌ప్రెస్‌లను, ఈ నెల 29, 30 తేదీల్లో విల్లుపురం–తిరుపతి–విల్లుపురంల నుంచి బయల్దేరే నెంబర్ 16854/53 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను తిరుపతి–కాట్పాడి–తిరుపతిల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. అలాగే ఈ నెల 28, 30 తేదీల్లో బెంగుళూరు నుంచి హరియాకు బయల్దేరే నెంబర్ 12836 ఎక్స్‌ప్రెస్ ఈ నెల 27న, బెంగుళూరు నుంచి టాటానగర్‌కు బయల్దేరే నెంబర్ 12890 ఎక్స్‌ప్రెస్‌లను కాట్పాడి–మెల్పక్కం–రేణిగుంటల మీదుగా మళ్లించారు. ఈ నెల 27న, కాచిగూడ నుంచి మదురైకు బయల్దేరే నెంబర్ 07191 ఎక్స్‌ప్రెస్‌ను డోన్, గుత్తి, రేణిగుంటల మీదుగా, ఈ నెల 28న, న్యూ ఢిల్లీ నుంచి తిరువనం తపురంకు బయల్దేరే నెంబర్ 12626 కేరళ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 29న కాకినాడ టౌన్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 17210శేషాద్రిఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 28న, ఓఖా నుంచి రామేశ్వరంకు బయల్దేరే నెంబర్ 16734ఎక్స ప్రెస్‌ను రేణిగుంట, మెల్పక్కం, కాట్పాడిల మీదుగా మళ్లించామన్నారు.

## పురందేశ్వరి వల్లే హింసాత్మక ఘటనలు: లక్ష్మీపార్వతి



**విజయవాడ,మే18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో హింసాత్మక ఘటనలు అధికారుల బదిలీల్లో పురందేశ్వరి పాత్రఉందని వైకాంగ్రెస్ పార్టీ నాయకురాలు,దివంగత నందమూరి తారకరామారావు సతీమణి లక్ష్మీపార్వతి ఆరోపించారు. పాత అధికారులు వెళ్లిపోయిన చోటే ఘటనలు జరిగాయని ఆరోపించారు. చంద్రబాబు, పురందేశ్వరి ఇద్దరూ నేరపూరిత ఆలోచన ఉన్నవారేనన్నారు. ఏపీలో పోలింగ్ అనంతరం జరుగుతున్న పరిణామాలపై లక్ష్మీపార్వతి స్పందించారు. ఆ మేరకు మీడియాకు ప్రకటన విడుదల చేసారు. చెదురుమదురు ఘటనలు మినహా రాష్ట్రంలో పోలింగ్ ప్రశాంతంగానే జరిగిందన్నారు. తాడిపత్రి వంటి చోట్ల ఇబ్బంది పెట్టారని, పల్నాడులో అయితే ముందు నుంచే గొడవలు ప్రారంభించారని తెలిపారు. ఎప్పుడైతే వీళ్ల (విపక్ష నేతలు) ఇచ్చిన జాబితా ప్రకారం అధికారులను మార్చారో, ఆ అధికారులు వెళ్లిపోయిన చోటే గొడవలు జరిగాయి అని లక్ష్మీపార్వతి అభిప్రాయపడ్డారు. కొత్తగా వచ్చిన పోలీసులు వాళ్లకు (విపక్షాలకు) సహకరించారని ఆరోపించారు. ఎన్నికలు అయిపోయాక దారుణ ఘటనలు జరిగాయి. మనం లైవ్‌లో చూస్తున్నాం కదా..కర్రలు, కత్తులు తీసుకుని ఇళ్ల మీదకు వెళ్లి దొరికిన వాళ్లను దొరికినట్టు కొట్టారు. ఇళ్లు ధ్వంసం చేయడం, కార్లు తగలబెట్టడం ఇంత దారుణంగా ఏపీలో ఎప్పుడూ జరగలేదు. ఏపీలోనే ఇలా లా అండ్ ఆర్డర్ దెబ్బతినడంతో ఈ విషయం ఈసీ దృష్టికి వెళ్లింది. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టయింది. ఈ జాగ్రత్త ముందే ఉంటే బాగుండేది. మంచి అధికారులను తీసేసి వృత్తికి ద్రోహం చేసే వారిని పెడితే ఇలాగే జరుగుతుంది. కొందరు అధికారులను మార్చాలంటూ టీడీపీ వాళ్లు పురందేశ్వరికి లిస్టు అందజేశారు. గతంలో ఎప్పుడూ లేనట్టుగా, తమకు ఏ అధికారులు కావాలో కూడా జాబితా ఇచ్చారు. రాష్ట్రంలో ఈ విధమైన లా అండ్ ఆర్డర్ సమస్య వచ్చింది. చంద్రబాబు, అతడికి వంతపాడుతున్న పురందేశ్వరి ఇద్దరూ కూడా నా దృష్టిలో హంతకులే. వీళ్లు ఎంత త్వరగా రాష్ట్రం నుంచి వెళ్లిపోతే అంత మంచిది అంటూ లక్ష్మీపార్వతి వ్యాఖ్యానించారు.

## లారీని ఢీకొన్న కారు: ముగ్గురి పరిస్థితి విషమం



**కొడవలూరు (నెల్లూరు) మే 18 ప్రభాతవార్త :** కొడవలూరు మండలం, టపాతోపు వద్ద శుక్రవారం అర్ధరాత్రి ఒంటి గంట ప్రాంతంలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటు చేసుకొంది. ఈ ప్రమాదం ముందు వెళుతున్న లారీ హఠాత్తుగా ఆగటంతో, వెనుక వస్తున్న కారు ఢీకొనడం జరిగిందని కోడవలూరు పోలీ సులు తెలిపారు. వారి వివరాలు మేరకు బాప ట్లజిల్లా పిట్టలవారిపాలెంకు చెందిన 8మంది మారుతి ఎర్టిగా కారులో బ్రహ్మంగారిమఠం, ఒంటి మిట్టా రామాలయాలను దర్శించుకొని తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా, టపాతోపు క్రాస్‌రొడ్డు వద్ద కారు వేగంగా వస్తుండగా, ముందు వెళుతున్న లారీ హఠాత్తుగా ఆగి రోడ్డు పక్కన ఆపేందుకు ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. అదే సమయంలో వెనుక వస్తున్న కారు వేగం అదుపు కాక, లారీ వెనుక భాగాన ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న అట్ల ఏడుకొండల రెడ్డి, గుడివాడ దుర్గారావు, అన్నం కోదండ రామిరెడ్డి, అసోదియా మల్లారెడ్డిలకు తీవ్రగాయాలయ్యాయి, మల్లారెడ్డి పరిస్థితి కాస్తమెరుగా ఉందని, మిగిలిన ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో, వెంటిలేటర్‌పై అత్య వసర చికిత్స అందిస్తున్నారు. కారులో ఉన్న మరో నలుగురు సురక్షతంగా బయట పడ్డారు. వీరంతా ఒకే గ్రామానికి చెందిన వారు కావడం, బాగా పరిచయస్తులు కావడంతో ప్రత్యేకకారులో దైవదర్శనానికి బయలు దేరినట్లు బాధితులు తెలిపారు.

**మానవత్వం చాటుకొన్న వైద్య విద్యార్థిని**

ప్రమా దం జరిగిన సమయంలో అటుగా వెళుతున్న వైద్య విద్యార్థిని సుకన్య మానవత్వం చాటు కున్నారు. ప్రమాదాన్ని గుర్తించిన వెంటనే సం ఘటన స్థలానికి చేరుకొని కారులో ఉన్న ప్రమాద భాదితులను స్థానికుల సహాయంతో కారులో నుండి వెలికి తీయడంతో పాటు వారం దరికి ఆమె ప్రధమ చికిత్స అందించారు. అంత కాక 108 వాహనానికి సమాచారం ఇచ్చి వారి వైద్యం నిమిత్తం హాస్పెటల్‌కు తరలించడంలో చొరవ చూపారు.

## పెళ్లికి ఒప్పుకోలేదని తల్లి, కుమార్తెపై హత్యాయత్నం

**నెల్లూరు, మే 18, ప్రభాతవార్త - వైద్యం:** ప్రేమ పేరుతో వెంటపడి వేధించి పెళ్లికి ఒప్పుకోలేదనే కారణంతో తల్లీ,కూతుళ్లపై హత్యాయత్నం చేసిన క్రూరుడు నాగరాజుని సమాజంలో తిరగనీయకూడదని, అలాంటి వ్యక్తికి ఉరిశిక్ష పడాలని మహిళా కమిషన్ చైర్ పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి అన్నారు. ప్రకాశం జిల్లా పామూరు మండలం కొత్తపల్లికి చెందిన బంధువు నాగరాజు తనను ప్రేమించలేదని కోపంతో శుక్రవారం కొబ్బరి బొండాలు నరికే కత్తితో వింజమూరు వైశ్యబజారుకు చెందిన సంక్రాంతి పూజిత, ఆమె తల్లి కాంతమ్మపై దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ విషయం రాష్ట్రంలో సంచలనం రేకెత్తించింది. దాడిలో తీవ్రంగా గాయపడి నెల్లూరులోని ఎనెల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పూజితను, ఆమె తల్లి కాంతమ్మను శనివారం మహిళా కమిషన్ రాష్ట్ర చైర్ పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి పరామర్శించారు. బాధితులకు ధైర్యం చెప్పి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ పూజితకి తండ్రి లేరన్నారు. తల్లి కూడా ఒక చేయికి దివ్యాంగత్వం (వికలాంగురాలు) ఉందన్నారు. ఒంటరిగా బిడ్డతో తల్లి వింజమూరులో నివసిస్తున్నారన్నారు. అయితే పూజిత చదువు కోసం నాగరాజు వద్ద కాంతమ్మ అప్పు చేశారన్నారు. అప్పుకు వడ్డీ చెల్లించారని, అసల్లో కూడా కొంత నగదు ఇచ్చారన్నారు. త్వరలోనే మిగతా నగదు ఇస్తామని చెప్పారన్నారు. అయితే ఇదే అదునుగా తీసుకున్న నాగరాజు తనకు పూజితను ఇచ్చి పెళ్లి చేయాలని కాంతమ్మపై ఒత్తిడి తెచ్చారన్నారు. కాంతమ్మ ఒప్పుకోలేదన్నారు. పూజిత కూడా పెళ్లికి ఒప్పుకోకపోవడంతో ఒంటరిగా ఉంటున్న



బాధిత మహిళలను ఆసుపత్రిలో పరామర్శిస్తున్న రాష్ట్ర మహిళాకమిషన్ చైర్‌పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి

వారిని ఎలాగైనా చంపాలనే ఉద్దేశ్యంతో కత్తితో దాడి చేశాడన్నారు. తీవ్రంగా గాయపడిన వారిని ఇరుగు, పొరుగువారు స్థానిక ఆసుపత్రిలో వైద్యం కోసం చేర్పించారన్నారు. విషయం తెలిసిన వెంటనే తాను ఎస్పితో మాట్లాడానన్నారు. మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించాలని సూచించారన్నారు. ఆరోగ్య శ్రీ కింద ఉచితంగా వైద్యం చేయాలని ఆసుపత్రి వారికి ఆదేశాలిచ్చామన్నారు.బాధితులు కోలుకునే వరకు అండగా ఉండి తర్వాత వన్‌స్టాప్ సెంటర్‌లో వారికి కౌన్సిలింగ్ ఇస్తామ న్నారు. అనంతరం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని మహిళా ప్రాంగణంలో ఉంచి వారికి పూర్తిస్థాయి రక్షణ కల్పిస్తామన్నారు. తాను ఎస్పితో మాట్లాడానని నిందితుడి నాగరాజుని 24 గంటల్లో పట్టుకుంటారన్నారు.

**బాధితురాలిని ఆర్థికంగా ఆదుకుంటాం:** దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితులను ప్రభుత్వ పరంగా ఆదుకుని ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేస్తామని మహిళా కమిషన్ చైర్ పర్సన్ వెంకటలక్ష్మి అన్నారు. ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. సహజంగా ఇలాంటి ఉన్మాదుల పట్ల మహిళలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని సమాచారం ఇస్తే పోలీసులు బాధితులను కాపాడతారన్నారు. అనంతరం దర్గామిట్టలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆవరణంలో ఉన్న వన్‌స్టాఫ్ సఖి సెంటర్‌ను సం దర్శించారు. అక్కడ రికార్డులు పరిశీలించారు. వన్ స్టాప్ సఖి సెంటర్ ద్వారా నిరాదరణకు గురైన బాలికల, మహిళల సమస్యలన్నింటికి కౌన్సిలింగ్ ఇచ్చి వారికి మంచి జీవితం అందేలా సహకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ పౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి పల్లెం విమల, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విజయ నిర్మల, రాజ్యలక్ష్మి, అధికార ప్రతినిధి సుప్రియలు పాల్గొన్నారు.

## శనీశ్వరునికి విశేషాభిషేకాలు

**శ్రీకాళహస్తి, మే 18 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిటలాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. అంతేకాక ముక్కోటి దేవతలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి భక్తులు నిరీక్షించారు. ఇక్కడకు వచ్చిన భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఓ నాగేశ్వరరావు, మరో వైపు దర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు. సమయ పాలనను పాటిస్తూదర్శనాలు కల్పించారు. సుమారు 25వేల మందిపైగా భక్తులు దర్శనం చేసుకున్నట్లు అంచనా.

**అభయవెంకటేశ్వరునికి విశేషాలంకారం:** కాగా స్వామి దర్శనం తరువాత అభయవెంకటేశ్వరునికి నిర్వాహకులు ఆభరణాలతో విశేష అలంకారాలు జరిపారు. పక్కనే శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిథులతో కళ కళ లాడింది.

**అనూహ్యంగా పెరిగిన రద్దీ:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వేసవి సెలవుల ప్రభావతం కనబడుతుంది. శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 25వేల మంది శనివారం స్వామి అమ్మవార్లును దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు.

**శివానందైక నిలయం జనంతో కిట కిట:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి



శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరునికి విశేషాలంకారాలు

దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ నాగేశ్వరరావు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు. మరో వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు క్యూలైన్లను పర్యవేక్షించారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీఏర్పడింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓలు, ధనపాల్,సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## ఆలయ నిర్మాణం పేరిట నిరుపేదల భూముల ఆక్రమణ

### తిరగబడ్డ వ్యక్తిని కిడ్నాప్ చేసి బెదిరించిన వైనం

### రాజకీయ అండతో జిడినెల్లూరు మండలం ఆగరమంగళంలో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ అధినేత నిర్వాకం






గుడి నిర్మాణం కోసం ఆక్రమించిన స్థలం,నిర్మాణంలో వున్న గుడిపనులు, ట్రస్ట్ నిర్వాహకులు దీపక్, రామచంద్రన్‌ను కిడ్నాప్ చేసిన మురుగన్, గురి చెప్పి ప్రాణాలమీదికి తెచ్చుకొని తిప్పలు పడుతున్న రామచంద్రన్

**గంగాధరనెల్లూరు, మే 18 ప్రభాతవార్త:** సాధారణ జీవితం గడుపుతున్న తనకు అదృష్టం నక్కతోక తొక్కినట్లు తొక్కడంతో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ అధినేత తనకు అదృష్టం వరించిన ప్రదేశంలో పదిహేను ఎకరాల విస్తీర్ణంలో పెద్ద దేవాలయం నిర్మించడానికి సిద్ధమయ్యాడు. అయితే తనకు అదృష్టం వరించి గొప్ప వ్యక్తి అవుతావని గురి చెప్పిన వ్యక్తే అతని భూమి ఇవ్వడానికి నిరాకరించడంతో సాఫ్ట్‌వేర్ అధినేత ఆ వ్యక్తిని కిడ్నాప్ చేసి అతనిని బెదిరించి భూమిని లాక్కోవడానికి చేసిన ప్రయతం బెడిసికొట్టింది. ఈ మేరకు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కావడం, సాఫ్ట్‌వేర్ కంపెనీ అధినేతతో పాటు అతని ముఖ్య అనుచరుడు మురుగన్‌తో సహా మరో 10 మందిపై కేసులు నమోదు అయ్యాయి. ఇందుకు సంబంధించి వివరాలిలా వున్నాయి. గంగాధరనెల్లూరు మండలం అగరమంగళం గ్రామ పరిసరాల్లో రామచంద్రన్ అనే ఎస్సీ కులానికి చెందిన వ్యక్తి ప్రజలకు జోస్యం(గురి) చెప్పు జీవనం సాగించేవాడు. ఈ క్రమంలో రామచంద్రన్ గురి చెప్పడంలో ఆరితేరిన వ్యక్తి అని చుట్టు ప్రక్కల ప్రసిద్ధి చెందడంతో ఇతని వద్దకు జోస్యం చెప్పించుకోవడానికి పెనుమూరు మండలం గొడుగుమానుపల్లి గ్రామంకు చెందిన దీపక్ అనే వ్యక్తి వచ్చాడు. రామచంద్రన్ చెప్పిన గురితో దీపక్ దశ తిరిగింది. దీపక్‌కు అదృష్టం నక్కతోక తొక్కినట్లు తొక్కడంతో అనతి కాలంలోనే ఆర్థికంగా ఎదిగాడు. బెంగళూరులో సాఫ్‌వేర్ కంపెనీకి అధినేతగా వుంటూ పలువురు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి అక్కడే స్థిరపడ్డాడు. ఈ క్రమంలో తనకు అదృష్టం ప్రసాదించిన ప్రదేశం పరిసరాల్లో ఒక దేవాలయం నిర్మించి అభివృద్ధి చేయాలని దీపక్ భావించాడు. ఈ మేరకు నిర్ణయించిన దీపక్ తన వద్ద వున్న ఆర్థిక బలంలో ముందుగా జిడినెల్లూరు మండలం అగరమంగళం చేరుకొని అక్కడ ఒక వ్యక్తి నుండి 3 ఎకరాల స్థలంను కొనుగోలు చేశాడు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రఖ్యాతి చెందేలా దేవాలయం నిర్మించాలంటే కనీసం 15 ఎకరాల విస్తీర్ణంలో భూమి వుండాలని భావించి మిగిలిన భూమి కోసం దీపక్ ప్రయత్నాలు ప్రారంభించాడు. ఈ క్రమంలో తనకు జోస్యం చెప్పిన రామచంద్రన్‌కు చెందిన 3 ఎకరాల స్థలం వుండటంబతో ఇతనితో చర్చించి ఇద్దరం కలిసి ఇక్కడ ప్రతిష్టాత్మకంగా దేవాలయం నిర్మిద్దామని చెప్పి శ్రీశ్రీశ్రీ గుర్రప్ప అంకాల పరమేశ్వరీ దేవస్థానం డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఏర్పాటు చేసి దీపక్ దేవాలయ నిర్మాణ పనులు ప్రారంభించాడు. అయితే దీపక్ ఏర్పాటు చేసిన ట్రస్ట్‌బోర్డు కార్యవర్గంలో రామచంద్రన్ పేరు లేకపోవడం, దేవాలయ నిర్మాణ పనులు మొత్తం దీపక్ పర్యవేక్షిస్తుండటం, అందులో తనకు ఎలాంటి పాత్ర లేకపోవడంతో తాను మోసపోయినట్లు రామచంద్రన్ భావించాడు. ఈ మేరకు తాను తన స్థలంను ఇవ్వడం లేదని తన స్థలం మళ్ళీ తనకు ఇవ్వాలని దీపక్‌ను రామచంద్రన్ పలుమార్లు అడిగాడు. అయితే దీపక్ ఈ విషయం పట్టించుకోకుండా తనకు వున్న రాజకీయ బలం చూపడంతో రామచంద్రన్ చివరికి కోర్టును ఆశ్రయించాడు. రామచంద్రన్, దీపక్‌ల మధ్య కోర్టులో కేసు నడుస్తుండగానే దీపక్ దేవాలయ నిర్మాణ స్థల పరిసరాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన మరో 6 ఎకరాల భూమిని ఆక్రమించుకొన్నాడు. ఈ క్రమంలో రామచంద్రన్ కోర్టులో కేసు గెలుపొందడం, తనకు చెందిన భూమి కచ్చితంగా ఇవ్వాల్సిందేనని రామచంద్రన్ భీష్మించాడు. ఇది తెలిసిన దీపక్ ఎలాగైనా రామచంద్రన్ నుండి భూమిని స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించి తనకు నమ్మినబంటుగా వుంటున్న మురుగన్‌తో ఒప్పందం చేసుకొని రామచంద్రన్‌ను కిడ్నాప్ చేసి భూమిని ట్రస్ట్ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి ఒప్పందం కుదుర్చుకొన్నాడు. ఈ మేరకు మురుగన్ స్థానికంగా అగరమంగళంకు చెందిన పవన్‌కుమార్, శరత్‌బాబులతో పరిచయం పెంచుకొని రామచంద్రన్ వివరాలు సేకరించి అతనిని కిడ్నాప్ చేశారు. రామచంద్రన్‌ను కిడ్నాప్ చేసిన మురుగేష్ అతని స్నేహితులు రామచంద్రన్‌ను తమిళనాడు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో త్రిప్పుతూ భూమిని రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని బెదిరించేవారు. గ్రామం నుండి మాయం అయిన రామచంద్రన్ ఆచూకీ కోసం కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన పోలీసులు రామచంద్రన్ తమిళనాడు రాష్ట్రంలో వున్నాడని గుర్తించి అక్కడికి వెళ్ళి కిడ్నాపర్లతో పాటు రామచంద్రన్‌ను ఇక్కడికి తీసుకువచ్చారు. ఈ ఘటనలో కొంతమంది కిడ్నాపర్లు పోలీసుల నుండి తప్పించుకుపోగా కొందరిని మాత్రం పోలీసులు పట్టుకొన్నారు.

## తిరుమల సమాచారం

## అశ్వవాహనంపై కల్యాణవేదికకు వెంకన్న

### పల్లకీపై దేవేరులుతో నారాయణగిరి కళకళ

**తిరుమల,మే 18ప్రభాతవార్తప్రతినిధి:** భూలోకంలో కొన్ని దశాబ్ధాల క్రిందట జరిగిన పద్మావతి శ్రీనివాసుడు పరిణయోత్సవాన్ని తలపింపజేస్తూ కలియుగవైకుంఠం తిరుమలలో మూడురోజులు నిర్వహించే పద్మావతిపరిణయోత్సవాల్లో రెండవ రోజు శనివారం శాస్త్రోక్తంగా వేడుకలు చేశారు. శనివారం సాయంత్రం యధావిధిగా మలయప్ప స్వామి అశ్వవాహనంపై, శ్రీదేవిభూదేవి అమ్మవార్లు పల్లకీపై నారాయణగిరి ఉద్యానవనంలోని కల్యాణవేదికకు వేంచేశారు. ఇక్కడ ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా కల్యాణఘట్టాన్ని నిర్వహించి, యధాతథంగా రెండవరోజు పూలబంతులాట,నూతన వస్త్రధారణతో తంతు ముగిసింది. అనంతరం ప్రసాద నివేదన చేశారు. అక్కడ నుండి మంగళవాయిద్యాల నడుమ భూసమేత మలయప్పస్వామి ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఆలయ



డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్ఒ నందకిశోర్, ఆలయ ఏవిఎస్ఒ మనోహార్ ,తిరుమల సిఐలు విజయకుమార్, సత్యనారాయణ, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.




### వేసవిసెలవులు...వారాంతం

## భక్తజనసంద్రంగా తిరుమలకొండ

### వెంకన్న సర్వదర్శనానికి 24గంటలు

**తిరుమల,మే 18 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులు ఆపై వారాంతం శని,ఆదివారాలు కలసి రావడంతో శనివారం కూడా తిరుమలలో భక్తులు పోటెత్తారు. ఉదయానికే తిరుమలలో వైకుంఠం–1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపల రెండు కిలోమీటర్లవరకు చేరాయి. శిలాతోరణం వరకు భక్తులు బారులుతీరారు. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమందికిపైగాభక్తులు తిరుమలకు చేరుకోవడంతో కొండ కిటకిటలాడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్నభక్తులకు మరో 10గంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. దీంతో టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. తమతమ మొక్కుబడులు తీర్చుకునేందుకు సామాన్య భక్తులు పెద్ద సంఖ్యలో ఏడుకొండలకు చేరుకొంటున్నారు. వైకుంఠంకంపార్టుమెంట్లలో ఉన్నభక్తులకు అన్నప్రసాదాలు, పాలు,మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. శనివారంసాయంత్రంవరకు 52వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.తిరుమలేశునికిఎంతోముఖ్యమైన శనివారం స్వామివారిని దర్శించుకుంటే రెట్టింపు ఆశీస్సులు లభిస్తాయనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం. శనివారం పెరిగిన భక్తుల విపరీత రద్దీతో తిరుమలలో క్యూలైన్లను టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్ తనిఖీ చేసి భక్తులకు అందుతున్న సౌకర్యాలను గమనించారు.

## బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించే శక్తినివ్వమని వేడుకున్నా

### దేవుని ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి: సుధా నారాయణమూర్తి

**తిరుమల,మే 18ప్రభాతవార్తప్రతినిధి:** తన పని తీరు, సేవానిరతిని గుర్తించి రాజ్యసభ ఎంపిగా బాధ్యతలు అప్పగించడం సంతోషకరమని, తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించే శక్తిని ఇవ్వమని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు ఎంపి, ఇన్ఫోసిస్ అధినేత సుధానారాయణమూర్తి తెలిపారు. దేవుని ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని ప్రార్థించినట్లు చెప్పారు. ఎంపిగా బాధ్యతలు చేపట్టిన ఆమె శనివారం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌దర్శనంలో ఆమె ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేశారు. తొలుత ధ్వజ స్తంభం మొక్కిన ఆమె ఆనందనిలయంలోని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆశీస్సు లందుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మం



డపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తెలంగాణలో ఆర్టీసి సేవలు భేష్

### ఉద్యోగులు, సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత: టిఎస్ఆర్టీసి ఎండి సజ్జనార్




**తిరుమల,మే 18ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మకంగా అమలుచేసిన మహాలక్ష్మి పథకం మహిళలకు ఉచిత బస్సురవాణా ఎంతో మేలు జరిగింది. ఈ పథకం ద్వారా రోజుకు 50లక్షలమంది వరకు మహిళలు వినియోగించుకుంటున్నారు. దీనివల్ల ప్రజారవాణా వ్యవస్థకు మంచిజరగడంతోబాటు కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. అయినా ఉద్యోగులు సంయమనంతో సేవలందిస్తున్నారన్నారు. సంస్థకు ఏదేని నష్టం జరిగినా ఉపేక్షించేదిలేదని, సంబంధిత వ్యక్తుల నుండి రికవరీ చేస్తామన్నారు. టిఎస్ఆర్టీసి ఎండిగా ఉన్న సజ్జనార్ కుటుంబంతో కలసి శనివారం ఉదయం తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో ఆయనకు టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. దేవదేవుని దర్శనం ఆనందం కలిగించిందన్నారు.

## గోదావరిలో ముగ్గురు యువకులు గల్లంతు

### ఇరువురి మృతదేహాలు లభ్యం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 18, ప్రభాతవార్త :** గోదావరి స్నానానికి వెళ్లి ముగ్గురు విద్యార్థులు మృతిచెందిన సంఘటన అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఉదయం ఐదుగురు విద్యార్థులు రావులపాలెం గౌతమి గోదావరి పాత వంతెన సమీపంలో గల గోదావరి పాయలోకి స్నానానికి వెళ్లినట్లు తెలిపారు. గోదావరి లోతును గుర్తించలేని నలుగురు యువకులు ఆడుతూ లోనికి వెళ్లి నీటిలో మునిగిపోయారు. వీరిలో ఒక విద్యార్థికి ఈత రావడంతో ఈదుకుంటూ పైకి చేరుకోగా రావులపాలెంకు చెందిన సబ్బెల ఈశ్వర్‌రెడ్డి (20), సత్తి సంపత్‌రెడ్డి (16), పెంట జయకుమర్(17) ముగ్గురు విద్యార్థులు గోదావరిలో మునిగిపోయారు. ఇంకొక విద్యార్థి గట్టుమీద ఉండి కేకలు వేయడంతో సంఘటన గురి ంచిన స్థానికులు రావులపాలెం పోలీసులకు సమాచా రం అందించారు. హుటా హుటీన సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గజ ఈతగాళ్లను పిలిపించి. వలలతో గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రానికి మృతదేహాలు లభ్యమవ్వడంతో పోస్టుమార్టంనిమిత్తం కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు రావులపాలెం పోలీసులు తెలిపారు. సంఘటనస్థలం వద్ద మృతుల కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు అందర్నీ కలచివేశాయి. ఈ సంఘటనతో రావులపాలెంలో విషాద ఛాయలు అలముకున్నాయి.



అకాల వర్షాలు అన్నదాతలకు కష్టాలు తెచ్చి పెట్టాయి. వడగళ్లతో పొలంలోనే కంకి నుంచి ధాన్యం గింజలు రాలిపోవడం, భారీవర్షాలకు కళ్లముందే కష్టం కొట్టుకుపోతుంటే ఆ రైతన్నలు కాపాడుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలు అన్నీఇన్నీ కావు. ఇటీవల కాలంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు, ఈదురు గాలులు ఆగమాగం చేశాయి. నిజామాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, నల్లగొండ తదితర జిల్లాల్లో వర్షాలు, వడగండ్ల వానలు కురిశాయి. పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతోపాటు, ఈదురు గాలులు వీచాయి. ఈ వర్షాలకు వరి, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, మామిడి తదితర పంటలకు నష్టంవాటిల్లింది. కల్లాలు, మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాలవద్ద ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయింది. ఈ అకాల వర్షాలతో అన్నదాతలు కన్నీరుమున్నీరు అవుతున్నారు. వరి. మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పంటలకు నష్టంవాటిల్లింది. మరోపక్క రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కొనుగోలు కేంద్రాల వద్ద అన్నదాత గోస మనసు కలిచివేస్తుంది. పండిన పంటను తరలించడానికి లారీల కొరత, తీరా మార్కెట్‌కు వస్తే రోజుల తరబడివాటిని కొనే అవకాశం లేకుండా పోతోంది. గాలి దుమారం, అకాలవర్షాలు, వడగండ్ల వానలువస్తే చేతి కంది వచ్చిన పంటకాపాడుకోలేని పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. క్వింటాలు ధాన్యానికి దాదాపు 6నుండి 8కిలోల వరకూ తేమపేరుతో తరుగు, హమాలీలు లేక రైతులే హమాలీలుగా మారి పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి. ఎక్కడ చూసినా గన్నీ బ్యాగ్‌ల కొరత కూడా రైతులను వేధిస్తోంది. కొనుగోలు కేంద్రాలు, కల్లాలు, రోడ్ల మీద ఆరబోసిన ధాన్యం తడిసి మొలకెత్తుతోంది. అసలే కొనుగోళ్ల ఆలస్యం కావడం, దానికి తగినట్లుగా కొనుగోళ్ల సజావుగా జరగకపోవడంతో రైతులుతీవ్రంగా నష్టపోతున్నారు. అకాల వర్షాలతో ధాన్యంలో తేమశాతం పెరుగుతోంది. 17శాతం కన్నా ఎక్కువతేమ ఉంటే ఆ ధాన్యాన్ని కొనలేమని కొందరు, రైతులు ఇలాంటి దయనీయ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.

# రైతులకు అకాల కష్ట నష్టాలు

**సిహెచ్ వి వి రఘుబాబు**

అన్ని ఆటుపోట్లను తట్టుకుని పంట పండించి మార్కెట్‌కు తీసుకువచ్చిన రైతులు అక్కడి పరిస్థితులకు కన్నీటి పర్యాంతమవుతున్నారు. ఇక అసలే ఇబ్బందుల్లో ఉన్నారంటే ఆ సమస్యలకు తోడు అకాల వర్షాలు రైతులను దుఃఖ సాగరంలో ముంచుతున్నాయి. ఇటీవల తెలంగాణలో కురిసిన, కురుస్తున్న అకాల వర్షాల దెబ్బకు రైతులు కుదేలవుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయింది. అదే విధంగా కోతకు వచ్చిన వరి చేలు ఈదురు గాలులకు నేలకొరిగాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. వాతావరణ శాఖ వర్షాల హెచ్చరికలు చేసినప్పటికీ వాటిని అధికారులు పట్టించుకోకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టడం లేదు. జరగాల్సిన నష్టం జరిగిన తర్వాత రైతులను అప్రమత్తం చేస్తున్నారు. అకాల వర్షాలు వస్తే రైతులకు నష్టం జరుగుతుందని తెలిసినప్పటికీ, వ్యవసాయ శాఖతోపాటు, మార్కెటింగ్, సివిల్ సప్లై శాఖ అధికారులు అప్రమత్తంగా లేకపోవడం రైతులపాలిట శాపంగా పరిణమించింది. అకాల వర్షాలువస్తే వరి, మొక్కజొన్న తదితర వ్యవసాయ పంటలు దెబ్బతిని రైతులకు నష్టం జరుగుతుందని తెలిసినప్పటికీ అధికారులు వాటిని పట్టించుకోకపోవడం సర్వసాధారణమైంది. వర్షం వస్తే ధాన్యం తడవకుండా ఉండేందుకు టార్పాలిన్లు ముందుగానే రైతులకు ఇవ్వాల్సిన అధికారులు దాన్ని విస్మరిస్తున్నారు. ఒకటి రెండు సార్లు నష్టపోయిన తర్వాత కాని మేలుకోవడం లేదు. వర్షాలు కురియకుండానే తేమ శాతం, తాలు శాతం అధికంగా ఉందని కొనుగోలు కేంద్రాల్లో సవాలక్ష కొర్రీలు పెడుతున్న అధికారులు, మిల్లర్లు, వ్యాపారులు ఇక వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ఏ మేరకు కొనుగోలు చేస్తారనేది బహిరంగ రహస్యమే అవుతుంది. అలాగే తెలంగాణలో ఎప్పుడు అకాల వర్షాలు, వడగండ్ల వానలు పడతాయోననే భయంతో రైతాంగం బిక్కుబిక్కు మంటున్నారు. ప్రధానంగా రాష్ట్రంలో టార్పాలిన్ల కొరతతో రైతులకు కష్ట, నష్టాలు తప్పడం లేదు. టార్పాలిన్ల కొరత కారణంగా అకాల వర్షాల సమయంలో కల్లాలు, రోడ్ల మీద, వ్యవసాయ మార్కెట్లు తదితర ప్రాంతాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసిపోతోందని రైతులు ఆందోళన వ్యక్తమవుతోంది. అంతేకాకుండా అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం సైతం వర్షాలకు తడిసి ముద్దవడంతో వాటిపై కప్పేందుకు టార్పాలిన్లు లేక రైతులు భారీగా నష్టపోతున్నారు. మరికొందరు రైతులు అయితే తగినన్ని టార్పాలిన్లు లేకపోవడంతో ఆరబోసిన ధాన్యాన్ని కుప్పగా వేస్తున్న రైతులు అవి తడిసి పోకుండా వాటిపై ప్లెక్సీలు, పాత చీరలు కప్పి వాటిని రక్షించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం మాత్రం తడిసిన ప్రతీ గింజనూ కొనుగోలు చేస్తామని, కోత లేకుండా చర్యలు తీసుకుంటామని



చెబుతున్నా, క్షేత్ర స్థాయిలో అవి అమలు కాక, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. మరోవైపు రైతుల అమాయకత్వాని ఆసరాగా చేసుకుని యధేచ్ఛగా వారిని నిలువుదోపిడీ చేస్తున్నారు. ఒక పక్క వర్షాలు కురుస్తుండటం, దీనికి తగినట్లుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం కారణంగా అధిక శాతం మంది రైతులు ప్రైవేటు వ్యాపారులకే అగ్గువకు అమ్ముకుంటున్నారు. ధాన్యంలో తేమశాతం ఎక్కువగా ఉందన్న సాకుతో తరుగు కింద క్వింటాలుకు 6 నుండి 8 కిలోలకు పైగా తరుగు కింద కోతపెడుతున్నారు. వాస్తవానికి ధాన్యం 41 కిలోలు ఉంటే 40 కిలోలకు రైతుల ఖాతాలో డబ్బు పడాలి. కిలో ధాన్యం తరుగు కిందపోతుంది. అయితే వివిధ ప్రాంతాల్లో క్వింటాలు ధాన్యంలో ఏకంగా 8 కిలోల వరకూ తరుగు తీస్తున్నారు. కొన్నిచోట్ల కొనుగోలు కేంద్రాలే బేరాల అడ్డగా మారుతున్నాయి. మరి కొన్ని చోట్ల రైస్ మిల్లుల వద్దకు లారీలు వెళ్లిన తర్వాత తరుగుతప్పదని చెప్పడంతో చేసేది ఏమీ లేక రైతులు దిక్కులు చూడాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. దీనికి తగినట్లుగా ఇటీవల కురిసిన అకాల వర్షాలను సాకుగా చూపి కొందరు మిల్లర్లు భారీగా కోత పెడుతూ రైతులను దోచుకుంటున్నారు. తూర్పారబట్టిన ధాన్యాన్ని బాగా ఎండబెట్టి తెస్తేనే తీసుకుంటామని కొర్రీలు పెడుతున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కూడా కొనుగోలు చేసిన ధాన్యం లోడులను క్వింటాలుకు 6 నుండి 8 కేజీలవరకూ తరుగు తీస్తేనే దింపుకుంటామని చెబుతుండటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. రెండు రోజుల క్రితం ఖమ్మం జిల్లాలోని ఒక సహకార సంఘం నుండి సమీపంలోని మిల్లుకు ధాన్యాన్ని కేటాయింపులు జరిపారు. తేమ శాతం, కుచించిన ధాన్యం ఎక్కువగా ఉందంటూ వత్తిడి తేవడంతో పాటు, లారీలోని ధాన్నాన్ని దింపకుండా రిజెక్ట్ చేశారు. చివరకు 7 కేజీల వరకూ తరుగు తీసుకునేందుకు అంగీకరించంతో అప్పుడు రైస్ మిల్లరు ధాన్యాన్ని అన్‌లోడ్ చేసుకున్నారు. దీనికి తగినట్లుగా గత రెండు సీజన్లకు సంబంధించిన ధాన్యం నిల్వలు ఇంకా మిల్లుల్లో ఉండడం, సీఎంఆర్‌ను తీసుకునేందుకు భారత ఆహారసంస్థ కూడా గోదాములు ఖాళీ లేవంటూ జాప్యం చేస్తుండటం రైతులపాలిటశాపంగా పరిణమించింది. గత నెలలో రెండుసార్లు, ఈ నెలలో మరో రెండుసార్లు అకాల వర్షాలు, వడగండ్ల వానాలు, ఈదురు గాలులతో పంటలు దెబ్బతిన్నాయి. ఈస్థితిలో పంటను అమ్ముకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఈ విధంగా భారీగా తరుగు తీయడంతో పాటు, తక్కువ ధరకే ధాన్యం అమ్ముకుని నష్టాల పాలుకావాల్సి వస్తోంది. ఈవిధంగా ఇటీవల కురిసిన వర్షాలకు తేమ శాతం ఉందంటూ పలు కొనుగోలు కేంద్రాల్లో కొర్రీలు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తుండటంతో వివిధ ప్రాంతాల్లో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు రోడ్డెక్కుతున్నారు. ఇటువంటి అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకునే రాష్ట్రంలోని గత బిఆర్ఎస్ ప్రభుత్వం పంట నష్టాలు జరగకుండా సాగును ముందుకు జరిపే ప్రయత్నం చేసింది. నిజామాబాద్ లాంటి కొన్ని ప్రాంతాలు మినహా తెలంగాణలో ఖరీఫ్ (వానాకాలం) సీజనులో వివిధ కారణాలతో జూన్ రెండో వారం మొదలు ఆగస్టు రెండోవారం వరకూ వరి నాట్లువేస్తున్నారు. నారు, వరి నాట్ల సమయంలో వర్షాలు, సాగునీరు ఆలస్యం కావడం లేదా ఎక్కువ వర్షాలుకురిసి సాగుకు భూమి సిద్ధం కాకపోవడంతో ఆగస్టులో ఆలస్యంగా వేసిన పంట నవంబరు, డిసెంబరు నెలల్లో చేతికి వస్తోంది. ఆ తర్వాత రబీ (యాసంగి) సాగు కోసం జనవరిలో నాట్లు వేస్తుండటంతో పంట కాలం ఏప్రిల్, మే నెలవరకూ పోతోంది. ఇది అకాల వర్షాలు, వడగళ్లు పడే అవకాశాలు ఎక్కువగా ఉండే కాలం. సాధారణంగా రబీ నవంబరు మొదటి, రెండోవారంలో వరి నారు పోసుకుంటే మార్చి చివరి వరకూ పంట నూర్పిడి అయిపోతుంది. దీంతో అకాల వర్షాల బారిన పడకుండా తక్కువ నూకతో నాణ్యమైన పంట వస్తుంది. సాగు నీరు ఉన్నవారు ఖరీఫ్‌ను త్వరగా ప్రారంభిస్తే రబీసాగు అంతే త్వరగా పూర్తిచేయవచ్చు. ఇక రబీలో ఆలస్యంగా వరివేసేవారు పంటకాలం తక్కువగా ఉండే మధ్యకాలిక, స్వల్పకాలిక విత్తనాలు వేయాలి. ఈదిశగా గత రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేసింది. ఏదిఏమైనా అకాల వర్షాల కష్ట,నష్టాలనుండి రైతులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

పశ్చిమబెంగాల్

# పారని పాచిక!

**ఎ.వి.వి ప్రసాద్**

అందరి లెక్కలు ఒకతీరు.. మమత లెక్కలు మరోతీరు. రాజకీయ విశ్లేషకులు తరచుగా అనే మాట ఇది. ఆమె అంచనాలు, అభిప్రాయాలు రకరకాలుగా మారిపోతుంటాయి. బెంగాల్ రాజకీయ దిశను మార్చిన నేతగా పేరున్నా, ఆమె విధానాలు, వ్యూహాలు మాత్రం ఒక దిశ అంటూ లేకుండా సాగుతుంటాయని కూడా వారు అంటూంటారు. ఇప్పుడు సాగుతున్న సార్వత్రిక ఎన్నికలలోకూడా ఆమె అలాగే వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తున్నారు. దశాబ్దాల వామపక్షపాలన నుంచి పశ్చిమ బెంగాల్‌ను విముక్తం చేసిన రోజునే ఆమెలో ప్రధాని కావాలనే ఆశకూడా చిగురించింది. అదే ఆలోచన అప్పట్లో మరో ఇద్దరు అగ్రశ్రేణి మహిళా నాయకులు జయలలిత, మాయావతికి కూడా ఉండేది. కానీఆ ఆలోచన నెరవేరకుండానే వారిద్దరు రాజకీయాలలో వెనుకబడ్డారు. మమత ఇంకా వెనుకబడకపోయినా, తన ఆలోచనను మాత్రం ముందుకు తీసుకువెళ్లలేకపోతున్నారు. ఇప్పటి లోక్‌సభ ఎన్నికలలో కూడా ఆమెకు అందుకు భిన్నమైన పరిస్థితి కనిపించడం లేదనే చెప్పాలి. సొంత రాష్ట్రంలో రాజకీయ సమస్యలు పెరిగిపోవడం, పొరుగురాష్ట్రాలలో వృద్ధి చెందకపో వడం, జాతీయ రాజకీయాలలో తనకు ఎవరూ తగిన ప్రాధాన్యమివ్వకపోవడం బహుశా అందు కు కొన్ని కారణాలై ఉండవచ్చు. 'ఇండియా' కూటమిలో కూడా ఆమెకు తగిన ప్రాధాన్యం లభించకపోవడాన్ని బట్టి చూస్తే, ఈ ఎన్నికల తర్వాత కూడా మమత బెంగాల్‌ను దాటిఅడుగు ముందుకు వేయలేకపోవచ్చనే అనిపిస్తుంది. అయితే ఈ ఎన్నికల తర్వాత ఇండియా కూటమి అధికారంలోకి వస్తే, దానిలో చక్రం తిప్పాలనే ఆమె అనుకుంటున్నట్లుగా కనిపిస్తున్నారు. ఉమ్మడి పౌరస్మృతి, జాతీయ పౌరపట్టిక (ఎన్ఆర్‌సి)లను తీవ్రంగా విమర్శించే మమత సందేశ్‌ఖలీ వంటి వివాదాల నుంచి తప్పించుకోలేకపోతున్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీగాని, ఇతర బిజెపి నేతలు గాని చేస్తున్న ఆరోపణలకు ఆమె దీటైన సమాధానం ఇవ్వలేకపోతున్నారు. షాజహాన్ అనే నేరస్థుని రక్షించడానికి మమత ప్రభుత్వం ప్రయత్నించిందని ప్రధానే స్వయంగా విమర్శించినా, ఆమె తగిన సమాధానం ఇవ్వకపోవడాన్ని బట్టి వ్యూహాపరంగా ఆమె చాలా బలహీనపడ్డారని కూడా అనిపిస్తుంది. మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడిన నేరస్థుని దీదీ ఎలా రక్షణ కల్పించిందని బిజెపి వేస్తున్న ప్రశ్నలకు ఆమె దీటైన సమాధానం ఇవ్వలేకపోతున్నారు. అంతేగాక ఇండియా కూటమి విషయంలో ఆమె పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేస్తున్నారు. తాను ఆ కూటమిలో భాగమేనని ఒకసారి, కాదు..కూటమికి బయటినుండి మాత్రమేమద్దతు ఇస్తానని మరోసారి ప్రకటించడాన్ని బట్టి చూస్తే



మమతా బెనర్జీ

ఆమె ఒక స్పష్టమైన రాజకీయ విధానం అనుసరించలేకపోతున్నారనే విషయం స్పష్టమవుతుంది. పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేస్తూ తరచుగా విధానాలను మార్చుకోవడంవల్ల ఇండియాకూటమి మద్దతు కూడా ఆమెకు లభించడం లేదని విశ్లేషకులు పేర్కొంటున్నారు. సందేశ్‌ఖలీలోని షాజహాన్ గుండాలు ఇడి బృందంపై ఎలా దాడిచేశారో దేశంమొత్తం చూసింది. మమత ప్రభుత్వం షాజహాన్‌ను అరెస్టు చేసి ఉంటే మహిళలపై అఘాయిత్యాలు, భూకబ్జా అంశాలు తెరపైకి వచ్చేవికావు. అందుకే షాజహాన్‌ను అరెస్టుచేయకుండా దాచడమే మమత చేసిన మొదటి తప్పు అనిచెప్పాలి. ఇటువంటి తప్పులు తర్వాత ఆమె మరికొన్నిటిని కూడాచేశారు. అందుకే నేమో! తాజా ఎన్నికలలో ఏ రాజకీయపార్టీ కూడా మమతను అంతగా పట్టించుకోవడం లేదనిపిస్తుంది. అందుకే ఎవరితోను పొత్తులేకుండా ఆమె నాయకత్వంలోని టిఎంసి ఒంటరిగా బరిలోకి దిగినట్లు కనిపిస్తుంది. ముస్లిం ఓట్లను ఆకర్షించేందుకే కాంగ్రెస్ 'న్యాయ్‌యాత్ర' సాగించిందనీ, అయితే రాహుల్‌గాని, ప్రియాంకగానికాంగ్రెస్‌కు పూర్వవైభవం తేలేరనీ చేసిన వివాదాస్పద ప్రకటన 'కూటమి'లో ఆమెకు తగినస్థానం లభించకుండా చేసిందనవచ్చు. అయితే తాను మాత్రం ఇండియా కూటమిలో కొనసాగుతానని ఒకసారి, కూటమికి వెలుపలినుంచి మద్దతిస్తానిమరోసారి ప్రకటించి తన విలువను తానే తగ్గించుకున్నారని కూడా అనిపిస్తుంది. ఎన్నికల అనంతరంకాంగ్రెస్‌కు 40 సీట్లు కూడా రావని బిజెపి అంటుంటే, కాంగ్రెస్ నాయకత్వంలో కూటమిప్రభుత్వం ఏర్పడుతుందనీ, అయితే తమ టిఎంసి ఆ ప్రభుత్వంలో చేరబోదనీ, బయటనుంచి మద్దతు ఇస్తుందనీ ఆమె అంటున్నారు. ఇలా గడియాకో తీరుగా మమత వ్యవహరించడంఆమె నిబద్ధతపట్ల అందరిలో అనుమానాలు కలిగిస్తోంది. మూడున్నర దశాబ్దాల వామపక్ష కూటమి ప్రభుత్వాన్ని గద్దె దింపి 2011లో మమత నాయకత్వంలోని టిఎంసి అధికారంలోకి వచ్చింది. అప్పటినుంచి ఆమెదృష్టి ప్రధానిసీటుపై పడింది. రాష్ట్రంలోని 42లోక్‌సభ సీట్లలో బిజెపి 2019లోనే 8సీట్లు సాధించింది. ఓట్లు కూడా బిజెపికి 40శాతం వరకు వచ్చాయి. ఆ ఎన్నికల్లో టిఎంసికి 22సీట్లు, 43శాతం ఓట్లు రావడంతో అప్పటినుంచి బిజెపిని చూసి వణుకుతూనేఉంది. 2021అసెంబ్లీ ఎన్నికల్లో టిఎంసి ప్రభావం మరికొంత తగ్గింది. 292అసెంబ్లీ సీట్లలో 77సీట్లు సాధించిన బిజెపి మమత అంచనాలు తలకిందులు చేసింది. తాజాగా జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి సీట్లు18నుంచిపెరిగితే ఇండియా కూటమిలో కూడా మమతకు ఎటువంటి ప్రాధాన్యం లభించకపోవచ్చు. రాష్ట్రంలో శత్రు పక్షమైన సిపిఎం ఇండియా కూటమిలో భాగ స్వామికావడంతో మమత ఆ కూటమిలో ఇమడ లేకపోతున్నారు. ఆ కారణంగా ఈ ఎన్నికల్లో ఆమె ఒంటరిగానే బరిలోకి దిగవలసివచ్చింది. ఇండియా కూటమికి ఎన్ని సీట్లు వస్తాయో, అధికారంలోకి వస్తుందోరాదో తెలియనప్పుడు మమత ప్రధాని అయ్యేఅవకాశమే ఉండదు. అందువల్ల ఈసారి కూడా ఆమె ఆశలపై నీళ్లు చల్లినట్లే అనుకోవాలి. మూడోసారి బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మమత భవిష్యత్తుకూడా ప్రశ్నార్థకం అవుతుంది. తగ్గుతున్న ఓట్లశాతాన్ని నిలబెట్టుకోవడం ఆమెకు ముందు ముందు మరింత కష్టం కావచ్చు.

థాయిలాండ్

# ప్రధానికి పదవీగండం..!

**గన్ని మోహన్**

ఆగ్నేయాసియా దేశంలోనే అతి చిన్న దేశంగా ఉన్న థాయిలాండ్‌లో ప్రధాని పదవికి చట్టసభలోని ఎంపిలే ఎసరుపెడుతున్నారు. 1939 వరకూ సియామ్‌గా అభివర్ణించే ఈ దేశం రానురాను థాయిలాండ్ రాజ్యంగా మారింది. ప్రజాస్వామ్య బద్ధంగానే, రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఎన్నికలు జరుపుకోవడం మెజార్టీ ఉన్న పాలకపక్షం ఈదేశంలో పాలనాపగ్గాలు చేపట్టడం రివాజుగా మారింది. కేవలం70మిలియన్ల జనాభా ఉన్న దేశం అందులోను 5.13లక్షల కిలోమీటర్ల వైశాల్యానికిమించి లేని ఈ దేశంలో రాజకీయ లుకలుకలు తక్కువేమీలేవు. విచిత్రపరిస్థితి ఏమిటంటే భారీ ఎత్తున అవినీతికి పాల్పడటం, అనుచిత లబ్దిని ఆశించిన నాయకులకు ఉద్వాసన చెప్పడం అనేది ప్రపంచ దేశాల్లో కొనసాగుతున్న సాంప్రదాయం. ఆ ధోరణులకు భిన్నంగా ఆగ్నేయాసియాలో కేంద్రస్థానంలో ఉన్న అత్యంత చైతన్యవంతమైన దేశం థాయిలాండ్. ఇప్పుడు ఆ దేశంలో రాజకీయ అస్థిరత పతాకస్థాయికి చేరింది. ప్రధానమంత్రి శ్రెట్టా థావిసిన్‌ను తక్షణమే డిస్మిస్ చేయాలని కోరుతూ 40మంది సెనేటర్లు థాయిలాండ్‌లోని రాజ్యాంగ ధర్మాసనంలో పిటిషన్ దాఖలుచేయడంతో ఇప్పుడు థావిసిన్‌కు పదవీ సంక్షోభం ఎదురవుతోంది. రాజ్యాంగ నిబంధనలను అతిక్రమించి ఆయన ఇటీవల కేబినెట్ నియామకం చేసారని, అందులోనూ అవినీతిపరుడైన ఒక న్యాయవాదిని కేబినెట్‌లోకి తీసుకోవడం థాయిలాండ్ రాజ్యాంగానికే విరుద్ధమంటూ ఈ కేర్‌టేకర్ సెనేటర్లు రాజ్యాంగధర్మాసనంలో పిటిషన్ వేసారు. ప్రధాని శ్రెట్టా కేబినెనట్‌లోకి పిచిత్ చ్యూన్‌బాన్ అనే ఒక న్యాయవాదిని మంత్రిగా నియమించారు. గతనెలలో జరిగిన మంత్రివర్గ ప్రక్షాళనలో ప్రధాని తనకు విధేయుడైన ఈ మాజీ న్యాయవాదిని మంత్రిగా నియమించడాన్ని కేర్‌టేకర్ సెనేటర్లు తీవ్రంగా వ్యతిరేకించారు. కొత్త మంత్రి2008లో ఆరునెలలపాటు జైలుశిక్ష అనుభవించారని, కోర్టుధిక్కార నేరం కింద ఈ శిక్ష పడిందని వాదించారు. అంతేకాకుండా కోర్టు అధికారులు సిబ్బందికి లంచం ఎరవేసి లోబరుచుకోవాలని చూసారని, రెండు మిలియన్‌ల థాయిలాండ్ కరెన్సీ బాత్‌లను ఒక కిరాణాసరుకులు తెచ్చే పేపర్ బ్యాగ్‌లో ఉంచి దాచిపెట్టారని ఈవ్యవహారం మొత్తం బయటపడటంతోనే పిచిత్‌కు ఆరునెలల జైలుశిక్ష పడిందని ఈ 40 మంది సెనేటర్లు వాదిస్తున్నారు. అంతేకాకుండా థాయిలాండ్ లాయర్స్ మండలిపిచిత్ లైసెన్సును ఐదేళ్లపాటు సస్పెండ్‌కూడా చేసిందని సెనేటర్లు ధర్మాసనానికి దాఖలుచేసిన పిటిషన్‌లో వివరించారు. మంత్రిగా నియమించిన పిచిత్‌కు జాతీయ భావం, నైతిక ప్రమాణాలున్నాయా



శ్రెట్టా థావిసిన్

అన్నది సందేహమేనని, రాజ్యాంగ నైతికతను పాటించే వ్యక్తులకు మాత్రమే అందించే మంత్రి పదవులను ఒక అవినీతి మరకపడిన వ్యక్తికి ఎలా అందిస్తారని ఈ సెనేటర్లు ధర్మాసనానికి నివేదించారు. పిచిత్ ఎంత మాత్రం మంత్రిగా అర్హుడు కాదని ఇలాంటి అనైతికరాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడిన ప్రధాని శ్రెట్టాను పదవినుంచి వెంటనే డిస్మిస్ చేయాలంటూ పట్టుబట్టారు. వాస్తవానికి శ్రెట్టా సెనేటర్లపై మంచిపట్టున్న నాయకుడే. అవసరమైన సమయాల్లో తనదారికి తెచ్చుకోగలిన సమర్థత ఉన్న నాయకుడే. అయితే ఒకే ఒక్క చిన్న పొరపాటుతో ఇప్పుడు ఆయన తన పదవికి ఎసరు తెచ్చుకున్నారు. ధర్మాసనంలో పిటిషన్ దాఖలు చేసిన ఈ సెనేటర్ల కాలపరిమితి తీరినా కూడా థాయిలాండ్ ప్రజాప్రాతినిధ్య నిబంధనల మేరకు కేర్‌టేకర్ సెనేటర్లుగా కొనసాగుతున్నారు. కొత్త ఎంపిక విధానం పూర్తయ్యేంతవరకూ వీరే కొనసాగుతారు. జులైలో ఈ కొత్త సభ్యుల ఎంపిక ప్రక్రియను నిర్వహిస్తారు. 2014లో జరిగిన తిరుగుబాటులో మిలిటరీ పగ్గాలు చేపట్టిన తర్వాత ఈ కొత్త విధానాలు అమలుకు వచ్చాయి. అప్పటివరకూ వీరంతా ఎగువసభలో కొనసాగుతారు. గత ఏడాది ఈ సెనేటర్లే మిలిటరీ మద్దతున్న పార్టీలు ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడే అవకాశం ఉందంటూ ధ్వజమెత్తారు. అంతేకాకుండా ఫార్వార్డ్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటును కూడా అడ్డగించినవారిలో ఈ 40 మంది సెనేటర్లు ఉన్నారు. అలాంటి వారే ఇప్పుడు కొత్తగా ఒకేఒక్క మంత్రి నియామకాన్ని వ్యతిరేకించారంటే ప్రధాని శ్రెట్టాను గద్దె దించాలన్న ఏకైక లక్ష్యంతోనే ఈపిటిషన్ దాఖలు చేసినట్లు స్పష్టం అవుతోంది. ఆగ్నేయాసియాలో కేంద్ర స్థానంగా ఉన్న థాయిలాండ్‌కు అటు లావోస్, ఇటు కాంబోడియాలు సరిహద్దులుగా ఉన్నాయి. దక్షిణాన గల్ఫ్‌ఆఫ్ థాయిలాండ్, మలేసియాలుంటే పశ్చిమాన మయన్మార్ దేశాలున్నాయి. మరికొంతభాగం లావోస్ మైన్మార్‌తోపంచుకుంటుంది. ప్రపంచంలోనే వైశాల్యం పరంగా 50వ అతిపెద్ద దేశంగా భాసిల్లుతున్న థాయిలాండ్‌లో రాజకీయ అస్థిరత కూడా ఎక్కువే. మిలిటరీ తిరుగుబాట్లు, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగినా మిలిటరీదే పెత్తనం వంటివి అక్కడ అమలవుతుంటాయి. ఆసియాలోనే అత్యంత సంపన్న దేశంగా నిలిచిన ఈదేశంలో రాజకీయ అస్థిరత ఉందంటే ఎవ్వరూ నమ్మే పరిస్థితిలేదు. కానీ ప్రస్తుత పరిస్థితిని చూస్తే ప్రధానికి పదవీ గండం ఎదురవుతోంది. అక్కడ ప్రజల తలసరి ఆదాయం 22,490 డాలర్లుగా ఉందంటే అభివృద్ధిచెందిన దేశంగా థాయిలాండ్ భాసిల్లుతోంది. ఇలాంటి కీలక ఆగ్నేయాసియా దేశంలో ప్రధాని చేపట్టిన ఒకే ఒక్క కేబినెట్ నియామకం ఇప్పుడు ఆయన పదవికి ఎసరు తెచ్చిపెట్టిందంటే ప్రజలు ఎంతటి చైతన్యవంతులో ఇట్టే తెలుసుకోవచ్చు. అలాగే చట్ట సభల సభ్యులు కూడా ఏ చిన్న తప్పునైనా సరే సులువుగా పట్టుకుని రాజ్యాంగ ధర్మాసనాలకు నివేదిస్తారు. ఇప్పుడు అదేక్రమంలో ప్రధాని ఉద్వాసనకు ఈ 40 మంది సెనేటర్లు ధర్మాసనంలో పిటిషన్ వేసారంటే థాయిలాండ్‌లో రాజ్యాంగ సంక్షోభం ఏర్పడుతోందని నిస్సందేహంగా చెప్పవచ్చు.

# అన్న వస్త్రాలే కాదు అణ్వాస్త్రాలు కూడా!

**డాక్టర్ కావలి చెన్నయ్య**

మనిషి మనుగడకు అన్న వస్త్రాలు నిత్యావసరాలు. వస్త్రాలు లేకున్నా మనిషి బతుకగలడేమో కానీ అన్నం లేదా ఆహారం లేకుండా భూమిపైన ఏ ప్రాణి కూడా బతకలేదు. అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నారు. కానీ నేడు అన్నమో రామచంద్ర అంటూ ఆకలితో అలమటించినా పర్వాలేదు కానీ అణ్వాస్త్రాలు మాత్రం తప్పకుండా కావలసిందే అని ప్రపంచ దేశాలు తహతహలాడుతున్నాయి. ఆకలినైనా భరిస్తాం కానీ అణ్వాస్త్రాలు మాత్రం తయారు చేస్తాం అంటున్నారు. అణ్వస్త్ర సముపార్జన కోసం ఎంతైనా ఖర్చు చేయడానికి వెనుకాడడం లేదు. ఉదాహరణకు ఉత్తర కొరియా దేశాన్ని గ్రహించవచ్చు. ఎందుకంటే తన దేశ నిత్య అవసరాలను పక్కకు పెట్టి అణ్వస్త్రాల సముపార్జన కోసం బడ్జెట్లో భారీగా నిధులు కేటాయిస్తున్నది. ప్రజలు ఆకలితో అలమటిస్తున్నా పట్టించుకోకుండా ఆయుధాలను తయారు చేసుకుంటూపోతూనే ఉన్నది. కారణం దానికి అమెరికా లాంటి దేశాలతో ఉన్న వైరం. ప్రపంచంలో ఒకదేశం నుండి మరో దేశానికి, ఒక కూటమి దేశాల సముదాయం నుండి మరో కూటమి దేశాల సముదాయానికి భద్రతాపరంగా ఎదురవుతున్న సవాళ్లు. ముఖ్యంగా అణ్వాయుధాలు కలిగిన దేశాల నుండి ఎదురవుతున్న సవాళ్లు కారణంగా భావించవచ్చు. ఇప్పుడు జరుగుతున్న ఉక్రెయిన్, రష్యా యుద్ధం, పాలస్తీనా హమాస్, ఇజ్రాయెల్ యుద్ధం. ఈ మధ్యనే ముగిసిన అజర్‌బైజాన్, ఆర్మేనియా యుద్ధాల నుండి చాలా దేశాలు గ్రహించిందేమిటంటే సైనిక సంపుష్టి ఉండాలనే ఆలోచన చేస్తున్నాయి. ఇదిలా ఉంటే ఆక్స్ఫామ్ అనే స్వచ్ఛంద సంస్థ 2021లో విడుదల చేసిన నివేదిక ప్రకారం కరోనా తర్వాత ఆకలి కారణంగా ప్రతి నిమిషానికి 11మంది ఆకలి చేత మరణిస్తున్నారు. ప్రపంచ జనాభాలో సుమారు 10 శాతం జనాభా పోషక ఆహార లోపంతో బాధపడుతుంది. 30శాతం జనాభాకు చాలీచాలని ఆహారమే దొరుకుతుంది. వీటికితోడు 11 శాతం జనాభా ఆకలికోరల్లో చిక్కుకున్నది. భారతదేశ విషయానికి వస్తే ఆహార ధాన్యాలు ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించిన పోషక ఆహారంతోబాధపడుతున్న వారిసంఖ్య 2018 సంవత్సరంలో 13.8శాతం ఉండగా అది 2020 సంవత్సరం నాటికి 15.3శాతానికి పెరిగింది. మనదేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తిలో మిగులు సాధించినప్పటికీ నిరుద్యోగం, పేదరికం వల్ల ప్రజల కొనుగోలు శక్తి ఆశించిన మేరకు పెరగడం లేదు. గ్రహించాల్సిన విషయం ఏమిటంటే ఉత్పత్తి శ్రామిక నిమ్నజాతి ప్రజల కొనుగోలు శక్తి చాలా తక్కువగా ఉన్నది. ప్రపంచ ఆకలి సూచి రెండవ నివేదిక ప్రకారం మన పొరుగు దేశాలైన పాకిస్థాన్, శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్‌లు మనకంటే మెరుగ్గా ఉన్నాయి. మొత్తం 121 దేశాలను పరిగణనలోకి తీసుకుంటే భారత్ 107వస్థానంలోఉంటే శ్రీలంక 64వ స్థానం, నేపాల్ 81వస్థానం, బంగ్లాదేశ్ 84వ స్థానం, పాకిస్థాన్ 99వ స్థానంలో ఉన్నాయి. అఫ్ఘానిస్థాన్ మాత్రమే 109వ స్థానంలో ఉన్నది. ప్రపంచంలో అణ్వాయుధాలు కలిగిన దేశాలుగా అమెరికా, రష్యా, ఫ్రాన్స్, ఇంగ్లాండ్, చైనా, ఇండియా, పాకిస్థాన్, ఇజ్రాయిల్, ఉత్తర కొరియా, దక్షిణాఫ్రికా వద్ద కూడా అణ్వాయుధాలు ఉండవచ్చు అని అనుమానం. ఇరాన్ లాంటి తదితర దేశాలు అణ్వాయుధాలు సమకూర్చుకోవడానికి చేయని ప్రయత్నం అంటూ లేదు. దక్షిణాఫ్రికాలోని ఒకయూనివర్శిటీ ద్వారం వద్ద ఇలా రాసి ఉందట. 'ఒక దేశాన్ని నాశనం చేయాలంటే అణ్వాయుధాలు అవసరం లేదు. నాసిరకం విద్యనుఅందిస్తే చాలు దేశం తనంతట తానే నాశనం అవుతుంది' కానీ ప్రస్తుత పరిస్థితుల్లో అణ్వాయుధాల అవశ్యకత మాత్రం ఏర్పడింది. ఎందుకంటే వేరే దేశాలను మోసం చేయడానికి కాకపోయినా తనను తాను రక్షించుకోవడానికి మాత్రం అణ్వాయుధాలు కావాల్సిందే. కారణం నేడు జరుగుతున్న ఉక్రెయిన్ రష్యా యుద్ధమే. నేటి ఉక్రెయిన్ 1922 నుండి 1991 వరకు సోవియెట్ యూనియన్‌లో అంతర్భాగం. సోవియట్ యూనియన్ 1991లో అంతరార్ధనమై 15



రిపబ్లిక్కులుగా విడిపోయింది. ఆ రిపబ్లిక్లలో ఒకటి ఉక్రెయిన్. సోవియెట్ యూనియన్‌లో కేవలం నాలుగు రిపబ్లిక్లలో మాత్రమే అణు కార్యక్రమాలు జరిగేవి. అవి ఉక్రెయిన్, కజకిస్థాన్, బెలారస్. ఉక్రెయిన్, రష్యా వేరుపడ్డాక అప్పుడు ఉక్రెయిన్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద అణ్వాయుధ దేశం. నాడు ఉక్రెయిన్ వద్ద 1700 అణువార్హెడ్లు ఉన్నాయి. కానీ ఆ పరిస్థితుల్లో అణ్వాయుధ నిలువలను కాపాడడం భరించడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. కాబట్టి ఈ ఆయుధాలను రష్యాకు బదలీ చేయడానికి 1994లో ఉక్రెయిన్ అంగీకరిస్తూ అమెరికా, రష్యా, ఇంగ్లాండ్ సమక్షంలో ఒప్పందం కుదిరింది. ఫలితంగా ఉక్రెయిన్ స్వాతంత్ర్యం, సార్వభౌమాధికారం గౌరవించబడుతుంది. హంగరీ రాజధాని బుడా పేస్ట్‌లో రష్యా అధ్యక్షుడు బోరిస్ ఎలిత్సిన్, అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు లియోనిడ్ కుచుమా, బ్రిటన్ ప్రధాని జాన్ మేజర్‌లు అణు నిరాయుధీకరణ ఒప్పందం కుదిరింది. దీనినే బుడాపెస్ట్ మెమోరాండం అంటారు. ఈ ఒప్పందం ప్రకారం ఉక్రెయిన్ అణు ఆయుధాలను అంగీకరించదని, కొనుగోలు చేయదని ఉత్పత్తి కూడా చేయదని ప్రకటించబడింది. ఈ ఒప్పందంలో ఉన్నటువంటి హామీలను ఫ్రాన్స్, చైనా కూడా వల్లే వేశాయి. ఫలితంగా ఉక్రెయిన్ అణ్వాయుధ రహిత దేశంగా మార్చబడింది. 1 జూన్ 1996 నాటికి ఉక్రెయిన్ తన భూభాగంలోని చిట్టచివరి అణువార్‌హెడ్‌ను రష్యాకు బదలీ చేసింది. తరువాత జరిగిన పరిణామక్రమంలో రష్యా 2014లో ఉక్రెయిన్‌లోని క్రిమియా ద్వీపకల్పాన్ని ఆక్రమించుకుంటే నిస్సహాయ స్థితిలో చేసేది ఏమీలేక తన సైన్యాన్ని క్రిమియా నుండి ఉపసంహరించుకుంది. నమ్ముకున్న దేశాలు నట్టేట ముంచాయని ఉక్రెయిన్ పశ్చాత్తాప పడుతూనే ఉన్నది. ఉక్రెయిన్ రష్యా యుద్ధం 2014లోనే మొదలైందని అనుకోవచ్చు. 24 ఫిబ్రవరి 2022లో ఉక్రెయిన్ మీదికి రష్యా దండెత్తి వచ్చింది. కారణం ఉక్రెయిన్ యూరోపియన్ యూనియన్‌లో చేరి నాటోలో సభ్యత్వం తీసుకుంటుందని, రష్యా పశ్చిమ సరిహద్దుల వద్దకు నాటో వచ్చి కూర్చుంటుందని, అది రష్యాకు పెను ముప్పుగా మారబోతుందని భావించింది. ఇప్పటివరకు 18 శాతం భూభాగాన్ని కూడా రష్యా ఆక్రమించి యుద్ధాన్ని కొనసాగిస్తూనే ఉంది. ఎప్పుడు ముగుస్తుందో తెలియని ప్రశ్న. అన్ని రకాలుగా ఉక్రెయిన్‌కు సహాయసహకారాలు అందిస్తామని అమెరికా, నాటో కూటమిలోని యూరప్ దేశాలు ప్రగల్భాలు పలికినాయి. యుద్ధ ప్రారంభంలో పరిమిత స్థాయిలో ఆయుధ ఆర్థిక తోడ్పాటునందించిన దేశాలు ఇప్పుడు చేతులెత్తేశాయి. ఉక్రెయిన్ పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా తయారైంది. అదే అలనాటి అణ్వాయుధాలు తనవద్ద ఉండి ఉంటే ఈ రోజు ఉక్రెయిన్ పరిస్థితి ఇలా ఉండేది కాదు. 1993లో అంతర్జాతీయ సంబంధాల సిద్ధాంతకర్త చికాగో విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జాన్ మెరిసిమర్ అణు నిరోధకం లేని ఉక్రెయిన్ ఏనాడైనా దురాక్రమణకు గురయ్యే అవకాశం ఉందని ఆనాడే పేర్కొన్నారు. 2023లో ప్రపంచ దేశాలు రక్షణ కోసం చేసిన వ్యయం 2443 బిలియన్ డాలర్లు. గరిష్టంగా అమెరికా 916 బిలియన్ డాలర్లు, చైనా 296 బిలియన్ డార్లు, రష్యా 109 బిలియన్ డాలర్లు, భారత్ 76 డాలర్లు, బ్రిటన్ 75బిలియన్ డాలర్లు, జర్మనీ 67బిలియన్ డాలర్లు, ఉక్రెయిన్ 65 బిలియన్ డాలర్లు, ఫ్రాన్స్ 61 బిలియన్ డాలర్లు, జపాన్ 50 బిలియన్ డాలర్లు, పాకిస్థాన్ 8.5 బిలియన్ డాలర్లు ఖర్చుచేశాయి. కరవు కోరల్లో ఉన్న ఉత్తర కొరియా లాంటి దేశం పెద్ద మొత్తంలో ఆయుధ తయారీకి నిధులు కేటాయిస్తుంది. మానవ మనుగడకు బుక్కెడు మెతుకులు తప్ప వేలకొలది ఆయుధాలు అవసరం లేదు. ప్రపంచంలో కోటాను కోట్ల బడుగు బలహీనవర్గాల ప్రజలు పూట గడవడంకోసం పుట్టెడు కష్టాలు పడుతున్నారు. వీరికిఅణ్వాయుధాల అవసరం ఆవగింజంతైనా లేదు. చరిత్రలో ఆయుధంతో ఏనాడూ శాంతి సమకూరలేదు. కానీ నేడు శాంతి కోసమే అణ్వాయుధమనే నినాదం ముందు వరుసలో కొచ్చింది. అణ్వాయుధాలు లేనిదే మనుగడ లేదనే స్థితిలో ప్రపంచం జీవిస్తున్నది. సాంకేతికంగా అభివృద్ధి చెందిన దేశాలు సాంకేతికతను శాంతి స్థాపన కోసం ఉపయోగిస్తే ప్రపంచ ప్రజలందరూ సుఖశాంతులతో జీవిస్తారు. ఆకలితో అలమటిస్తున్న ప్రపంచంలోని వివిధదేశాల ప్రజలకు అభివృద్ధి చెందిన దేశాలు సహాయసహకారాలు

19-5pg5.qxd:19-5pg5.qxd 1/1/02 5:43 AM Page 1



# బలమైన ప్రభుత్వం ఉంటే శత్రువులకు సైతం భయమే!



## ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ

**అంబాలా, మే 18:** కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉండాల్సిన అవసరం ఎంతో ఉందని ప్రధానిమోడీ పేర్కొన్నారు. బలమైన ప్రభుత్వం ఉంటే శతృవు మనపై ఏది చేయాలన్నా ఒకటికి వందసార్లు ఆలోచిస్తాడని అన్నారు. హర్యానాలోని అంబాలాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో మోడీ శనివారం పాల్గొని ప్రసంగించారు. ఆరోవిడత ఎన్నికల్లో హర్యానాలోని పది లోక్‌సభ స్థానాలకు మే 25న పోలింగ్ జరగనుంది. పాకిస్థాన్70 ఏళ్లనుంచి భారత దేశానికి ఇక్కట్ల పాలుచేస్తోంది. వాళ్లకు చేతిలో బాంబులున్నాయి. ఇవాళ వారిచేతుల్లో బిక్షాపాత్ర ఉంది. బలమైన ప్రభుత్వం అనేది ఉంటే శతృవులు వణుకుతారు. అనిమోడీ అన్నారు. జమ్ము కాశ్మీర్‌ను ప్రస్తావిస్తూ అక్కడి పరిస్థితిని బలహీనప్రభుత్వం ఉంటే మార్చగలదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయాన్ని ఓసారి గుర్తుచేసుకుంటే హర్యానాలోని వీరమాతలు రేయింబవళ్లు ఆందోళనతో ఉండేవారని పదేళ్లుగా అవన్నీ ఆగిపోయాయన్నారు. బలమైన మోడీప్రభుత్వం 370వ అధికరణం అనే గోడను కూల్చేసిందని కాశ్మీర్ అభివృద్ధి దిశగా పయనిస్తోందని తెలిపారు. జూన్4వ తేదీకి మరో 17 రోజులు మాత్రమే ఉన్నాయి. నాలుగువిడతల పోలింగ్‌లో ఇండియా కూటమి ఎత్తులనుప్రజలు చిత్తుచేసారని అన్నారు. దేశభక్తి నరనరాల్లో ఉన్న రాష్ట్రం హర్యానా అని దేశ వ్యతిరేక శక్తులు ఏవో ఇక్కడి ప్రజలకుబాగా తెలుసన్నారు. ప్రజల కలలు పండించడమే తన పరిష్కారం అని అదే తన గ్యారెంటీ అని మోడీ హామీ ఇచ్చారు. 2047 నాటికి వికసిత్‌భారత్ లక్ష్యంగా రేయింబవళ్లు పనిచేస్తానని వికసిత్‌భారత్‌కు పేదలు యువకులు మహిళలు రైతులు నాలుగుమూలస్తంభాలని చెప్పారు. నాదేశం నా హిందూస్థాన్ బలపడాలనే ఆలోచనతో ఈ నాలుగు స్తంభాలను పటిష్టంచేస్తానని అన్నారు.

**కాంగ్రెస్ మేనిఫెస్టో అమలుచేస్తే దివాళా తీయడమే**

కాంగ్రెస్ చెపుతున్న మేనిఫెస్టోలోని హామీలు అమలుచేస్తే భారత్ దివాలా తీయడం ఖాయమని ప్రధాని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ఆయన ముంబయిలో మాట్లాడుతూ ప్రతిపక్ష ఇండియా కూటమి ముంబయికి నమ్మకద్రోహంచేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోని మావోయిస్టుతో పోల్చిన ఆయన దాన్ని అమలుచేస్తే దేశ ఆర్థికవ్యవస్థ పతనావస్థకు చేరుతుందని చివరకు భారత్‌దివాలా తీస్తుందని అన్నారు. మనుగడే కష్టంగా మారిన కాంగ్రెస్ ఇష్టానుసారంగా హామీలిస్తోందని, దేవాలయాల్లో బంగారం, మహిళల మెడలో మంగళసూత్రాలపై ఆపార్టీ కన్నుపడిందని ఎద్దేవాచేసారు. 50శాతం వారసత్వ పన్ను విధానం అమలుచేయాలనిచూస్తోందని, ప్రజల ఆస్తిని ఎక్స్‌రేతీసి ఓట్‌జీహాద్ గురించి మాట్లాడే వారి ఓటు బ్యాంకుకు అప్పగిస్తోందని విమర్శించారు. పదేళ్లపాలన కాలానికి సంబంధించిన రిపోర్టుకార్డ్, 25 ఏళ్ల దేశ ఉజ్వలభవిష్యత్తుకోసం తనవద్ద ఉన్న ప్రణాళికలు ఒకవైపు పదుల సంఖ్యలో ప్రధాని అభ్యర్థులు ఉన్న ఇండియా కూటమి మరోవైపు నిలబడ్డామని ప్రజలు ఎటువైపు ఉండాలో ఇప్పటికే తేల్చేశారన్నారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం, జమ్ము కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దయినా అతికష్టంతో కూడుకున్నపనులు. వాటిని మా హయాంలో పూర్తిచేయగలిగాం. ఇవన్నీ మీ విలువైన ఓటును సరైన నాయకత్వానికి అప్పగించడంవల్లే అయ్యాయి. మరోసారి బిజెపి సర్కారును ఆశీర్వదించాలనిమోడీ కోరారు.

# 'పోల్' పదనిసలు



శనివారం మహారాష్ట్ర సిఎం షిండే ఠాణేలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న దృశ్యం

## ఇంటినుంచే ఓటువేసిన మన్మోహన్, అన్సారి



**న్యూఢిల్లీ, మే 18:** దేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఐదోదశ పోలింగ్‌కు సంబంధించి ఢిల్లీ పార్లమెంటరీ నియోజకవర్గంలో పలువురు ఇంటినుంచే ఓటు హక్కు వినియోగించుకున్నారు. మాజీ ఉపరాష్ట్రపతి మహ్మద్ హామీద్ అన్సారీ, మాజీ ప్రధాని డాక్టర్‌మన్మోహన్‌సింగ్, కేంద్ర మాజీ మంత్రి మురళీమనోహర్ జోషిలు ఇంటినుంచే ఓటువేసే సదుపాయాన్ని వినియోగించుకున్నారని ఢిల్లీ చీఫ్ ఎలక్టోరల్ అధికారి తెలిపారు. ఢిల్లీ లోక్‌సభ స్థానాలకు ఆరోవిడతలోభాగంగా మే 25న పోలింగ్ జరగనున్నది. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక ఏర్పాట్లుచేసిన సంగతి తెలిసిందే. ఇందులోభాగంగా లోక్‌సభ ఎన్నికల్లో తొలిసారిగా వృద్ధులు, దివ్యాంగులకు ఇంటినుంచి ఓటువేసే వెసులుబాటును ఎన్నికలసంఘం అందుబాటులోకి తెచ్చింది. 85 ఏళ్లపైబడిన వృద్ధులు 40శాతానికిపైగా అంగవైకల్యం ఉన్నవారు ఇంటినుంచే ఓటువేయొచ్చు. పోలింగ్ సిబ్బంది ఓటరు ఇంటికి వచ్చి ఓటువేయించుకుంటారు. నిబంధనలకు అనుగుణంగా ఓకంపార్టుమెంట్, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్‌ను తెస్తారు. ఐదోదశ పోలింగ్ మే 20న జరుగుతోంది. మొత్తం ఎనిమిది రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాల్లోని 49 నియోజకవర్గాలకు ఓటింగ్ జరగనుంది. సోమవారం ఉదయం ఏడు గంటలకుప్రారంభం అయి సాయంత్రం ఆరుగంటలకు ముగుస్తుంది. ఉత్తరప్రదేశ్‌లో 14, మహారాష్ట్రలో 13, పశ్చిమబెంగాల్‌లో ఏడు, బీహార్‌లో ఐదు, ఒడిశాలో ఐదు, జార్ఖండ్‌లోమూడు స్థానాలకు జమ్ముకాశ్మీర్ లడక్‌లో ఒక్కోస్థానానికి ఐదో దశలో పోలింగ్ జరగనుంది.

## బిజెపి ఆఫీస్‌కే వస్తాం ఎంతమందినైనా అరెస్టుచేసుకోండి: కేజ్రీవాల్



**న్యూఢిల్లీ,మే 18:** ప్రధాని నరేంద్రమోడీ, అధికారంలో ఉన్న బిజెపిపైనా ఢిల్లీముఖ్య మంత్రి ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర విమర్శలుచేసారు. ప్రతిపక్షనేతలను తొక్కేయడమే బిజెపి లక్ష్యంగా పెట్టుకుందని ఆయన ఆరోపించారు. బిజెపి బెదిరింపులకు ఆమ్ ఆద్మీపార్టీ లొంగకపోవడంతో కక్ష సాధింపులకు పాల్పడుతున్నదని మండిపడ్డారు. అయినా ఆప్ భయపడదని హెచ్చరించారు. ఈక్రమంలో స్వాతి మలివాల్‌పై దాడికేసులో తన పిఎ బిభవ్‌కుమార్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్టుచేసిన తర్వాత కేజ్రీవాల్ తన ఎక్స్ ఖాతాలో ఒక విడియో పోస్టుచేసారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు తమ పార్టీ ముఖ్యనేతలందరినీ తీసుకుని ఢిల్లీలోని బిజెపి ప్రధాన కార్యాలయానికి వస్తున్నానని, అక్కడ మీకు కావాల్సిన వాళ్లను అరెస్టుచేసి జైల్లో పెట్టవచ్చునికేజ్రీవాల్ సవాల్‌చేసారు. బిజెపి ఇప్పటికే మనీశ్‌సిసోడియాను, సంజయ్‌సింగ్‌ను జైల్లో పెట్టిందని, ఇపుడు నా పిఎను కూడా అరెస్టుచేసిందని అన్నారు. రాఘవ్‌చద్దా లండన్‌నుంచి వస్తున్నాడని వాల్లేచెపుతున్నారని ఆయనను కూడా వీళ్ల జైలులో పెడతారని ఎద్దేవాచేసారు. ఆప్‌నేతలు సౌరభ్ భరద్వాజ్‌ను అతిషిని కూడా జైల్లో పెడతామనివాళ్లే చెపుతున్నారని కేజ్రీవాల్ వెల్లడించారు. కేంద్రం ఇలా మావెంట పడుతుండటం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. మేం ఏం తప్పుచేసామని ఆయన ఆవేదన వ్యక్తంచేసారు. బిజెపి చేయలేని విధంగా ఢిల్లీలో నాణ్యమైన విద్యను అందించడమే మేంచేసిన తప్పు నగరపౌరులకోసం మొహల్లా క్లినిక్‌లు ఏర్పాటుచేసిమంచి వైద్యం, మందులు అందించడమే మేంచేసిన తప్పు. బిజెపి అలాచేయలేదు. అందుకే మొహల్లాక్లినిక్‌లను బంద్‌చేయాలని చూస్తోందన్నారు.

## అఫ్ఘానిస్థాన్‌లో భారీ వర్షాలు, వరదలు

### 50 మంది మృతి

**కాబూల్, మే 18:** సెంట్రల్ అఫ్ఘానిస్థాన్‌లో తాజాగా కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల సుమారు 50 మంది మృతి చెందారు. శనివారం అధికారులు ఈ విషయాన్ని తెలిపారు. సెంట్రల్ ఘోర్ ప్రావిన్సు సమాచార శాఖ అధిపతి మావ్‌లావి అబ్దుల్ హై థజయీమ్ మాట్లాడుతూ.. వర్షాలవల్ల ఎంతమంది గాయపడ్డారన్న అంశంపై స్పష్టత లేదన్నారు. అనేక కీలకమైన రహదారులుతెగిపోయినట్లు చెప్పారు. రెండు వేల ఇళ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. మరో నాలుగు వేల ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. సుమారు రెండు వేల షాపులు ఇంకా నీటిలోనే మునిగి ఉన్నాయి. గత వారం వచ్చిన ఆకస్మిక వరదల్లో 315 మంది మరణించారు. మరో 1600 మంది గాయపడ్డారు.

## నాన్నకు ఇష్టమైన జిలేబీలు.. ప్రియాంక చేసిన కేకులు.. రాహుల్ మధుర జ్ఞాపకాలు!

**న్యూఢిల్లీ, మే 18:**రాయ్‌బరేలీ నుంచి పోటీకి దిగిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆ ప్రాంతంతో అనుబంధాన్ని, చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈప్రాంతంతో తమ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. రాహుల్‌కు సంబంధించిన వీడియోను ప్రియాంక గాంధీ 'ఎక్స్'లో షేర్‌చేశారు. 'దేశం సాధించిన పురోగతిలో రాయ్‌బరేలీది కీలకపాత్ర. స్వాతంత్ర్య పోరాటంలో దేశానికి మార్గనిర్దేశం చేసింది ఈ ప్రాంతమే. దేశానికి మరోసారి పురోగతి, అభివృద్ధి పథాన్ని చూపాల్సిన సమయం ఆసన్నమైంద్ని అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తన కుటుంబాన్ని ఎలా గౌరవిస్తానో.. అదే విధంగా దేశ కుటుంబ సభ్యులతో సత్సంబంధాలు కొనసాగిస్తానని రాహుల్ హామీ ఇచ్చారు. రాయ్‌బరేలీ వెళ్లినప్పుడల్లా నేను, ప్రియాంక మా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటాం. నాన్నమ్మ జ్ఞాపకాలు, నాన్నకు ఇష్టమైన జిలేబీలు, ప్రియాంక చేసిన కేకులు, ఇలా ఎన్నో మధురమైన క్షణాలు కళ్లముందు కనిపిస్తుంటాయి ఇవన్నీ నిన్నే జరిగినట్లుగా అనిపిస్తుంది. చిన్నప్పటి నుంచి రాజకీయాలతో అనుబంధం ఉంది. కానీ, మా మధ్య రాజకీయాలకు ఎప్పుడూ చోటివ్వలేద్ను అని బాల్యాన్ని గుర్తు చేసుకున్న రాహుల్ భావోద్వేగానికి గురయ్యారు.


## పోలీస్‌స్టేషన్‌లో దంపతుల ఆత్మహత్య

### స్టేషన్‌ను దగ్ధంచేసిన గ్రామస్తులు

**అరారియా(బీహార్), మే 18:** పోలీస్ స్టేషన్‌లో దంపతులు ఆత్మహత్య చేసుకోవడంతో ఆగ్రహించిన వారి బంధువులు స్థానికులు పోలీస్ స్టేషన్‌పై దాడిచేసి తగులబెట్టారు. ఈ ఘటన బీహార్‌లోని అరారియాజిల్లాలోని తారబారి గ్రామంలోజరిగింది. ఆగ్రామానికి చెందిన ఒక వ్యక్తి భార్య గత ఏడాది మరణించింది. దీనితో ఆమె సోదరిని రెండురోజులక్రితం ఆతడు వివాహంచేసుకున్నాడు. అయితే పెళ్లికుమార్తె వయసు 14ఏళ్లు. ఆ క్రమంలో మైనర్‌ను వివాహం చేసుకున్నాడనే సమాచారం పోలీసులకు అందింది. దాంతో ఆ దంపతులను పోలీసు స్టేషన్‌కు పిలిపించారు. ఆక్రమంలోనే వారు పోలీస్ స్టేషన్‌లో కస్టడీలో ఉండగానే ఆత్మహత్య చేసుకున్నారు. ఈ దంపతుల ఆత్మహత్య వార్త ఆప్రాంతంలో దావానలంలా వ్యాపించడంతో వారి బంధువులు, గ్రామస్తుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. వారంతాపోలీస్‌స్టేషన్‌పై దాడిచేసి సామగ్రిని ధ్వంసంచేసారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు నిప్పుపెట్టారు. పోలీసుల నిర్లక్ష్యం వల్లే ఆ దంపతులు ఆత్మహత్యచేసుకున్నారని వారు ఆరోపిస్తున్నారు.

## పదేళ్లలో 31 వేల కి.మీ. రైల్వే మార్గం నిర్మాణం

### రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్



**న్యూఢిల్లీ, మే 18:** ముంబయిలో జరిగిన వికసిత్ భారత్ కార్యక్రమంలో కేంద్రమంత్రి అశ్వినీవైష్ణవ్ పాల్గొన్నారు. గత పదేళ్లలో దేశంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. ప్రధాని మోడీ హయాంలో భారతీయ రైల్వేల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. ఈమేరకు పలువివరాలను వెల్లడించారు. భారత రైల్వేలు భారీ స్థాయిలో నెట్‌వర్క్‌లను ఎలా కలిపాయి. ఏవిధంగా ఆధునీకరించాయో తెలిపారు. ఆయన మాట్లాడుతూ 'ప్రస్తుతం దేశంలో రోజుకు 4 కి.మీ. రైలు ట్రాక్ నిర్మిస్తున్నాం. గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 5,300 కి.మీ. రైళ్ల నెట్‌వర్క్‌ను నిర్మించాము. ఇది స్విట్జర్లాండ్‌లోని మొత్తం రైళ్ల నెట్‌వర్క్‌కు సమానం. పదియేళ్లుగా 31,000 కి.మీ. ట్రాక్‌ను ఏర్పాటు చేశాం. ఇప్పుడు ఈ రైల్వేలైను జర్మనీలో మొత్తంలో ఉన్న పూర్తి నెట్‌వర్క్‌కు సమానం' అని ఆయన వివరించారు.

గత 60 యేళ్ల కాంగ్రెస్ పాలనలో 20,000 కిలోమీటర్ల మార్గాలను మాత్రమే నిర్మించిందని కాగా పదేళ్ల పాలనలో కేంద్రం 44,000 కిలోమీటర్ల రైల్వే నెట్‌వర్క్‌లకు విద్యుత్ సదుపాయాలు కల్పించిందని తెలిపారు. నేడు మనం రైల్వేల్లో 100శాతం విద్యుదీకరణ దిశగా పయనిస్తున్నామన్నారు. 'దేశంలో అతిపెద్ద ప్రజారవాణా సంస్థ రైల్వేలు గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి చెందకుండా మిగిలిపోయాయి. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో రైల్వే అభివృద్ధి మొదలయ్యింది.' అని ఆయన చెప్పారు. మోడీ ప్రభుత్వ హయాంలో రైల్వే స్టేషన్ల పునరుద్ధరణ, ఆధునిక రైళ్ల తయారీ గురించి వివరించారు.

దేశవ్యాప్తంగా 300 కంటే ఎక్కువ రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి జరిగిందన్నారు. కేవలం మహారాష్ట్రలోనే 120 స్టేషన్లు ఉన్నాయని, శివాజీ మహారాజ్ రైల్వే స్టేషన్ అత్యాధునిక సౌకర్యాలున్న స్టేషన్‌కు ఉదాహరణ అని పేర్కొన్నారు. వందే భారత్, బుల్లెట్ ట్రైన్స్ దేశంలోని రైల్వేలలో వస్తున్న అత్యాధునిక మార్పులను సూచిస్తున్నాయన్నారు.

'టెలికాం సేవల్లో భారతదేశం గ్లోబల్‌హబ్‌గా ఆవిర్భవించనున్నది. రాబోయేతరాలు మార్పును చూస్తాయి. గత ప్రభుత్వ హయాంలో దేశంలో మొబైల్ తయారీ అనేదే లేదని, నేడు భారత్ మొబైల్‌తయారీ, ఎగుమతిలో ప్రపంచ కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని ఆయన అన్నారు. ఆపిల్ సంస్థ ఏప్రిల్‌లో 8,500 కోట్ల విలువైన ఫోన్‌లను ఎగుమతి చేసిందని, ఇకపై మరింతగా అభివృద్ధి చెందుతుందని' వెల్లడించారు.

## కొత్త ఎంపిలకు పార్లమెంటులో స్వాగతానికి ఏర్పాట్లు



**న్యూఢిల్లీ, మే 18:**లోక్‌సభ ఎన్నికలు దశలవారీగా పూర్తవుతున్న నేపథ్యంలో నూతన ఎంపిలకు స్వాగతం పలికేందుకు కావాల్సిన ఏర్పాట్లపై అధికార యంత్రాంగం దృష్టి కేంద్రీకరించింది. లోక్‌సభ ఎన్నికల దశల వారీగా పూర్తవుతున్న నేపథ్యంలో నూతన ఎంపీలకు స్వాగతం పలికేందుకుకావాల్సిన ఏర్పాట్లపై అధికార యంత్రాంగం దృష్టి కేంద్రీకరించింది. నూతన పార్లమెంటు భవనం వెలుపల పునరాభివృద్ధి పనులు కొనసాగుతుండడంతో అనుబంధ భవనంలో సభ్యులకు ఘనస్వాగతం లభించే అవకాశం ఉంది. అధికార వేడుకలకు వీలుగా నూతన పచ్చిక బయళ్లను తీర్చిదిద్దడం, విగ్రహాలను వేరేచోటికి తరలించడం, ఎంపీలు తమ వాహనాలు దిగి బ్యాటరీ వాహనాల్లోకి మారే ప్రదేశాలను కేటాయించడంవంటివి ప్రస్తుతం కొనసాగుతున్నాయి. దీంతో మునుపటి మాదిరిగా వర్తులాకార భవనంలో కాకుండా అనుబంధ భవనంలో ఎంపిలను స్వాగతించనున్నారు. ఢిల్లీలోని రాష్ట్ర ప్రభుత్వాల అతిథి గృహాల్లో 'వెస్టర్న్ కోర్ట్ హాస్టల్ కాంప్లెక్స్'లో లోక్‌సభ నూతన సభ్యులకు తాత్కాలిక వసతి కల్పిస్తారు. మాజీ సభ్యులు తమ అధికారిక నివాసాలు ఖాళీ చేసేందుకు కొంత గడువు ఉంటుంది. వాటికి అవసరమైన మరమ్మత్తులతో ఆ తర్వాత మెరుగులు దిద్ది, కొత్తవారికి కేటాయిస్తారు. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరగనుండడంతో ఆ రోజు సాయంత్రం నుంచే నూతన సభ్యులు ఢిల్లీకి చేరుకుంటారని భావిస్తూ లోక్‌సభ సచివాలయం తగిన ఏర్పాట్లు చేస్తోంది. పార్లమెంట్ భవనం ప్రవేశానికి, వివిధ సదుపాయాలు పొందడానికి అవసరమైన స్మార్ట్ కార్డుల కోసం నూతన సభ్యులు వేర్వేరే దరఖాస్తులు నింపాల్సి ఉంటుంది. వాటిని స్వీకరించి, వారిని ఫొటో తీసేందుకు బాంకెట్‌హాల్లో, ఇతరగదుల్లో ప్రత్యేక బూత్‌లు ఏర్పాటు చేస్తున్నారు. ఢిల్లీ విమానాశ్రయం, వివిధ రైల్వేస్టేషన్లలో ఆహ్వాన కేంద్రాలు ఉంటాయి. కొత్త సభ్యులను అక్కడినుంచి పార్లమెంటు భవనానికి తీసుకువెళ్తారు. వారికి కొత్త ఫోన్ కనెక్షన్లు, వాహనాలు, ఫాస్టాగ్ స్టిక్కర్లు, నూతన బ్యాంకుఖాతాలు, పాస్‌పోర్టులు, అధికారిక, ఈ మెయిల్ ఖాతాలు, కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం సభ్యత్వం వంటివి ఇచ్చేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

## స్వాతీ మలీవాల్ ఘటనలో కేజ్రీవాల్ సహాయకుడు విభవ్ అరెస్ట్!

**న్యూఢిల్లీ, మే 18:** స్వాతి మాలీవాల్ దాడికేసులో కీలక పరిణామం చోటు! చేసుకుంది. ఇందులో ప్రధాన నిందితుడు భిభవ్‌కుమార్ ఢిల్లీ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నివాసంలో తనపై దాడి జరిగిందంటూ ఆ పార్టీ ఎంపీ స్వాతీ మాలావాల్ చేసిన ఆరోపణలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, సీఎం వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్‌ను నిందితుడిగా పేర్కొన్న సంగతి తెలిసిందే. తాజాగా అతడిని అరెస్టుచేశారు.

ఈ మధ్యాహ్నం కేజ్రీవాల్ నివాసానికి వెళ్లిన ఢిల్లీ పోలీసుల బృందం.. భిభవ్‌ను అదుపులోకి తీసుకుని విచారణనిమిత్తం పోలీసు స్టేషన్‌ను తరలించింది. అనంతరం అరెస్టు చేసిన పోలీసులు అధికారికంగా వెల్లడించారు. దీనిపై భిభవ్ తరఫున న్యాయవాది మీడియాతో మాట్లాడారు. తమకు పోలీసుల నుంచి ఎలాంటి సమాచారం రాలేదని అన్నారు. విచారణకు సహకరిస్తామని తాము ఈ-మెయిల్ చేసినట్లు తెలిపారు. మే 13న సిఎం నివాసంలో జరిగిన ఈఘటన గురించిఇటీవల స్వాతి పోలీసుకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా భిభవ్‌పై సంచనల ఆరోపణలు చేశారు. నెలసరి నొప్పితో బాధపడుతున్నానిచెప్పినా.. తనపై విచక్షణ రహితంగా, దాడికి పాల్పడ్డారని తెలిపారు. దీంతో తాను తీవ్రంగా గాయపడ్డానని, నడవడం కూడా కష్టంగా ఉందనిఅన్నారు. అయితే, ఈ ఆరోపణలను భిభవ్ ఖండించారు. ముందస్తు అనుమతి లేకుండా స్వాతి సీఎం నివాసంలోకి దూసుకొచ్చారని, అడ్డుకున్న తనతో అమర్యాదగా ప్రవర్తించారని ఆరోపించారు. భిభవ్‌కూడా ఆమెపై పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఈపరిణామం వేళ సిఎం నివాసం నుంచి స్వాతి బయటకు పంపిస్తున్న వీడియోను ఆమ్‌ఆద్మీపార్టీ నేడువిడుదల చేసింది.

**కేజ్రీవాల్ నివాసంలో మాలీవాల్‌ను బయటకు పంపిన వీడియో..**

స్వాతిమాలీవాల్ ఆరోపించిన రోజునాటి దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఆప్‌నేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ నివాసంలో తనపై దాడి జరిగిందంటూ ఆ పార్టీ ఎంపీ స్వాతీ మాలీవాల్ ఆరోపణ నేపథ్యంలో మరికొన్ని దృశ్యాలు వెలుగులోకివచ్చాయి. సిఎం నివాసం నుంచి పోలీసులు, భద్రతా సిబ్బంది ఆమెను బయటకు పంపిస్తున్నట్లు వాటిలో కనిపిస్తోంది. బయటకు తీసుకువెళ్తున్న సిబ్బందిని ఆమె వదిలించుకునే ప్రయత్నం చేశారు. నిజాలు వెలుగులోకి వచ్చాయంటూ .. ఘటనరోజు ఆమె కోర్టు ముందు వాంగ్మూలం ఇవ్వడానికి వెళ్లిన రోజు దృశ్యాలు వీడియోను ఆప్ షేర్ చేసింది. నిన్న కూడా కేజ్రీవాల్ ఇంటినుండి ఒక క్లిప్ బయటకు వచ్చింది. అందులో ఆమె భద్రతా సిబ్బందితో వాదించడం కనిపించింది. ఈ వీడియో వెలుగులోకి రాగా హిట్‌మ్యాన్ అంటూ మాలీవాల్‌ఎక్స్‌వేదికగా తీవ్రంగా స్పందించారు. ఈ నేరం నుంచి తనను తాను రక్షించుకోవచ్చని భావిస్తున్నారని విమర్శించరు. అయితే ఆమె చెప్పిన హిట్‌మ్యాన్ ఎవరో తెలియాల్సి ఉంది. తనపై సీఎం సహాయకుడు భిభవ్ కుమార్ దాడి చేశారంటూ స్వాతి ఆరోపించిన సంగతి తెలిసిందే. ఆయనకూడా మాలీవాల్‌పై పోలీసులకు ఫిర్యాదుచేశారు. అయితే ఆమె ఆమె ఆరోపణల వెనుక బిజెపి కుట్రఉందని విమర్శించారు. ఈ వ్యవహారంలో స్వాతి పావు మాత్రమేనన్నారు. అపాయిమెంట్ లేకుండా ముఖ్యమంత్రి ఇంటికి స్వాతి చేరుకున్నారని, కేజ్రీవాల్‌పై ఆరోపణలు చేయడమే ఆమె ఉద్దేశమని ఆప్ సీనియర్‌నేత అతిశీ పేర్కొన్న సంగతి తెలిసిందే.

## హర్యానాలో బస్సు దగ్ధం..పదిమంది మృతి

**ఛండీఘడ్, మే 18:** హర్యానాలో ఘోరప్రమాదం చోటుచేసుకుంది. నూహ్ ప్రాంతం వద్ద కుండ్లీ మనేసర్ పల్వాల్‌ఎక్స్‌ప్రెస్‌వేపై ఓబస్సుకు మంటలు అంటుకున్నాయి. ప్రమాదం సమయంలో బస్సులో 64మంది ఉన్నారు. వారంతా బృందావనంలో శ్రీకృష్ణుడిని దర్శించుకుని తిరిగి వస్తున్నారు. ఇంతలో ప్రమాదం జరిగి 8నుంచి 10 మందివరకూ చనిపోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. క్షతగాత్రులను నూహ్‌మెడికల్‌కళాశాల ఆసుపత్రికి తరలించారు. బస్సులో మంటలు చెలరేగడంతో ప్రమాదం జరిగింది. గాయపడ్డ వారిలో వృద్ధులు మహిళలు పిల్లలున్నారు. ప్రమాద స్థలం బీతావహంగా మారిందని నుహ్ ఎమ్మెల్యే ఆఫ్తాబ్ అహ్మద్ తెలిపారు. బస్సుకు మంటలు ఎలా అంటుకున్నాయో తెలియదు. బస్సులో మొత్తం 64 మంది ఉన్నామని పదిమందివరకూ చనిపోయారని, అనేకమంది గాయపడ్డారని బాధితులు తెలిపారు. ప్రమాదంజరిగిన తర్వాత బస్సు డ్రైవర్ ఘటనాస్థలంనుంచి పారిపోయాడని బాధితులు ఫిర్యాదులుచేసారు.

## తైవాన్ పార్లమెంట్‌లో ఎంపిల కొట్లాట!



**తైపీ, మే 18:** పార్లమెంట్‌లో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య పరస్పర విమర్శలు.. ప్రభుత్వ తీరును నిరసిస్తూ విపక్షాల ఆందోళనలు తరచూ చూస్తునే ఉంటాం. ఇక సభ్యుల మధ్య వాగ్వాదం కూడా సరేసరి. అయితే అదంతా మర్యాదపూర్వకంగా ఉండాలి. అంతేగానీ, చట్టసభల హుందాను పెంచాల్సిన ప్రజాప్రతినిధులే విచక్షణ మరిచి ప్రవర్తిస్తే..! తైవాన్ పార్లమెంట్‌లో అలాంటి ఘటనే చోటుచేసుకుంది. ఓ బిల్లుపై చర్చ సందర్భంగా ఎంపిలు పరస్పర దాడికి దిగారు. ఎత్తిపడేసి.. చొక్కాలు పట్టుకుని కొట్టుకున్నారు. పార్లమెంట్‌లో సంస్కరణలకు సంబంధించి శుక్రవారం సభలో ఓ బిల్లును ప్రతిపాదించారు. ఈ సందర్భంగా విపక్షాలు కొన్ని డిమాండ్లు చేశాయి. ప్రభుత్వ నిర్ణయాలను సమీక్షించేందుకు ఎంపిలకు మరింత ఎక్కువ అధికారాలు ఉండాలని పట్టుబట్టాయి. పార్లమెంటులో తప్పుడు ప్రకటనలు ఇచ్చే సభ్యులపై నేరాభియోగాలు మోపేలా బిల్లులో ప్రతిపాదనలు చేయడాన్ని వ్యతిరేకించాయి. ఈ బిల్లు ఓటింగ్‌కు రావడానికి ముందే ప్రజాప్రతినిధుల ఛాంబర్‌లో సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది.

ఆ తర్వాత పార్లమెంట్‌లో దీనిపై చర్చ జరుపుతుండగా సభ్యులు మరోసారి గొడవకు దిగారు. అది కాస్త తీవ్రమై ఎంపిలు ఒకరినొకరు తోసుకున్నారు. కొందరు టేబుళ్ల పైనుంచి దూకి స్పీకర్ సీటు వద్ద వెళ్లి చొక్కాలు పట్టుకుని కొట్టుకున్నారు. మరికొందరు తోటి సభ్యులను ఎత్తిపడేసి ముష్టిఘాతాలకు పాల్పడ్డారు. ఈ బిల్లు ఆమోదం పొందకుండా ఉండాలని ఓ సభ్యుడు దస్త్రాలను దొంగలించి సభ నుంచి బయటకు పరిగెత్తారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు తైవాన్ మీడియాలో ప్రసారమయ్యాయి. ప్రస్తుతం ఈ విడియోలు వైరల్‌గా మారాయి.

మరికొద్ది రోజుల్లో తైవాన్‌లో నూతన అధ్యక్షుడి ప్రమాణస్వీకార కార్యక్రమం జరగనున్న వేళ ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. ఈ యేడాది జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీకి చెందిన లాయ్‌చింగ్‌తే అధ్యక్షుడిగా ఎన్నికైన సంగతి తెలిసిందే. సోమవారం (మే 20) ఆయన పదవీబాధ్యతలు చేపట్టనున్నారు.

19-5p-6exHMNWJQE.qxd:19-5p-6exHMNWJQE.qxd 1/1/02 6:25 AM Page 1





పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉన్నత స్థానాలు సాధించిన విద్యార్థులకు గ్రేడ్-1 గ్రంథాలయంలో జ్ఞాపికలు బహూకరిస్తున్న ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు

## విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివితే ఉన్నత స్థానాలకు: ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు

**జగ్గయ్యపేట, మే 18,ప్రభాతవార్త :** మంచి భవిష్యత్తును సాధించుకునేందుకు పదవ తరగతి అనంతరం విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా క్రమశిక్షణతో చదవటం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదుగుతారని ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని గ్రేడ్-1 గ్రంథాలయంలో శనివారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు మండలాల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉన్నత స్థానాలు సాధించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన వారికి జ్ఞాపికలు బహూకరించారు. యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎం కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో లక్ష్మణరావు ప్రసంగిస్తూ పదవ తరగతి పూర్తయిన తర్వాత అభిరుచికి తగిన రీతిలో ఎలాంటి కోర్సులో చేరాలి, మంచి ఉద్యోగాలు సాధించాలంటే అవకాశాలను ఎలా దక్కించుకోవాలి అనే విషయాలపై ప్రసంగించి అవగాహన కలిగించారు. కార్యక్రమంలో వత్సవాయి ఎంఇఓ ఎల్ నాగరాజు, గ్రంథాలయాధికారిణి ఆలేటి ప్రభ, యుటిఎఫ్ నాయకులు ఎం కృష్ణయ్య, జె సుధానంద్, షేక్ హుస్సేన్, జి పల్లవి, జి ముక్తేశ్వరరావు, అల్లిక నరసింహారావు, జి ప్రవీణ్, మణిమాల రమణ, వి సుందరరావు, ఎస్ విద్యాసాగర్, దోసపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కాగా గ్రంథాలయ వేసవి శిక్షణా తరగతులను రెండవ రోజు శనివారం గ్రంథాలయాధికారిణి ఆలేటి ప్రభ ఆధ్వర్యంలో పుస్తక పఠనం, కథల పుస్తకాలు, మహానుభావుల జీవిత చరిత్రలు విద్యార్థులతో చదివించారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయులు వినోద్‌బాబు ఇంగ్లీష్ గ్రామర్, స్పోకెన్ ఇంగ్లీష్‌లపై శిక్షణ ఇచ్చారు. జనరల్ నాలెడ్జి ప్రశ్నలను రేణుక విద్యార్థులతో వల్లెవేయించారు. ఎంఎల్‌సి లక్ష్మణరావు గ్రూపు-2కు సంబంధించిన ఆంధ్రుల సామాజిక సాంస్కృతిక చరిత్రకు సంబంధించి పది పుస్తకాలను గ్రంథాలయానికి బహూకరించినట్లు ఆలేటి ప్రభ కృతజ్ఞతలు తెలిపారు.

# హైదరాబాద్‌లో మరో ప్రీలాంచ్ మోసం..

## తక్కువ ధరకు ప్లాట్ల పేరిట అమాయకులకు రూ.100 కోట్ల టోకరా

### భారతీ బిల్డర్స్ ఛైర్మన్, ఎండి, సిఇఒ అరెస్టు



నాగరాజు,



నరసింహారావు,



శివరామకృష్ణ

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో ప్రీలాంచ్ మోసాలు ఆగడం లేదు. ఇప్పటికే అనేకచోట్ల ఈ తరహా గోల్‌మాల్ వ్యవహారాలు వెలుగుచూసిన తరుణంలో వీటి విషయంలో జాగ్రత్తగా వుండాలని పోలీసులు పదే పదే హెచ్చరిస్తున్నా అమాయకులు మళ్లీ మళ్లీ నిండా మునుగుతూనే వున్నారు. ఇలాంటి ఘటనే శివార్లలోని కొంపల్లిలో జరిగింది. భారతి బిల్డర్స్ అనే సంస్థ తనకున్న 6.23 గుంటల స్థలంలో అపార్ట్‌మెంట్లు కట్టాలని నిర్ణయించి ప్రీలాంచ్ పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించి 350 మందికి పైగా అమాయకులను ముంచేసి వంద కోట్ల రూపాయలను వసూలు చేసి బిచాణా ఎత్తేసింది. దీనిపై బాధితులు సైబరాబాద్ ఆర్థిక నేరాల వి భాగానికి ఫిర్యాదు చేయడంతో ముగ్గురు నేరగాళ్లు కటకటాల పాలయ్యారు. దీనికి సంబంధించిన వివరాలను సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం డిసిపి కె.ప్రసాద్ శని వారం మీడియాకు వెల్లడించారు.

హైదరాబాద్‌కు చెందిన దూపాటి నాగరాజు, మల్పూరి శివరామ కృష్ణలు 2021లో భారతి బిల్డర్స్ పేరిట రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రారంభించారు. ఈ క్రమంలో ఈ కంపెనీకి నాగరాజు ఛైర్మన్‌గానూ శివరామకృష్ణ ఎండిగానూ వున్నారు. వీరికి సహాయకుడుగా తొడ్డకుల నరసింహా రావు అలియాస్ పొన్నారి కంపెనీ సిఈఓగా వున్నాడు. ఈ కంపెనీకి కొంపల్లిలో 6.23 గుంటల స్థలం వుంది. ఈ స్థలంలో భారీ అపార్ట్‌మెంట్లు కట్టాలని ముగ్గురు పథకం పన్నారు. అనంతరం 2021లోనే మాదాపూర్‌లో భారతి బిల్డర్స్ పేరిట ఓ కార్యాలయం ప్రారంభించి కొంపల్లిలో భారతి లేక్ వ్యూ అపార్ట్‌మెంట్స్ పేరిట బహుళ అంతస్తుల భవనం నిర్మిస్తున్నామని మీడియాలో ప్రకటనలు ఇచ్చి భారీగా ప్రచారం చేశారు. ఈ ప్రచారాన్ని నమ్మిన 350 మంది వరకు అమాయకులు 40 లక్షల రూపాయల ను ంచి 60 లక్షల రూపాయల వరకు సదరు కంపెనీకి చెల్లించారు. అయితే మధ్యన రెండేళ్ల పాటు కరోనా రావడంతో వ్యాపారం కొంత మందగించి ఆ తరువాత మళ్లీ పుంజుకుంది. తమకు ముందుగానే మొత్తం డబ్బులు చెల్లించే వారికి రాయితీ ఇస్తామని సదరు కంపెనీ ప్రకటించింది. చదరపు అడుగు స్థలం 3500 రూపాయలకే ఇ స్తామని, ఇందులో కూడా ముందుగా వచ్చే వారికి, మొత్తం సొమ్ము చెల్లించే వారికి రాయితీ ఇస్తామని ప్రకటించారు. నిబంధనల మేరకు 2023 డిసెంబర్ నాటికే భారతీ లేక్ వ్యూ అపార్ట్‌మెంట్స్ పూర్తి కావాల్సి వుండగా ఇప్పటి వరకు ఎలాంటి పనులు మొదలు పెట్టలేదు. దీంతో బాధితులు మాదాపూర్‌లోని కంపెనీ వద్దకు వచ్చి వాకబు చేయగా అక్కడి ఉద్యోగులు పత్తా లేకుండా పోగా ఛైర్మన్, ఎండి, సిఈఓ కనిపించకుండా పోయారు. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా ఈ తరహా గోల్‌మాల్ కేసులను విచారించేందుకు సైబరాబాద్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన ఆర్థిక నేరాల విభాగం ఈ కేసును దర్యాప్తు చేబట్టగా సంచలన విషయాలు వెలుగు చూశాయి. భారతి బిల్డర్స్‌కు కొంపల్లిలో గల 6.23 గుంటల స్థలాన్ని ఆ కంపెనీ ఎండి నాగరాజు, ఎండి శివరామకృష్ణలు మరో బడా బిల్డర్ ఆహుజాకు వంద కోట్ల రూపాయలకు అమ్మేశారు. ఇదే సమయంలో కేవలం 20 నుంచి 25 ఫ్లాట్లు మాత్రమే నిర్మించే వీలున్న ఈ స్థలంలో 350 మంది వద్ద నుంచి 100 కోట్ల రూపాయ ల వరకు వసూలు చేయడంతో పాటు మూడేళ్ల నుంచి ఎలాంటి పనులు మొదలు పెట్టలేదు. దీంతో భారతి బిల్డర్స్ అధినేత నాగరాజు, ఎండి శివరామకృష్ణ, సిఈఓ పొన్నారిలపై చీటింగ్‌తో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేసి ముగ్గురిని శనివారం నాడు అరెస్టు చేశారు. ముగ్గురుని రిమాండుకు తరలించారు.

కాగా ఈ తరహా ప్రీలాంచ్‌ల విషయంలో ప్రజలు అప్రమత్తంగా వుండాలని డిసిపి ప్రసాద్ కోరారు. కాగా ఈ కేసులో బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు. బాధితుల నుంచి మోసగాళ్లు కాజేసిన సొమ్ము ఎక్కడ దాచారనే దానిపై విచారించి వాటిని వెనక్కు రప్పించేందుకు చర్యలు తీసుకుంటామని డిసిపి తెలిపారు.



దుర్గమ్మ ఆలయంలో క్యూలైన్ల తీరు పరిశీలిస్తున్న ఇఓ కెఎస్ రామారావు

## 24,25 తేదీల్లో ప్రవచనామృతం: ఇఓ కెఎస్ రామారావు

**ఇంద్రకీలాద్రి, మే 15, ప్రభాతవార్త :** ఈనెల 24, 25 తేదీల్లో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనామృతాన్ని భక్తులు ఆస్వాదించాలనిన ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. విజయవాడ లోని క్షేత్రయ్య కళాక్షేత్రంలో శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వారి వైభవం అంశంపై ఆధ్యాత్మిక ప్రసంగం వుంటుందన్నారు. సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు ప్రవచనామృతం కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఈఓ బుధవారం శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం అధికారులు సిబ్బందితోసమావేశమయ్యి ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షించారు. భక్తులకు కావాల్సిన సదుపా యాలను కల్పించాలని ఆదేశించారు. భక్తులందరూ ఈకార్యక్రమంలో పాల్గొని దుర్గమ ఆశీస్సులందుకోవాలన్నారు.

**దుర్గమ్మ ఆలయంలో భక్తులరద్దీ:** దుర్గమ్మను ఆదివారం సందర్భంగా దర్శించుకోడానికి భక్తులు పెద్దఎత్తున వచ్చారు. వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా త్వరితంగా దర్శనమయ్యేలా ఇఓ కెఎస్ రామారావు చర్యలు తీసుకున్నారు.

**ఆధ్యాత్మిక శోభలద్దిన నృత్యనీరాజనం:** దుర్గమ్మను ఆరాధిస్తూ నిత్యం జరిగే నృత్యనీరాజనంలో భాగంగా మధుర కూచిపూడి డాన్స్ ఇన్స్టిట్యూట్‌కు చెందిన బి శైలజ నేతృత్వంలో కళాకారులు శనివారం అందించిన నృత్యరీతులు ఆధ్యాత్మిక శోభలద్దాయి.

గణేష పంచరత్నం, దేవదేవం భజే, ఈశా గణేశా, విన్నపాలు, జతిస్వరం, ముద్దుగారే యశోద, కొండలలో నెలకొన్న, గరుడ గమన, హిమగిరి తనయే, సుమరస వందిత, అలరులు కురియగ, వచ్చెను అలమేలు మంగ, అయిగిరి నందిని అంటూ సాగిన కీర్తనలకను గుణంగా దుర్గమ్మకు నృత్యనీరాజనమందించిన కళాకారుల ప్రతిభకు భక్తులు ఆసాంతం భక్తితన్మయత్వంలో మునిగిపోయారు.

# దేశంలో మోడీ వేవ్ కనిపిస్తోంది

## బిఆర్‌ఎస్ కరీంనగర్ ఎంపి అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ సంచలన వ్యాఖ్యలు



శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న బిఆర్‌ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 18:** పార్లమెంట్ ఎన్నికల పలితాల వేళ బిఆర్‌ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ షాకింగ్ కామెంట్స్ చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా బిజెపికి 272 సీట్లు రాకపోతే బిజెపి అగ్రనేతలే మోడీని ప్రధానమంత్రి పదవి చేపట్టకుండా చేస్తారని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నిన్న ఉత్తర ప్రదేశ్‌లో చేసిన ప్రసంగం చూస్తే మోడీలో ఉన్న ఫ్రస్టేషన్ కనిపిస్తోందని విమర్శించారు. రామం మందిరం కూల్చే దమ్ము ఎవరికైనా ఉంటుందా? అని మాట్లాడుతున్నారు. అంటే ఓడిపోతున్నారు అని తెలిసే మళ్లీ విద్వేశాలు రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. మరోవైపు దేశంలో మోడీ వేవ్ కనిపిస్తోందని.... ఆ ప్రభావం తెలంగాణలో కూడా ఉన్నదని కీలక వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఓటింగ్ బిజెపికి షిఫ్ట్ అయింది. కావాలంటే కరీంనగర్ వచ్చి అడగండి అని సూచించారు. 2019లో పొన్నం ప్రభాకర్‌కు డిపాజిట్ రాలేదు. ఈసారి వెలిశాల రాజేందర్‌రావుకు కూడా డిపాజిట్ పోతుందని అన్నారు. కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులే బీజెపికి ఓటు వేయాలని చెప్పారు. నా దగ్గర ఆధారాలు కూడా ఉన్నాయని వినోద్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ సమావేశంలోనైనా మంచి నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు. రైతుబంధు పథకం గురించి సమావేశంలో చర్చించాలని డిమాండ్ చేశారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన రైతుబంధు పథకాన్ని ప్రధానితో సహా చాలా మంది స్వాగతించాలని తెలిపారు. పిఎం కిసాన్ పథకానికి స్ఫూర్తి ఇదే అని పేర్కొన్నారు. రోహిణి కార్తె సమయంలో రైతులు పెట్టుబడి కోసం తిరుగుతారని తెలిపారు. కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పంట కోతల తర్వాత రైతుబంధు ఇచ్చిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తామన్న రైతు భరోసా ఇప్పటి వరకు అమలు కాలేదని విమర్శించారు. రైతు భరోసా అమలు చేసి ఎకరాకు రూ.15వేలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వరి పండించిన రైతులకు రూ.500 బోనస్ ఇప్పటి వరకు అందించ లేదని చెప్పారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్‌కు సిపిఎం మద్దతు

### బిజెపిని ఓడించండి : తమ్మినేని పిలుపు

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త :** త్వరలో జరుగబోతున్న నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి చెందిన శాసమండలి ఎన్నికలలో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని సిపిఐ(ఎం) నిర్ణయించిందని రాష్ట్రకార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలో లౌకికశక్తులు బలపడటానికి ఇండియా బ్లాక్‌కు ప్రస్తుతం కొనసాగుతున్నామని అందులో భాగంగా ప్రస్తుతం దేశంలో జరుగుతన్న సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్‌కు తెలంగాణలో మద్దతు ఇచ్చామమని ఆయన వివరించారు.

## యాదాద్రి థర్మల్ ప్లాంట్ పనుల జాప్యం ఫలితం..

## బిహెచ్‌ఇఎల్‌కు టిఎస్‌జెన్కో రూ.460 కోట్లు జరిమానా

### ఫైన్ పేరుతో అదనపు వసూళ్లు సరికాదన్న నిర్మాణ సంస్థ

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త :** యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణపు పనుల్లో ఒప్పందాల గడువు దాటినా వాటిని పూర్తి చేయకుండా జాప్యం చేస్తున్నందున వాటి కాంట్రాక్టు సంస్థ, కేంద్ర ప్రభుత్వ రంగంలోని భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (బిహెచ్‌ఇఎల్‌కు 460 కోట్ల రూపాయల మేర జరిమానా విధిస్తూ తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ జెన్‌కో నోటీసు జారీ చేసింది. ఇందులో యాదాద్రి థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం పనుల్లో జాప్యానికి 344 కోట్ల రూపాయలు, భద్రాద్రి థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నిర్మాణంలో చేసిన ఆలస్యానికి మరో 116 కోట్ల రూపాయలు జరిమానా కట్టాలని స్పష్టం చేసింది. కాంట్రాక్టు ఒప్పందాల సమయం లోపు వాటి నిర్మాణం పనులు పూర్తి చేయకుండా కాలయాపన చేస్తున్నందున దీనిన విధించింది. బిహెచ్‌ఇఎల్‌కు చెల్లించాల్సిన బిల్లుల నుండి ఈ జరిమానా సొమ్మును నిలిపివేసింది. దీనిపై స్పందించిన బిహెచ్‌ఇఎల్ జన్కో సంస్థ బిల్లుల చెల్లింపులు నిలిపివేయడం తగదని, యాదాద్రి ప్లాంట్లు పనుల్లో జాప్యం వల్ల ఇప్పటికే తమ సంస్థకు నష్టం వస్తోందని జరిమానా పేరుతో అదనంగా వసూలు తగదని తాజాగా టిజి జెన్కోకు లేఖ రాసినట్లు తెలియవచ్చింది. ఇదే సమయంలో ప్లాంటు నిర్మాణగడువును 2025 మార్చి 31 వరకూ పొడిగించాలని అందులో పేర్కొంది.

## డెడ్‌లైన్ హాలీవుడ్ మ్యాగజైన్‌లో దీపికా పదుకొనె స్టోరీ!



**ముంబయి, మే 18:** బాలీవుడ్‌నటి దీపికా పదుకొణె హిందీ సినిమాను విశ్వవ్యాప్తం చేసారు. మొట్ట మొదటిసారిగా ఒక బాలివుడ్‌నటి ప్రముఖ హాలివుడ్ మ్యాగజైన్ జాబితాలో చోటు సాధించింది. ఇంటర్నేషనల్ డిస్రప్టర్స్ 2024 పేరిట డెడ్‌లైన్ హాలివుడ్ మ్యాగజైన్ రూపొందించిన జాబితాలో దీపికా పదుకొణే నిలిచింది. ఇండియన్ స్టార్‌పవర్‌ను విశ్వవ్యాప్తం చేసింది. దీపికాతోపాటే ప్రపంచ వ్యాప్తంగా ఇవా లాంగోరియా, ఉమా థుర్మాన్, లీ సంగ్ జిన్ వంటి ప్రముఖులు కూడా గ్లోబల్ వినోదరంగంలో ప్రముఖులుగా ఈ మ్యాగజైన్ జాబితాను రూపొందించింది. భారత్‌నుంచి అనూహ్యరీతిలో ఎదిగినసూపర్‌స్టార్ అని ఆ మ్యాగజైన్ కథనం ప్రచురించింది. బాక్సాఫీస్‌వద్ద గడచిన రెండేళ్లుగా ఆమె నటించినచిత్రాలు బ్లాక్ బస్టర్ అయ్యాయని, భారత్‌లోను, వివిధ గ్లోబల్ వేదికలపైనా ఆమె ప్రభావం పెరిగిందని వివరించింది. మ్యాగజైన్ స్టోరీపై దీపికా స్పందిస్తూ ఏ చిత్రానికైనా విజయం అనేది ముఖ్యమని, బాక్సాఫీస్ ముఖ్యమని అవార్డులు రావడంకూడా మరింత ప్రతిష్టాకరమని అన్నారు. 2007లో ఓంశాతం ఓమ్ చిత్రంతో ఆమె బాలివుడ్‌రంగప్రవేశం చేసింది. ఆస్కార్స్, బాఫ్టాస్ వంటి అంతర్జాతీయ వేదికల్లోను పాల్గొంది. కేన్స్ ఫిలింఫెస్టివల్ జ్యూరీలో కొనసాగింది. టైమ్ మ్యాగజైన్ కవర్‌పేజీపై దీపిక ఫోటో ప్రచురించింది. ట్రిపుల్ ఎక్స్, గ్జాండర్‌కేజ్ రిటర్న్స్ అనే హాలీవుడ్ చిత్రంలోకూడా నటించింది. ఇపుడు సింగం ఎగైన్ చిత్రంలో నటిస్తోంది. రోహిత్‌శెట్టి చిత్రంలో లేడి సింగం పాత్రలో కనిపిస్తుంది. అజయ్‌దేవ్‌గన్, కరీనాకపూర్‌ఖాన్, రణ్‌వీర్‌సింగ్, అక్షయ్‌కుమార్, టైగర్‌ష్రాఫ్, అర్జున్‌కపూర్ వంటి స్టార్లతో నటించింది. ఇక టాలీవుడ్ నటుడు ప్రభాస్‌తో కలిసి కల్కి 2829ఎడి చిత్రంలోనూ నటించింది.

## రైల్వే, ఐటిలో ఉద్యోగాల పేరిట టోకరా

### టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన నేరగాడు

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త:** రైల్వేతోపాటు ఐటి శాఖలో గ్రూప్ సి తదితర విభాగాల్లో ఉద్యోగాలు ఇప్పి స్తానని నమ్మిస్తూ అమాయకులను ముంచుతున్న ఓ కేటుగాడిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్ శనివారం మీడియాకు వివరాలు వెల్లడించారు. ఎపిలోని తెనాలికి చెందిన సూర్యదేవర అనిల్‌కుమార్ (34) కొంత కాలంగా శివార్లలోని యా ప్రాల్‌లో ఉంటూ అమాయకులను రైల్వే, ఐటి శాఖలో ఉద్యోగాల పేరిట మోసం చేయసాగా డు. ఇతనిపై నంది కొట్కూరులో చీటింగ్ కేసు నమోదై విచారణలో వుంది. వాట్సాప్ గ్రూపులోని సెల్ నంబర్లను అనిల్‌కుమార్ సంపాదించి అందులో కొందరిని ఎంపిక చేసుకుని బోల్తా కొట్టిస్తూ రైల్వేలో టిటిఇ ఉద్యోగం పేరిట నమ్మిస్తూ లక్షలాది రూపాయలు దండుకుని, నకిలీ అపాయింట్ మెంట్ లెటర్లు ఇచ్చేవాడు. వీటిని నమ్మిన అనేక మంది మోసపోయారు. షేక్ హుస్సేన్ పాట్నాలో ఐటి అధికారి ఉద్యోగం కోసం పది లక్షల రూపాయలు ఇచ్చి మోస పోయాడు. అయితే అతనికి దక్షిణ మధ్య రైల్వేలో టిటిఇ ఉద్యోగం పేరిట నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్‌ను ఇచ్చిన అనిల్‌కుమార్ అనంతరం ఉడాయించాడు.

అనిల్ కుమార్ సహచరుడు నవీన్‌కుమార్ కలిసి రాజేష్ అనే నిరుద్యోగికి సాఫ్ట్‌వేర్ కంపెనీని తక్కువ ధరకు కొనిపిస్తామని నమ్మించి రూ. 85 వసూ లు చేశారు. కాగా వీరి ఆగడాలపై నిఘా వుంచిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇందులో అనిల్‌కుమార్‌ను శుక్రవారం సాయంత్రం సికిందరాబాద్ రైల్వే స్టేషన్ వద్ద పట్టుకుని గోపాలపురం పోలీసులకు అప్పగించారు. నవీన్‌కుమార్ కోసం గాలిస్తున్నారు.

## కిర్గిజ్‌స్థాన్ వర్సిటీ హాస్టళ్లలో మూకదాడులు

**బిష్కెక్ (కిర్గిజ్‌స్థాన్), మే 18:** కిర్గిజ్‌స్థాన్ దేశంలోని భారతీయ విద్యార్థులను కేంద్రం అప్రతమత్తం చేసింది. రాజధాని నగరం బిష్కెక్‌లో విదేశీ విద్యార్థులను లక్ష్యంగాచేసుకుని మూక హింస చెలరేగడంతో ఎవరు బయటకు రావొద్దని సూచించింది. ఈ మేరకు అక్కడి మన దేశ రాయబార కార్యాలయం ఎక్స్‌వేదికగా పోస్టు పెట్టింది. మన విద్యార్థులు గురించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటు న్నామని, ప్రస్తుతానికి పరిస్థితిప్రశాంతంగానే ఉన్నప్పటికీ విద్యార్థులు బయటకు రావద్దని ఏదైనా సమస్య ఉంటే వెంటనే ఎంబసీని సంప్రదించాలని సూచించింది.

## ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి పేరిట ఎమ్మెల్యేకు రూ.3.60 లక్షల టోకరా

### సైబర్‌క్రైం పోలీసులకు చిక్కిన ఘరానా చీటర్ బాలాజీనాయుడు



**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త:** అతగాడి పేరు తోట బాలాజి నాయుడు అలియాస్ మల్లారెడ్డి ఊరఫ్ దాసరి అనిల్ కుమార్ (50). నివాసం ఎపిలోని తెనాలి. రామగుండం ఎన్టీపిసిలో ఎఈగా పనిచేస్తుండగా 2008లో ఎంఎల్‌ఏ పిఏ వద్ద లంచం తీసుకుంటూ సిబిఐకి చిక్కి ఉద్యోగం నుంచి సస్పెండ్ అయ్యాడు. ఆ తరువాత కొంతకాలం ఎపిలోని సింహాద్రి పవర్ ప్లాంట్‌లో తిరిగి ఉద్యోగంలో చేరినా పాత కేసు బలంగా వుండడంతో కేంద్రం ఉద్యోగం నుంచి తొలగించింది. దీని తరువాత బాలాజి నాయుడు మోసాలకు తెరలేపాడు. తనను తాను ఆర్థిక శాఖలో అదనపు కార్యదర్శిగానూ ఉప కార్యదర్శిగానూ చెప్పుకుంటూ ఎంఎల్‌ఎలు, ఎంపిలకు ఫోన్‌లు చేస్తూ సిఎం పేషీ కొత్తగా రుణాల పథకాలు అమలు చేస్తోందని నమ్మిస్తాడు. ఇందుకుగానూ మీరు వంద మంది వరకు లబ్దిదారులను ఎంపిక చేసుకోవచ్చని ఒక్కొక్కరికి 50 లక్షల రూపాయల వరకు తక్కువ వడ్డీ కింద రుణాలు వస్తాయని నమ్మిస్తాడు. ఇందుకుగానూ ఫీజు కింద ఒక్కో అభ్యర్థి పేరిట రెండు వేల రూపాయల నుంచి ఐదు వేల రూపాయల వరకు ముందుగా ఇవ్వాలని కోరు తూ ఎంఎల్‌ఎలు, ఎంపిల నుంచి లక్షలాది రూపాయలు ఫోన్ ద్వారా వసూలు చేసుకుని ఆనక బిచాణా ఎత్తేస్తాడు. ఇలా ఇతను ఇప్పటి వరకు ఎపి, తెలంగాణలో 37 సార్లు మోసాలకు పాల్పడ్డాడు. ఇతను అలవా టు పడ్డ నేరగాడుగా మారాడు. ఇక తాజాగా తెలంగాణకు చెందిన ఓ ఎంఎల్‌ఎను ఆర్థిక శాఖ అద నపు కార్యదర్శి పేరిట ఇదే తరహాలో సిఎం రుణ పథకం కింద బోల్తా కొట్టించి మూడు లక్షల 60 వేల రూపాయలను వసూలు చేసి ఫోన్‌ను స్విచాఫ్ చేశాడు. దీనిపై బాధిత ఎంఎల్‌ఎ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేయగా ఈ గోల్‌మాల్‌కు పాల్పడింది బాలాజి నాయుడుగా తేలింది. నిందితుడిని శనివారం నాడు సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు.

## రేపు ఇ సెట్-2024 ఫలితాలు

### పరీక్షకు 96 శాతం హాజరైన విద్యార్థులు

**హైదరాబాద్, మే 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో బీఈ, బీటెక్, బీ ఫార్మసీ కోర్సుల్లో ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఈసెట్-2024 ఫలితాలను రేపు(సోమవారం) విడుదల చేయనున్నారు. ఇంజనీరింగ్‌లోని .. ఈసీఈ, ఈఐఈ, సీఎస్ఈ, ఈఈఈ, సివిల్, ఎంఈసీ, సీహెచ్ఈ, మైనింగ్, ఎంఈటీ, పీహెచ్ఎం, బీఎస్ఎం కోర్సుల్లో ప్రవేశాలను తీసుకోనున్నారు. ఈ నెల 6న ఈసెట్-2024 పరీక్షను ఉస్మానియా యూనిర్సిటీ నిర్వహించిన విషయం తెలిసిందే.

ఈ సెట్ ఫలితాలను సోమవారం మధ్యాహ్నం తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేయనున్నారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ నెల 6న నిర్వహించిన ఈ సెట్-2024 పరీక్షకి 96.12 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈసెట్-2024 పరీక్షను ఇటు తెలంగాణతోపాటు.. అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి 96.12 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు.

పరీక్ష నిర్వహణ కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లో 99 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. తెలంగాణలో 92 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. వాటిలో 22,272 మంది దరఖాస్తు చేసుకుంటే అందులో 21,513 మంది హాజరయ్యారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 96.58 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో 7 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. వాటిలో 2000 మంది దరఖాస్తు చేసుకుంటే .. అందులో 1817 మంది పరీక్షకు హాజరయ్యారు. ఏపీలో 90.85 శాతం మంది పరీక్షకు హాజరయ్యారు.

రెండు రాష్ట్రాల్లో కలిపి 99 కేంద్రాల ను ఏర్పాటు చేయగా.. మొత్తం 24,272 మంది దరఖాస్తు చేసుకుంటే .. వారిలో 23,330 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

26

వార్త

ఆదివారం, 19 మే, 2024






# సంపత్ వినాయగర్ హుండీ లెక్కింపు

## 23 రోజులకు రూ. 15 లక్షలు, వెండి, 90 సింగపూర్ డాలర్స్ రాక



**విశాఖపట్నం, మే 18, ప్రభాతవార్త**

ఆశీలమెట్టలో వేంచేసిన శ్రీ సంపత్ వినాయగర్ దేవాలయంలో శనివారం హుండీని లెక్కించారు. మొత్తం 23 రోజులకు గాను రూ.15,31,839/-, బంగారం నిల్ , వెండి 171 గ్రాములు, యుఎస్ఏ డాలర్స్ -90, సింగపూర్ డాలర్ స-10, అండ్ ఎస్‌బిఐ చెక్ 111/- వచ్చినట్లు ఆలయ ఉప కమిషనర్ అండ్ కార్యనిర్వహణాధికారిని - మిగతా 8లో

# ఘనంగా కన్యకాపరమేశ్వరి జయంతి మహోత్సవం


8లో

# రయ్.. రయ్

- ఎలమంచిలి పట్టణంలో జోరుగా మైనర్ల బైక్ రైడింగ్
- అతివేగంతో తరచూ చోటుచేసుకుంటున్న ప్రమాదాలు


9లో

# ఉత్తరంలో ప్రశాంతంగా ఎన్నికలు

## కుటుంబ కలహాలను పార్టీపై రుద్దుతున్న ప్రతిపక్షాలకు త్వరలో గుణపాఠం

## నియోజకవర్గ వైసిపి అసెంబ్లీ అభ్యర్థి కెకె రాజు




**విశాఖపట్నం, మే 18, ప్రభాతవార్త**

ఈనెల 13వ తేదీన జరిగిన ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయిని విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు అన్నారు. ఈమేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, అధికారులు తగు చర్యలు తీసుకోవడం వల్ల విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలో ఎని న్నకలు ప్రశాంతంగా జరిగాయిని ఇలా ప్రశాంతంగా జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాములు అని తెలిపారు. అయితే ఎన్నికల అనంతరం -మిగతా 8లో

# భక్తుల సౌకర్యాలకే పెద్దపీట!

- సింహాచలం దేవస్థానం ధర్మకర్త అశోక్ గజపతి రాజు
- కొండపై తొలి ఏసి విద్యుత్ బస్సు ప్రారంభం


8లో



# చిరంజీవితో గంటా భేటీ

**విశాఖపట్నం, మే 18, ప్రభాతవార్త**

మాజీమంత్రి, భీమిలి నియోజకవర్గ అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు శనివారం మెగాస్టార్ చిరంజీవిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. చిరంజీవి ఇటీవల పద్మవిభూషణ్ అవార్డు అందుకున్న సందర్భంగా అభినందనలు తెలియ జేస్తూ శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా రాజకీయాలు, సినిమాలు, తదితర అంశాల గురించి ఇద్దరు సుదీర్ఘంగా చర్చిం చుకున్నారు. తాజా రాజకీయ పరిస్థితులు పోలింగ్ సరళి, జనసేనాని పవన్ కల్యాణ్ ప్రభావం వంటి రాష్ట్ర రాజకీయాలకు సంబంధించిన కీలక అంశాల గురించి చిరంజీవి ఆరా తీసారు. భీమిలి నుంచి గంటా భారీ మెజారిటీతో గెలవాలని చిరంజీవి అకాంక్షించారు. రాష్ట్రానికి అంతా మంచి జరిగి, రాబోయే కాలంలో రాష్ట్రం అభివృద్ధి పదంలో దూసుకెళ్లాలన్నారు.

# అరకులో నేటి నుంచి వెంకన్న కళ్యాణోత్సవాలు

- పూర్తి ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ సభ్యులు


10లో

# జోన్-2 పరిధిలో 20న తాగునీటికి అంతరాయం

- జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ



**విశాఖపట్నం, మే 18, ప్రభాతవార్త**

విశాఖ నగర పాలక సంస్థ జోన్-2 నందు పలు ప్రాంతాలలో మే 20వ తేదీన తాగునీరుకు అంతరాయం ఏర్పడుతుందని జీవీఎంసీ కమిష నర్ సీఎం సాయికాంత్ వర్మ శనివారం పత్రికా ప్రకటనా ద్వారా ఆ జోన్ ప్రజలకు ఒక ప్రకటన లో తెలిపారు. జీవీఎంసీ తాగునీటి విభాగం ప్రజలకు మెరుగైన తాగునీరు సరఫరా చేయు నిమిత్తం బోని వద్ద ఉన్న గోస్తని హెడ్ వాటర్ వర్క్స్ నుంచి తరగపువలస వరకు నూతనంగా 400 ఎంఎం మందం కలిగిన పైపులైన్లు వేస్తున్నందున మే 20వ తేదీ సోమవారం 2వ జోన్ పరిధిలోని బోయిపాలెం హౌసింగ్ కాలనీ పరదేశి పాలెం, ఈడబ్ల్యూఎస్ కాలనీ, పరదేశీ పాలెం, విలేజ్ బోరవాని పాలెం , మారికవలస విలేజ్ పి పి -2 - మిగతా 8లో

# హ్యూమన్ ట్రాఫికింగ్ ముఠా గుట్టురట్టు

## డేటా ఎంట్రీ ఉద్యోగాల పేరిట కంబోడియా, మయన్మార్ , బ్యాంకాక్‌కి మానవ అక్రమ రవాణా

## ముగ్గురిని అరెస్టు చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు



8లో

# స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ట భద్రతా ప్రమాణాలు పాటించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనా


8లో

# బాటిళ్లలో పెట్రోల్, డీజిల్ పోయొద్దు : ఈసీ

**విశాఖపట్నం, మే 18, ప్రభాతవార్త**


బాటిళ్లలో పెట్రోల్, డీజీల్ పోయవద్దు అని పెట్రోల్ బంక్ నిర్వాహకులను ఈసీ శనివారం వెల్లడించింది. ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు వాహనాల్లో మాత్రమే ఇంధనం నింపాలని స్పష్టం చేసింది. నిబంధనలు ఉల్లంఘిస్తే ఆయిల్ బంకుల లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించింది. ఈమేరకు అన్ని బంకుల యజమానులకు నోటీసులు పంపింది. పోలింగ్ తర్వాత ఏపీలో పలుచోట్ల హింసాత్మక ఘర్షణల నేపథ్యంలో ఈసి ఈ ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది.



# అప్పన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు


## సింహాచలంలో భారీగా నిలిచిన ట్రాఫిక్


8లో



## స్టీల్‌ప్లాంట్‌లో

# ఊపందుకున్న ఉత్పత్తి


8లో

# సరికొత్త కాంపాక్ట్ ఎస్‌యూవీ ఆవిష్కరణ

**విశాఖపట్నం, మే 18, ప్రభాతవార్త**

స్కోడా ఆటో ఇండియా తన సరికొత్త కాంపాక్ట్ ఎస్‌యూవీని విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. తన ఫైవ్‌లైన్‌లో ఉత్పత్తి చర్యల స్ట్రింగ్‌ను కలిగి ఉండగా కంపెనీ భారతదేశంలో తన కొత్త యుగంలో భాగంగా తన నెట్‌వర్క్ వినియోగదారులను బలోపేతం చేయడంపై దృష్టి సారించిందని స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ జనేభా తెలిపారు. డిజిటలైజేషన్ వ్యూహాన్ని మెరుగుపరిచిన అనంతరం బ్రాండ్ ఇప్పుడు డీలర్‌షిప్‌లు సేవా కేంద్రాలు ఇతర కస్టమర్ టచ్ పాయింట్లల వంటి తన భౌతిక ఆస్తులలో కొత్త కార్పొరేట్ గుర్తింపు ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ స్థాయి కార్లను తయారు చేయడంతోపాటు ఎల్లప్పుడూ వినియోగదారుల, అభిమానులు వాటికి సంపూర్ణమైన, అన్నింటిని ఆవరించే సుసంపన్నమైన అనుభవాన్ని అందించడంపై దృష్టి సారిస్తున్నామన్నారు. డిజిటలైజేషన్ అనేది వినియోగదారులను చేరుకునేందుకు మేము అనుసరిస్తున్న అనేక మార్గాలలో ఒకటి అని మేజేజింగ్ డిజైన్ భాష, గుర్తింపు వినియోగదారులకు ఇతర వాటాదారులందరికీ సంస్థ అందించే రూపంతో మన స్థిరత్వం కూడా అంతే కీలకమని తెలిపారు. 2023లో కమ్యూనికేషన్‌లు మార్కెటింగ్‌లో బ్రాండ్ కొత్త కార్పొరేట్ గుర్తింపును అమలు చేస్తున్నామని తెలిపారు. ఇప్పుడు దాన్ని తదుపరి దశకు తీసుకువెళ్ళేందుకు సిద్ధంగా ఉన్నామని ఇందులో డీలర్‌షిప్‌లు వివిధ కస్టమర్ టచ్‌పాయింట్‌లు ఉంటాయని తెలిపారు.


# మహిళలపై దాడి ప్రాంతంలో పోలీస్ పహారా

- రెండు ప్రధాన మీడియాలపై కేసులు నమోదు


8లో

# బంగాళాఖాతంలో వాయుగుండం

- ఏపీ, తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు
- దక్షిణ అండమాన్ సముద్రంలో చురుగ్గా నైరుతి రుతుపవనాలు



8లో

## శ్రీసంపత్ వినాయగర్ ఆలయ హుండీ లెక్కింపు

7వ పేజీ తరువాయి..

ఎస్.సుజాత తెలిపారు. ఈ హుండీలో ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ అయిన టిబర్ వోవెన్ కూడా హాజరయ్యారు. హుండీ లెక్కింపులో శివజ్యోతి , శ్రీవెంకటేశ్వర సేవా సంఘం సభ్యులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీదారులుగా డిప్యూటీ కమిషనర్ అండ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మన్నాస్ ట్రస్టుకి ఆయన కె యు డివిఎన్ ప్రసాద్, జి గోవిందరెడ్డి, ఈ అప్పలరాజు, భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యాలకే పెద్దపీట : అశోక్ గజపతిరాజు

సింహాచలం, మే18, ప్రభాతవార్త:

అప్పన్న దర్శనానికి వచ్చే భక్తులకు పెద్దపీట వేస్తామని దేవస్థానం అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతిరాజు అన్నారు. శనివారం ఆయన సింహాచలం కొండపై విద్యుత్ ఏసి బస్సును ప్రారంభించారు. దీనిలో భాగంగా శ్రీకృష్ణాపురం నుంచి సింహగిరి వరకు అందులో ప్రయాణం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల ద్వారా వచ్చిన ఆదాయం వారి సౌకర్యాల కోసమే ఖర్చు చేయాలన్నారు. సోలార్ విద్యుత్ ద్వారా రెండు లక్షల యూనిట్లు మిగులుతున్నాయని, ఈ నేపథ్యంలో విద్యుత్ బస్సులు వినియోగం ఉపయోగకరంగా ఉంటుందన్నారు. బస్సు టికెట్ రూ.15 ఉంటుందన్నారు. బస్సు ఖరీదు రూ. కోటి 65 లక్షలన్నారు. 42 మంది ప్రయాణించవచ్చునని నాలుగు గంటల పాటు ఛార్జింగ్ పెడితే 200 కిలోమీటర్లు తిరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఈవో శ్రీనివాసమూర్తి, అధికారులు పాల్గొన్నారు.

## అప్పన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు

సింహాచలం, మే18 , ప్రభాతవార్త :

అప్పన్న దర్శనానికి వేలాదిమంది భక్తులు తరలిరావడంతో సింహాచలం పరిసర ప్రాంతంలో శనివారం భారీగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. స్వామివారి దర్శనమునకు భక్తులు నలుమూలల నుంచి రావడంతో సింహగిరి కొండంత పార్కింగ్‌తో నిండిపోయింది. సింహగిరి పై అనువైన పార్కింగ్ సదుపాయం లేక ఘాట్‌రోడ్డులో వాహనాలు నిలిపివేయడంతో... పోలీసులు రావడంతో సర్దుబాటైంది.

## జోన్-2 పరిధిలో 20న తాగునీటికి అంతరాయం

7వ పేజీ తరువాయి..

హౌసింగ్ కాలనీ సాయిరాం కాలనీఫేస్ 1, 3 జీసిని లేఅవుట్ భగవాన్‌దాస్ కాలనీ రేవళ్లపాలెం, ఎంఎస్ఆర్ లేఅవుట్ సంపత్ నగర్, సాయిప్రియ లేఅవుట్ గాయత్రి నగర్ హౌసింగ్ కాలనీ పీఎం పాలెం మొదటి బస్ స్టాప్ ఏరియా, స్టేడియం వెనుక ఏరియా నందు ప్రాంతాలలో ప్రజలకు నీటి సరఫరా చేయబడదన్నారు. కావున ప్రజలకు కలుగు అసౌకర్యానికి చింతిస్తూ జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం వారికి నగర ప్రజలు సహకరించవలసినదిగా కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఉత్తరంలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి

7వ పేజీ తరువాయి..

ఈ నియోజకవర్గం పరిధిలో కుటుంబ కలహాలతో జరిగిన ఒక గొడవను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పై దుష్ప్రచారం ప్రతిపక్షాల నాయకులు ఈ గొడవను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పై రుద్ది పార్టీ ఇమేజ్ దెబ్బతీసేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని దీనిపై త్వరలో నే వారికి తగిన రీతిలో ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు.

## స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ట భద్రతా ప్రమాణాలు పాటించాలి

విశాఖపట్నం, మే 18, ప్రభాతవార్త

ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద అన్ని రకాల భద్రతా ప్రమాణాలు పాటించాలని పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్‌మీనా పేర్కొన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్త వహించాలని జిల్లా అధికారులకు సూచించారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల పరిధిలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌లను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున, పోలీసు కమిషనర్ డా. ఎ రవిశంకర్‌తో కలిసి శనివారం ఆయన పరిశీలించారు విశాఖ పార్లమెంటుతోపాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్‌లను తనిఖీ చేశారు. అక్కడ పరిస్థితులను గమనించారు. తలుపులకు వేసిన తాళాలను వాటికున్న సీళ్లను సునిశితంగా పరిశీలించారు. అన్ని చోట్లా సీసీ కెమెరాలు ఉన్నాయా లేదా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారా లేదా అనే అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు తనిఖీ అనంతరం లాగ్ బుక్లో సంతకం చేశారు. మూడంచెల భద్రతను పాటించాలని ఇక్కడి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. అనధికార వ్యక్తులను స్ట్రాంగ్ రూమ్‌లు ఉన్న ప్రాంతంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించరాదని చెప్పారు. పర్యటనలో భాగంగా అక్కడి పరిస్థితులను జిల్లా యంత్రాంగం తరఫున చేపట్టిన చర్యలను సీఈవోకు కలెక్టర్ కె. మయూర్ అశోక్ ఆయా నియోజకవర్గాల ఆర్వోలు, ఇతర అధికారులు ఉన్నారు.

## ఘనంగా కన్యకాపరమేశ్వరి జయంతి మహోత్సవం

జగదాంబ, మే 18,ప్రభాతవార్త :

విశాఖ నగరం పన్‌టౌన్‌లో గల శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆదివారం నాడు శుద్ధదశమి సందర్భంగా కన్యకాపరమేశ్వరి అమ్మవారి 1032 జయంతి మహోత్సవ నగరంలోని ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవీ కళ్యాణ మండపసంఘం, వాసవి వనితా మండలి, ఆర్యవైశ్యసమాజం, ఆర్యవైశ్య వెల్ఫేర్ అసోసియేషన్, వివిధ వాసవ క్లబ్‌ల సంయుక్త సౌజన్యంతో ఘనంగా నిర్వహించారు. ఆలయంలో తెల్లవారుజామున మూడు గంటలకు సుప్రభాతంతో ప్రారంభమై అనంతరం ప్రత్యేక క్షీరాభిషేకం, ఉత్సవమూర్తికి భక్తులచే స్వయంగా క్షీరాభిషేకం, అమ్మవారి మూలవిరాట్‌కి రజిత వస్త్రాలంకరణ, 108 స్వర్ణపుష్పములతో ప్రత్యేక పూజాకార్యక్రమం, 102 మంది మహిళలచే సామూహిక కుంకుమ పూజలు, వాసవి మూలమంత్ర హోమం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలతోపాటు 108 రకాల స్వీట్లుతో అమ్మవారికి నివేదన జేసారు. మధ్యాహ్నం 12 గంటలకు సుమారు 300 మంది పేదలకు అన్నదానం చేసారు.వారికి దుప్పట్లు పంపిణీ చేసినట్లు కన్యకాపరమేశ్వరి జయంతి మహోత్సవ కమిటీ చైర్మన్లు బాదం దినేష్, డాక్టర్ గోగుల సువర్ణ కుమార్ కడిమిశెట్టి నవీన్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు అరిశెట్టి దినకర్, గ్రంధి రామకృష్ణారావు,పిఆర్ఓ. బాబురావు, అధిక సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బంగాళాఖాతంలో వాయుగుండం

విశాఖపట్నం, మే 18, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడే అవకాశాలు ఉన్నట్లు వాతావరణశాఖ వెల్లడించింది. ఈ నెల 22న నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే సూచనలు ఉన్నట్లు తెలిపింది. అల్పపీడనం బలపడి మే24 నాటికి వాయుగుండంగా మారుతుందని తెలిపారు. ప్రస్తుతం కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా శ్రీలంక వరకు ఉపరితల ద్రోణి ఆవరించి ఉంది. సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తున ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. అదే సమయంలో తమిళనాడులోని ఉత్తర భాగం వరకు ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో మే 23 వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. కోస్తాంధ్రతో పాటు తెలంగాణ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. మరోవైపు, నైరుతి రుతుపవనాల విషయంలో వాతావరణ శాఖ తియ్యని కబురు అందించింది. నైరుతి రుతుపవనాలు నాలు విషయంలో వాతావరణ శాఖ తియ్యని కబురు అందించింది. నైరుతి రుతుపవనాలు దక్షిణ అండమాన్ సముద్రంలో ప్రవేశించాయని ప్రస్తుతం ఇవి మరింత ముందుకు కదులుతున్నాయని వివరించింది. బంగాళాఖాతంలోని ఆగ్నేయ ప్రాంతాలపై నైరుతి రుతుపవనాలు విస్తరిస్తాయని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే గాని బయటకు రావద్దని వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది.

## హోమీ బాబా ఆధ్వర్యంలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

గొలుగొండ, మే 18, ప్రభాతవార్త



మండలంలో జీడి గుమ్మల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉమ్మడి విశాఖ జిల్లా అగనంపూడిలో హోమీ బాబా క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో రోగులకు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 36 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 7గురికి క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లుగా నిర్ధారణ అయినట్టు పీహెచ్సీ వైద్యాధికారులు డా.శ్యామ్ కుమార్, డా.ధనుంజయ్ తెలిపారు. హోమీ బాబా క్యాన్సర్ ఆసుపత్రి నుంచి వచ్చిన వైద్య నిపుణులు తరుణ్ ప్రసాద్, సునీతతో పాటు సిబ్బంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారని ఈ పరీక్షల్లో పూర్తి నిర్ధారణకు అగనంపూడి ఆసుపత్రికి తీసుకువెళ్లడానికి తెలిపారు. ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉన్న వైద్య అధికారులను ఎప్పటికప్పుడు సంప్రదించాలని దీర్ఘకాలిక రోగాలను గుర్తించి తగిన వైద్యం పొందాలని డాక్టర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వరితోపాటు పల్లవి, పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి సిహెచ్ ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశాలు సహాయ సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశంకు 21,22 తేదీల్లో కౌన్సెలింగ్

పాడేరు,మే18,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐ.టి.డి.ఏ పరిధిలో గల గురుకుల కళాశాలలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశం నిమిత్తం ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 21,22 తేదీల్లో కౌన్సెలింగ్ నిర్వహించనున్నామని పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 21న బాలురు 22న బాలికలకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నామని పీఓ తెలిపారు. కావునా తమ ఒరిజినల్ ధృవపత్రాలతో పాడేరు ఏ.పి. ఆర్.బాలికల కళాశాల వద్దకు ఉదయం 10గంటలకు విద్యార్థులు హాజరు కావాలని పీఓ అభిషేక్ సూచించారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి..

పీఎం పాలెం, మే 18, ప్రభాతవార్త



పౌర సంక్షేమ సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు నాగోతి సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో స్కూల్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి కావడానికి ముందుకు వెళ్ళడం, మధురవాడ జంక్షన్ ఫ్లైఓవర్ కింద నీరు నిలిచి ట్రాఫిక్, ప్రజలకు అంతరాయం, పౌర గ్రంథాలయ నిర్మాణం, ప్రభుత్వ వైద్యశాలల్లో సిబ్బంది కొరతతో నిర్వహణ సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పోలిశెట్టి నాగేశ్వరరావు, యల్లపు ఈశ్వరరావు, బ్రహ్మాజీ, జగన్మోహన్ రావు, శ్రీపాద వెంకట రమణ, డా.ఎస్ రమేష్, బెల్లపు పాపారావు, వై.శ్రీనివాస రావు, వంటాకుల శ్రీనివాసరావు, వై.శంకర్రావు, ఎన్.బాబ్జి, పి.అప్పన్న, బయపల్లి సతీష్ కుమార్, తోట ఆషా స్వరూప్, పి.ఆశా జ్యోతి, కె.వి.ఎ.ఎస్ ఎస్.ఎస్.ప్రసాదరావు, ఎస్ కె.కరీమ్ పాల్గొన్నారు.

## ప్రమాదకర పరిస్థితుల్లో నూతన విద్యుత్ స్తంభాలు

నర్సీపట్నం, మే 18, ప్రభాతవార్త



నర్సీపట్నం మెయిన్ రోడ్ విస్తరణ పనుల్లో భాగంగా కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాల్లో రెండు స్తంభాలు విరిగిపోయి అత్యంత ప్రమాదకరంగా మారాయి. అబీద్ సెంటర్ నుంచి పాల్ ఘాట్ సెంటర్ వరకు ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు మధ్యకు పగుళ్లు రావడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ప్రజలు వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## కొనసాగుతున్న వేసవి శిక్షణా శిబిరం

నర్సీపట్నం, మే 18, ప్రభాతవార్త



నర్సీపట్నం శాఖ గ్రంథాలయంలో శనివారం గ్రంథాలయాధికారిణి పి.దమయంతి ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం కొనసాగుతుంది. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు పి.ప్రభాకర్ వ్యాయామం చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం సమ్మర్ క్యాంపులో పలువురు పాఠశాల ఉపాధ్యాయులు పేపర్ రీడింగ్ వల్ల లాభాలను పేర్కొన్నారు. సైన్స్ మానవ జీవితంలో ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించారు.

## స్టీల్ ప్లాంట్‌లో ఊపు అందుకున్న ఉక్కు ఉత్పత్తి

గాజువాక, మే 18,ప్రభాతవార్త

ఉక్కు ఉత్పత్తికి కావలసిన విదేశీ కో కింగ్ కాల్ ఆదాని గంగవరం పోర్ట్‌లో నిలిపివేయడంతోనెల 15 రోజులుగా సాధారణ ఉత్పత్తి స్థాయి నుండి క్రిందకు దిగి 400 పుసింగులు చేయగలిగిన సామర్థ్యం ఉన్న ఐదు బ్యాటరీలలో రా మెటీరియల్ కొరత వలన కేవలం 90 పుస్సింగులు మాత్రమే జరిగింది. ఇది కూడా సాధారణ ఉష్ణోగ్రతలు మైంటైన్ చేయడానికి ప్రమాదకరమైన వాయువులు విడుదల కాకుండా ఉండేందుకు నెల 15రోజులు ఎంతో వేదన అనుభవించారు. శుక్రవారం కోచింగ్ కోలు అందుబాటులోకి రావడంతో 250 పుస్సింగులు స్థాయికి పెంచడం జరిగింది. దీనివల్ల లిక్విడ్ స్టీల్ ఉత్పత్తిసామర్థ్యం 4 వేలటన్నుల నుండి ఎనిమిది వేల టన్నుల పైన బ్లాస్ట్ ఫర్నేష్ (బిఎఫ్ ) ఉత్పత్తిని పెంచడం జరిగింది. షిఫ్ట్ షిఫ్ట్‌కు ఉత్పత్తిని సామర్థ్యాన్ని పెంచుకుంటూ ముందుకు వెళుతున్నారు. మరో రెండు నెలల వరకు సాధారణ ఉత్పత్తిని చేయడానికి కావలసిన ఐరనోర్ బొగ్గు ఇతర నిల్వలు అందుబాటులో ఉన్నాయి. ప్రత్యేకత ఉత్పత్తులు తయారు చేయడానికి స్పెషల్ స్టీల్ తయారీ కొరకు కొన్ని ముడి సరుకులను కొనుగోలు చేయడానికి ఆర్థిక పరిస్థితి సహకరించకపోవడంతో ప్రయత్నాల వరకే పరిమితం అవుతుంది. ఏది ఏమైనా విశాఖ ఉక్కు భారీ ప్రమాదం నుండి బయటపడడంతో ప్లాంట్ పరిరక్షణ ద్వారాకార్మిక సంక్షేమం రాష్ట్ర దేశ అభివృద్ధిని ఆకాంక్షించే వారందరూ ఈ పరిశ్రమ ప్రభుత్వ రంగంలో కొనసాగాలని కోరుకుంటున్నారు. సుమారు 800 వందల కోట్లు అడ్వాన్స్ రూపేనా ఈ నెల యాజమాన్యం సమీకరించిన ఉక్కు ఉద్యోగులకు జీతాలుచెల్లించకపోవడం ప్రైవేటీకరణ ఎత్తుగడలో భాగమేనని ఇది బిజెపి పాలకుల కుట్రని పరిరక్షణ పోరాట కమిటీ సభ్యుడు గుర్తింపు యూనియన్ నేత వరసాల శ్రీనివాసరావు ఆందోళన వ్యక్తం చేశారు. 20 రోజులు గడుస్తున్న ఉద్యోగుల జీతాలు చెల్లించకపోతే కార్మికుల్లో అనేక అపోహలకు తావు ఇస్తుందని, కార్మిక సంఘాలపై ఇప్పటికే నమ్మకం పోయిందని, ఇదే ధోరణి యాజమాన్యం కొనసాగిస్తే రానున్న రోజుల్లో ఉత్పత్తిపై పడే ప్రమాదం ఉందని ఈ సందర్భంగా వరసాల యాజమాన్య చర్యలను తీవ్రంగా ఖండించారు. 20వ తేదీ సోమవారం యాజమాన్యం జీతాలు చెల్లించకపోతే 21వ తేదీ మంగళవారం సిఎండి డైరెక్టర్ల బంగ్లాలు ముట్టడించేందుకు సైతం కార్మికుల సిద్ధంగా ఉన్నారని యాజమాన్యం అంతవరకు తెచ్చుకోరాదని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చిన్నారికి చోటు

గాజువాక,మే 18, ప్రభాతవార్త




గాజువాకకు చెందిన మూడున్నరేళ్ల సమ్మంగి వెంకట వేదాన్షిక ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించింది. 'రోప్ నిచ్చెనను అధిరోహించడానికి, దిగడానికి అత్యంత వేగవంతమైన చిన్నారి' టైటిల్ సొంతం చేసుకుంది. ఈ విషయాన్ని వరల్డ్ బుక్ రికార్డ్స్ నిర్ధారించింది. వేదాన్షిక స్థానిక ఓక్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్లో ప్రీ ప్రైమరీ క్లాస్ చదువుతోంది. ఈ సందర్భంగా వేదాన్షికను పాఠశాల అధ్యాపకులు, స్నేహితులు అభినందించారు.


## గాజువాకలో 25లో ఎక్కువ.. 46లో తక్కువ పోలింగ్ నమోదు

గాజువాక,మే 18,ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో గాజువాక నియోజకవర్గం పరిధిలో పోలింగ్ బూత్ నంబర్ 25లో 996 మంది ఓటర్లు ఉండగా 854 మంది ఓటు వేశారు. పోలింగ్ శాతం 85.74గా నమోదయింది. అదే విధంగా 46 నెంబర్ బూత్లో 705 మంది ఓటర్లు ఉండగా 322 మంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో ఇక్కడ అత్యల్పంగా ఓటింగ్ శాతం 45.67%గా నమోదయింది. గాజువాకలో మొత్తం 302 పోలింగ్ కేంద్రాలలో కలిపి 69.83% నమోదు అయ్యింది.

## కేంద్రం కుట్రను తిప్పికొట్టాలి

గాజువాక,మే 18,ప్రభాతవార్త




విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఆర్చి వద్ద 1192వ రోజు శనివారం జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరంలో విశాఖ ఉక్కు కర్మాగారం నుంచి ఈ ఎస్ ఎఫ్, ఇఆర్ఎస్, ఈ ఎండి, సేఫ్టీ విభాగాల ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు. వీరిని ఉద్దేశించి విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ కేంద్రం కుట్రలతో స్టీల్ ప్లాంట్ యాజమాన్యాన్ని ఉపయోగించి కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని ఆయన విమర్శించారు. దీనికి గల ప్రత్యామ్నాయ మార్గాలను మూసివేసి ప్లాంటును అమ్మాలని చూస్తున్న కేంద్ర కుట్రలను తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. స్టీల్ సిఐటియు వైస్ ప్రెసిడెంట్ కె గంగాధర్ మాట్లాడుతూ స్థానిక స్టీల్ యాజమాన్యం కార్మికుల సహనాన్ని అలుసుగా తీసుకొని కార్మికుల జీతాలు చెల్లించడంలో విఫలమైందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్లాంటును పూర్తిస్థాయిలో ఉత్పత్తి చేసి మార్కెట్లో మనకు గల ప్రతిష్టకు అనుకూలంగా అమ్మకాలను వృద్ధి చేయాలని ఆయన అన్నారు. ఆ ప్రయత్నాలను విస్మరిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు గణపతి రెడ్డి, విభాగం ప్రతినిధులు గోవిందు, సన్ని బాబు, రమణమూర్తి, ఆలీషా, ప్రసాద్, భాస్కర్, సుమన్ తదితరులతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మం స్వామి ఆరాధన మహోత్సవాలు

గాజువాక,మే,ప్రభాతవార్త



జీవీఎంసీ 87 వార్డు పరిధిలో గల కణితి గ్రామంలో విశ్వబ్రాహ్మణ సేవ సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీ శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి 331వ ఆరాధ మహోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కణితి గ్రామ దేవతల కమిటీ సభ్యులు పాల్గొని వీరబ్రహ్మేంద్రస్వామి చిత్రపటానికి పూల మాలలు వేసి ప్రత్యేక పూజలు చేసి అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం పాలాభిషేకం జలాభిషేకం నిర్వహించారు. అనంతరం భారీ అన్న సమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ దేవతల కమిటీ చైర్మన్ సాగి విజయరామరాజు, కార్యదర్శి ప్రగడవేణుబాబు, దుగ్గపు దానప్పలు, ముద్దపు దామోదర్, బోండా గోవిందరాజులు, కమిటీ సభ్యులు, శృంగవరపు బ్రహ్మాజీ సామోజు నాగేశ్వరరావు, కొమ్మోజు కోటేశ్వరరావు, కణితి నాగేశ్వరరావు కొమ్మోజు శేషు, కణితి రమణ, పెదపాటి సత్తిబాబు, నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## హ్యూమన్ ట్రాఫికింగ్ ముఠా గుట్టురట్టు

### డేటా ఎంట్రీ ఉద్యోగాల పేరుతో కంబోడియా, మయన్మార్, బ్యాంకాక్‌కి మానవ అక్రమ రవాణా -ఫెడ్ ఏక్స్, టాస్క్ గేమ్ పేరిట సైబర్ నేరాలకు వాడుకొంటున్న కేటుగాళ్లు -ఆన్‌లైన్ స్కామ్స్ చెయ్యాలని యువతకు ట్రైనింగ్ -ముగ్గురిని అరెస్ట్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

టెక్నాలజీ అప్డేట్ అయినట్టుగానే.. సైబర్ క్రిమినల్స్ కూడా అదే రేంజ్‌లో అప్డేట్ అయిపోతున్నారు. రోజుకో స్టైల్లో స్ట్రాటజీతో జనాలను నిలువునా ముంచేస్తున్నారు. తెలియకుండా మోసాలు చేయడం కామన్.. కానీ ఇప్పుడు సైబర్ నేరాలను చేయించడానికి ఉద్యోగాల పేరిట ఇతర దేశాలకు మానవ అక్రమ రవాణా చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కంబోడియాకి డేటా ఎంట్రీ పేరిట యువతను హ్యూమన్ ట్రాఫికింగ్ చేయించి ఆన్ లైన్ స్కామ్స్ ఎలా చెయ్యాలో ట్రైనింగ్ ఇస్తున్నారు. దీంతో ఈ వ్యవహారంపై విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు తీగ లాగగా డొంక కంబోడియాలో కదిలింది. దీంతో హ్యూమన్ ట్రాఫికింగ్ ముఠాకు సైబర్ క్రైమ్ పోలీసులు చెక్ పెట్టారు. దీనికి సంబంధించిన వివరాలను శనివారం సాయంత్రం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ వివరాలను తెలియజేసారు. తక్కువ చదివినా పర్లేదు, విదేశాల్లో పెద్ద ఉద్యోగం, లక్షల్లో సంపాదన, ఏసీ రూముల్లో డేటా ఎంట్రీ ఆపరేటర్ అని చెప్పి నిరుద్యోగ యువకులను నమ్మిస్తూ వారిని సైబర్ నేరాలను చేయడానికి కంబోడియా, మయన్మార్, బ్యాంకాక్ వంటి దేశాలలో పనిచేస్తున్న చైనా కంపెనీలకి తరలిస్తున్న ముఠాని అరెస్ట్ చేసినట్టు సీపీ రవిశంకర్ తెలిపారు.

### హ్యూమన్ ట్రాఫికింగ్ జరిగిన విధానం...

విశాఖపట్నం నగర కేంద్రంగా గాజువాక ప్రాంతానికి చెందిన కన్సల్టెన్సీ ఏజెంట్ చుక్క రాజేష్(33) ఇంజనీరింగ్ చదువుకొని 2013 నుంచి 2019 వరకు గల్ఫ్ దేశాలలో ఫైర్ సేఫ్టీ, ప్రియాక్షన్ మేనేజర్‌గా పనిచేశాడు. 2021లో పెళ్లి అయిన తర్వాత గల్ఫ్ దేశాలకి వెళ్లడం మానేసి, గల్ఫ్ దేశాలకు వెళ్లే అనుభవంతో 2021నుంచి గల్ఫ్ దేశాలకి ఫైర్ సేఫ్టీ, ప్రియాక్షన్ మ్యాన్ పవర్ సప్లయ్ చేసేవాడు. 2023 మార్చి నెలలో సంతోష్ పరిచయం చేసుకొని తాను కంబోడియా దేశం నుండి ఫోన్ చేస్తున్నానని చెప్పి తనకి కంప్యూటర్ సిస్టం ఆపరేటర్‌గా కంబోడియా దేశంలో పనిచేయడానికి 30 మంది కంప్యూటర్ నాలెడ్జ్, మెరుగైన ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్న మెన్ పవర్ అవసరం ఉందని చెప్పి వాళ్లని తనకి ఏర్పాటు చేయమని చెప్పాడు, వారి ఫ్లయిట్ టిక్కెట్స్, వీసా ప్రాసెస్ వాళ్ళు కంబోడియా చేరుకునే వరకు అతనే బాధ్యత పడతాను అని చెప్పి ఒక్కో మనిషి వద్ద నుండి రూ.90వేలు తీసుకోమని అందులో రూ.70 వేలు వాళ్ళు చెప్పిన వ్యక్తికి అప్పగించమని మిగిలిన రూ.20వేలు తన కమిషన్ అని చెప్పాడు. కాంబోడియాలో వారికి ఏ విధమైన ఉద్యోగం కల్పిస్తున్నారని సంతోష ను ప్రశ్నించగా స్కాం జాబ్స్ చేయుటకు గాను కంప్యూటర్ నాలెడ్జ్, మెరుగైన ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్నవారు అవసరం ఏర్పడిందని వారితో ఫేస్‌బుక్ ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా మాధ్యమాలలో అందమయిన ఆడవారి ఫోటోలతో ఫేక్ ప్రొఫైల్స్ క్రియేట్ చేసి ఇండియాలో ఉన్న కొంతమంది హై ప్రొఫైల్ వ్యక్తులను టార్గెట్ చేసి వారితో ట్రేడింగ్ చేయడం ద్వారా అధిక లాభాలు వస్తాయని నమ్మించి మోసపూరిత కంపెనీలలో ఎక్కువ మొత్తం డబ్బులు పెట్టే విధంగా వారిని ఏమార్చి వారి వద్ద నుండి అధిక మొత్తంలో వారు చెప్పిన బ్యాంక్ అకౌంట్లకు డబ్బులు వేయించుకోవడం ద్వారా మోసగించడం, ఫెడ్ ఏక్స్, టాస్క్ గేమ్స్ పేరుతో అధిక లాభాలు వస్తాయని భారతీయులను నమ్మించి మోసగించడం వంటి పనులు చేస్తున్నామని చెప్పిన, తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వస్తుండటంతో చేస్తున్న పనిని మానుకోలేక ఎలాగైనా ఎక్కువ మందిని కాంబోడియా పంపించి అధిక మొత్తంలో లాభాలు అర్జించాలని ఉద్దేశంతో సంతోష్ అనే కంబోడియా ఏజెంట్‌కు 27 మంది సిస్టమ్ ఆపరేటర్స్ ను అప్పచెప్పగా వారిని సంతోష్ మార్చి-2023లో 9 మంది చొప్పున మూడు దఫాలుగా కంబోడియా పంపిచ్చాడు. మరో ఏజెంట్ అయిన ఆర్య అనే మహిళా పరిచయం చేసుకొని సంతోష్ కంటే ఎక్కువ కమిషన్ ఇస్తామని చెప్పి, ప్రాసెసింగ్ ఫీజు కింద రూ.1,10,000లు తీసుకోమని చెప్పారు. ఇతను సంతోష్, ఆర్య, ఉమామహేశ్, హబీబ్ అనే ఏజెంట్‌ల ద్వారా కాంబోడియా, బ్యాంకాక్ వంటి దేశాలకు, మన రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకి చెందిన సుమారుగా 150 మందిని పంపించడం జరిగింది. వారిలో కొంతమందిని విసిటింగ్ వీసాపై బ్యాంకాక్ పంపించి అక్కడ నుంచి కాంబోడియా దేశం బోర్డర్ దగ్గర, కాంబోడియా దేశం వీసా తీసుకొని, కంబోడియా దేశంలో చైనా కంపెనీలకి, సదరు వ్యక్తుల నైపుణ్యం ఆధారంగా వారిని 2500 నుంచి 4000 అమెరికన్ డాలర్లలో చైనా కంపెనీలకి విక్రయించడం జరుగుతుంది. అందుకు గాను కన్సల్టెన్సీ ఏజెంట్ రాజేష్‌కి ప్రతి వ్యక్తిని అమ్మినందుకు రూ.20 వేలు నుంచి రూ.30 వేలు కమిషన్ వస్తుంది. తర్వాత నుంచి చైనా కంపెనీ వాళ్ళు, వ్యక్తులు అదుపులోకి తీసుకొని, వీరందరినీ ఒక చీకటి రూమ్‌లో బంధించి బలవంతంగా వివిధ రకాల సైబర్ నేరాలు ఏ విధంగా చేయాలి అనే అంశం పైన స్క్రిప్ట్ ఇస్తూ ట్రైనింగ్ ఇస్తూ సైబర్ నేరాలు చేయిస్తున్నారు. ఒకవేళ ఎవరైనా సరే ఎదురు తిరిగితే వారిని చిత్ర హింసలకి గురి చేస్తూ ఎలాంటి ఆహార పదార్థాలుగాని నీళ్లు గాని ఇవ్వకుండా కట్టిపడేస్తుంటారు. ఒకసారి వాళ్ళ వలలో చిక్కుకున్న తర్వాత బయటపడడం దాదాపు అసాధ్యం. చేసిన నేరాల్లో ద్వారా సంపాదించిన డబ్బులులో ఒక శాతం కమిషన్ ఇస్తూ మిగతా 99శాతం వాళ్ళు తీసుకుంటారు. వీరు అక్కడ ఉత్సాహంగా పని చేయడానికి వివిధ రకాల ఎంటర్‌టైన్‌మెంట్స్ అయినటు వంటి పబ్స్, కాసినో గేమ్స్, మద్యపానం, జూదం, వ్యభిచారం, వంటి కార్యకలాపాలు అన్నీ కూడా సంపాదించిన డబ్బుల్లో ఖర్చు పెట్టే విధంగా తయారు చేస్తున్నారు. ఈ విధంగా వాళ్లని ఇంకా ఎక్కువ నేరాలు చేసే విధంగా అన్ని వైపుల నుంచి ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో పని చేసి చైనా కంపెనీ వాళ్ళ చర నుంచి తప్పించుకుని నగరానికి కేరుకున్నబాధితుడు బొత్స శంకర్, 1930 సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ పోర్టల్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సైబర్ క్రైమ్ పోలీసులు విచారణ జరపగా స్కామ్ బయటపడింది. రాకెట్‌కు ప్రధాన నిందితుడు టి.చుక్క రాజేష్ అతను వద్ద పనిచేస్తున్న సబ్‌ఏజెంట్స్ గాజువాక ప్రాంతానికి చెందిన సబ్బవరపు కొండలరావు(37), మన్నేన జ్ఞానేశ్వర్ రావ్(29) అరెస్టు చేసారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సైబర్ నేరాలు చేస్తున్నది చైనా జాతీయులు అయినప్పటికీ ఎలాంటి అనుమానాలు రాకుండా నేరాలని భారతీయులతోనే చేయించి కోట్ల రూపాయలు దేశాలను దాటిస్తున్నారు. దేశంలో ఎక్కువ నమోదు అవుతున్న సైబర్ నేరాలు అయినటువంటి ఫేక్ లోన్ యాప్ అరాచకాలు, టాప్ గేమ్, క్రిప్టో కరెన్సీ ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్ ఇన్వెస్ట్మెంట్,ఫెడెక్స్ స్కాం, ట్రై స్కాం, పేక్ పేస్ బుక్ ప్రొఫైల్, హనీ ట్రాప్, వంటి నేరాలు మూల కేంద్రంగా నిలుస్తున్నాయి, ఎలాంటి అనుమానం రాకుండా అంతా కూడా భారతీయులు చేత చేయిస్తున్నారు. వారు మాట్లాడే భాష లోకల్ లాంగ్వేజ్ లా ఉండటం చేత ఎక్కువ ప్రజలు మోసపోతున్నారని సీపీ రవిశంకర్ తెలిపారు.

### బాధితుల్ని చైనా కంపెనీలకి అప్పగించే విధానం..

డేటా ఎంట్రీ, ఆపరేటర్, కంప్యూటరు ఆపరేటర్ అని చెప్పి ఎమర్జెన్సీ నీడ్స్‌లో వున్న వారి ఒకొక్క వ్యక్తి దగ్గర నుంచి రూ. 1,20,000లు నుంచి రూ.1,50,000లు వసూలు చేసి బాధితుడి వద్ద 500 డాలర్స్ క్యాష్, ఫ్లైట్ టికెట్, ట్రావెల్ ఇన్సూరెన్స్, హెరిటల్ బుకింగ్ అండ్ పాస్పోర్ట్ ఏజెంట్ చూసుకునేవాడు, తర్వాత నుంచి బాధితుడిని ఆన్ వీసా ద్వారా బ్యాంకాక్ పంపించి రెండవ ఏజెంట్‌కి అప్పగించేవాడు రెండో ఏజెంట్ వీళ్ళని రిసీవ్ చేసుకుని, కంబోడియాలో పాయిపేట్ వీసా సెంటర్ దగ్గర తీసుకువెళ్లి ఒక నెల కొరకు టూరిస్ట్ వీసా తీసుకునేవారు. కంపెనీ తరపున కార్ లేదా టాక్స్ ప్రొవైడ్ చేసేవారు. తర్వాత ఏజెంట్ కంబోడియాలో ఉన్న చైనా కంపెనీకి విక్రయించేవారు తర్వాత కంపెనీ వారు బాధితులకి టైపింగ్ టెస్ట్, కమ్యూనికేషన్ స్కిల్స్ చెక్ చేసేవారు తర్వాత టూరిస్ట్ వీసాను బిజినెస్ వీసాగా మార్చేవారు. తర్వాత వీళ్ల దగ్గర నుంచి ఒక సంవత్సరానికి పనిచేసేటట్లు అగ్రిమెంట్ రాపించుకునేవారు. అందులో పని చేస్తున్న వారితో 400 డాలర్ సెక్యూరిటీ కింద షూరిటీ పెట్టించుకుని ఒకవేళ కంపెనీ నుంచి వెళ్ళిపోవాలనుకుంటే 400 డాలర్ రిపేర్ చేయాలని అగ్రిమెంట్ చేసేవారు. బాధితులు ఎక్కువగా విశాఖపట్నం శ్రీకాకుళం రాజమండ్రి అనంతపురం పలాస తుని అనకాపల్లి తెలంగాణ, కోల్‌కతాకి చెందినవారు ఉన్నారు. దీని వెనుక ఉన్న ప్రధాన ముఠా మొత్తాన్ని వెతికి కనిపెట్టడానికి లోతైన దర్యాప్తు చేపడుతున్నారు. ఎవరైనా ఇటువంటి ఏజెంట్ చేతిలో మోసపోయినట్లయితే వెంటనే సైబర్‌క్రైమ్ ఇన్‌స్పెక్టర్ భవాని ప్రసాదరావు ఫోన్ నెంబర్ 9490617917కి కాల్ చేసి సంప్రదించగలరని తెలిపారు. ఎవరైనా సరే సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి డబ్బులు పోగొట్టుకున్నట్లయితే వెంటనే 1930కి కాల్ చేసి రిపోర్ట్ చేయడం ద్వారా పోగొట్టుకున్న డబ్బులని తిరిగి తెచ్చుకోవచ్చు. ఇటువంటి సైబర్ క్రైమ్ ఫిర్యాదుకైనా 1930కి కాల్ చేయండని అధికారులు సూచిస్తున్నారు.

## మహిళలపై దాడి కేసు సంఘటన వద్ద పోలీస్ పహారా

### రెండు ప్రధాన మీడియాలపై కేసులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఇటీవల బర్మా క్యాంపు నూకాలమ్మ ఆలయం సమీపంలో తల్లి కుమార్తెపై లోకేష్ దాడి చేసిన సంఘటన ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా డీసీపీ మేకా సత్తిబాబు శనివారం పోలీస్ పీకేటింగ్ ఏర్పాటు చేశారు. బుధవారం రాత్రి సుంకర నూకరత్నం, ఆమె తల్లి ధనలక్ష్మి కలిసి వారి ఇంటి సమీపంలోని లోకేష్ ఇంటికి వెళ్లి పూలకుండీలు, బీరు సీసాలు విసిరేసి గొడవ పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో లోకేష్, తల్లిధనలక్ష్మి, కుమార్తె, కొడుకుపై కర్రతో దాడి చేయగా గాయాలతో వారు ఆసుపత్రి పాలైన సంగతి విధితమే. అయితే దీనిపై రాజకీయ ప్రమేయం ఉన్నట్టు ఆరోపణలు రావడంతో డిసిపి, ఏసిపిలు స్వయంగా సంఘటన స్థలంలో శుక్రవారం స్థానికులను విచారించారు. ధనలక్ష్మి, ఆమె కుమార్తె నూకరత్నం నిత్యం మద్యం సేవిస్తూ చుట్టుపక్కల వారిని ఇబ్బందులకు గురి చేయడంతో పాటు బీరు సీసాలతో దాడులు చేస్తూ వేధిస్తూ ఉంటారని స్థానికులు చెప్పారు. ఈ నేపథ్యంలోనే లోకేష్ తన ఇంటి పైకి వచ్చిన ధనలక్ష్మి, నూకరత్నం, మణికంఠపై దాడి చేశారని చెప్పారు. నిత్యం స్థానికులతో తల్లి కుమార్తె గొడవ పడుతూ ఉంటారని స్థానికులు డీసీపీకి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. అయితే దీనికి రాజకీయ రంగు పులమడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సైలు దివ్యభారతి, సమీర్, పోలీస్ సిబ్బంది ప్రస్తుతం ఆ ప్రాంతంలో పహారా కాస్తున్నారు.

### తప్పుడు ప్రచారం చేసిన రెండు ప్రధాన మీడియాలపై కేసులు నమోదు..

ఇదిలా ఉండగా వ్యక్తిగత కక్షలతో జరిగిన దాడి కేసును తప్పుదోవ పట్టిస్తూ కథనాలు రాసి, ప్రచారం చేసిన రెండు ప్రధాన మీడియా ఛానళ్లు, పత్రికలపై పోలీసులు కేసు నమోదు చేసినట్టు శనివారం తెలిసింది. ఎటువంటి ఆధారాలు లేకుండా ఓట్ల కోసం మహిళలపై దాడి చేయించినట్టు తప్పుడు కథనాలను పైన పేర్కొన్న రెండు ప్రధాన మీడియాలు ప్రచారం చేయడంతో పోలీసులు మండిపడ్డారు. అంతేకాకుండా పోలీసులు రెండు లక్షలు రూపాయలు లంచంగా తీసుకొని కేసును మాఫీ చేయాలని ప్రయత్నించారని ఆ మీడియాలో తప్పుడు ప్రసారాలు కథనాలు రావడంతో పోలీసులు సుమోటోగా తీసుకొని ఎఫ్ఐఆర్ వేశారు. ప్రతిపక్ష పార్టీకి చెందిన ప్రధాన మీడియాలపై కేసులు నమోదు కావడంతో ప్రస్తుతం మీడియా వర్గాల్లో చర్చనీయమైంది.

# ఎంఈఎస్ సివిలియన్ ఇంజనీర్ల సమస్యలు పరిష్కరించాలి

విశాఖపట్నం, మే 18, ప్రభాతవార్త




ఎంఈఎస్‌లో పనిచేస్తున్న సివిలియన్ ఇంజనీర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపి తమకు రావాల్సిన బెనిఫిట్స్‌ను ఎటువంటి వివక్ష లేకుండా అమలు చేయాలని సంఘం విజ్ఞప్తి చేసింది. మధ్యాహ్నం ఒంటి గంటకు ఆల్ ఇండియా ఎంఇఎస్ సివిలియన్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఈమేరకు విశాఖ ఎంఇఎస్ హెడ్ క్వార్టర్స్ కార్యవర్గ సమావేశం స్థానిక పౌర గ్రంధాలయంలో శనివారం నిర్వహిం చారు. సంస్థ అధ్యక్షులు కె రాధాకృష్ణ కార్యదర్శి సంజీవ్ సుమన్ ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల తమకు ఏఈ నుంచి ఈఈ ఇంజనీర్ క్యాడర్ వరకు ప్రమోషన్ ఇచ్చందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయ మన్నారు. తమ ప్రాంతంలో దాదాపు 124మంది ఈ ప్రమోషన్ పొందారని తెలిపారు. సర్వేయర్లకు ఇంజనీరింగ్‌తో అనుసంధానంలో అతి తక్కువ బెనిఫిట్స్ పొందుతున్న తమకు గ్రేడ్ మొత్తాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇంజనీర్లకు తాత్కాలిక వసతి కల్పించే స్థితిలో భవనాలు నిర్మించాలని వంటి అనేక డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కేంద్ర రక్షణ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. త్వరలోనే తమ సమస్యల పరిష్కర పరిష్కరానికి ప్రభుత్వం తగు నిర్ణయంతో ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎస్కె చతుర్వేది, నితీష్‌కుమార్‌సింగ్, ఫైనాన్స్ సెక్రటరీ చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్వీపీ గణేష్ జాయింట్ సెక్రటరీ లవకుశ జైస్వాల సూరబ్ గుప్తా తదితరులు పాల్గొని ప్రభుత్వం తమకు నిరసనను వ్యక్తం చేయడం కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడంలో ప్రధాన భూమిక పోసించిన కేంద్ర కార్యవర్గానికి ఈసందర్భంగ ధన్యవాదాలు తెలిపారు.

# చందక గ్రామం వద్ద రోడ్డు మధ్యలో గొయ్యితో ప్రమాదాలు

అనందపురం, మే 18, ప్రభాతవార్త



చందక గ్రామం వద్ద రోడ్డు మధ్యలో ఉన్న గొయ్యి రోడ్డు మధ్యలో గొయ్యితో ప్రమాదాలు మండలంలోని ఆనందపురం నుంచి బోని వెళ్ళే మార్గంలో చందక గ్రామం వద్ద రోడ్డు మధ్యలో ఉన్న గొయ్యి ప్రమాదకరంగా మారింది ద్విచక్ర వాహనదారులు ఏ మాత్రం ఏమరపాటుగా ఉన్న అందులో పడి గాయాలు పాలవుతున్నారు. గతంలో ఈ రోడ్డు రాళ్ళు మొన తేలి అధ్వానంగా ఉండేది దీంతో సుమారు రూ. 9కోట్లతో రోడ్డున అనుకొని ఉన్న నివాసగృహాలలోని వాడుక నీరు రోడ్డుపైకే నేరుగా విడిచి పెడుతు ఒడడంతో రోడ్డు మధ్యలో పెద్ద గొయ్యి ఏర్పడింది దీంతో ముఖ్యంగా రాత్రివేళ ఈ రూట్లో ప్రయాణించే వాహన చోదకులకు దగ్గరకు వచ్చేవరకు అక్కడ గొయ్యి ఉన్నట్లు కానరాకపోవడంతో అందులో పడి గాయాలు పాలవుతున్నారుఅలాగే భారీ వాహనాల గోతిలో దిగి చక్రాలుఇరుక్కుపోయి దెబ్బ తింటున్నాయి ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగునీరు పోయే ఏర్పాట్లు చేసి గొయ్యిని పూడ్చివేసి వాహనాలకు ప్రమాదాల జరగకుండా చర్యలు తీసుకోవాలని వాహన చోధకులు కోరుతున్నారు.

# రెండోవిడత గంధం తీత ప్రారంభం

సింహాచలం మే18ప్రభాతవార్త



శ్రీవరాహలక్ష్మినృసింహస్వామివారి దేవాలయంలో రెండో విడత గంధం అరగదీత ప్రక్రియ శనివారం సంప్రదాయంగా ప్రారంభమైంది. 32 కిలోల గంధం చెక్కలను వైదిక పెద్దలు ఉద్యోగులకు అప్పగించారు. బేడా మండపములో ఏర్పాటు చేసిన సానలపై ఉద్యోగులు పచ్చిగంధాన్ని అరగదీస్తున్నారు. నాలుగురోజుల పాటు గంధాన్ని అరగదీస్తారు. ఏ రోజు కారోజు తీసిన గంధాన్ని వైదిక పెద్దలు స్వాధీనం చేసుకోని భాండాగారం లోభద్రపరుస్తారు. 22వ తేదిన గంధంలో సుగంధ ద్రవ్యాలను కలుపుతారు. వైశాఖ పున్నమి సందర్భంగా గురువారం స్వామివారికి గంధం సమర్పణ చేయనున్నారు.

# అత్యంత వైభవంగా శ్రీవాసవిమాత జయంతి

జగదాంబ, మే 18,ప్రభాతవార్త



వైర్లెస్‌కాలనీ రైల్వేక్వార్టర్స్‌లోల శ్రీరామాలయంలో అక్కయ్యపాలెం నందగిరినగర్‌కి చెందిన శ్రీవాసవాంబిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతిని అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా అమ్మవారి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి వెలిగించి సుమారు 200 మందికి పైగా మహిళలు పాల్గొని సామూహికంగా గణపతిపూజ, శ్రీవాసవికన్య కాపరమేశ్వరి అమ్మవారికి సహస్ర నామార్చన అస్టోత్రము కుంకుమ పూజలు సాంప్రదాయరీతిలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్ పాల్గొని భక్తులనుద్దేశించి మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆరాధ్యదేవతగా సర్వమంగళ సౌభాగ్యప్రధానిగాఅవ తరించిన కన్యకాపరమేశ్వరి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించాలన్నారు. ఎవరైతే నిస్కామకర్మతో అమ్మవారిని ఆరాధిస్తారో వారికి సర్వసౌభాగ్యాలు కలుగుతాయన్నారు. ఈకార్యక్రమంలో యలమర్తి గణేస్ ఉత్సవకమిటి చైర్మన్ ఎం.సు బ్రహ్మణ్యంశ్రీవాసవాంబిక ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎ.సత్యారావు, కార్యదర్శి ఎల్.నాగేశ్వరరావు, కోశాధికారి కె.నాగేశ్వరారావు తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రేమా నువ్వెక్కడ' వంటి మరిన్ని కథాంశాలు రావాలి

జగదాంబ, మే 18, ప్రభాతవార్త




సమాజంలో అత్యధిక కుటుంబాలలో బయటపడకుండా నలుగుతున్న వ్యధల మానసిక క్షోభలను 25 నిమిషాల్లో దర్శకుడు బిఎస్ చంద్రశేఖర్ ఆవిష్కరించారని స్టార్‌మేకర్ ఎల్.సత్యానంద్, స్టార్ ప్రొడ్యూసర్ కంచర్లఅచ్యుతరావు పేర్కొన్నారు. నిర్మాతగా డిఎన్.రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కథ, స్క్రీన్‌ప్లే, మాట లు దర్శకత్వంవహించిన చంద్రశేఖర్ 104వ ప్రాజెక్టుగా ప్రేమా నువ్వెక్కడ స్క్రీనింగ్ విశాఖపట్నం పౌరగ్రంధాలయంలో జరిగింది.నిర్మాత గౌశెబా నిర్దేశకత్వంలో బాదంగీర్‌సాయి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలోవీరు మాట్లాడుతూ మంచి కథాంశంతోమంచి సంభాషణలతో కరుణ, దయార్ద్ర హృదయా ల మేళవింపులతో ప్రేక్షకులను కదిలించి ఆలోచింప చేసిందన్నారు. ఇటువంటి కథాంశాలు మరిన్ని రావాలని, చంద్రశేఖర్ దర్శకత్వ ప్రతిభ మళ్లీమరోసారి ఆవిష్కృతం అయ్యిందన్నారు. కళాకారులు గొప్ప నటకౌశలంను ప్రదర్శించి మెప్పించారనిప్రశంసించారు. 104 సీరియల్స్, ఎపిసోడ్లు, డాక్యుమెంటరీ లు దర్శకత్వం వహించిన చంద్రశేఖర్ దర్శకత్వంలో మరిన్ని ప్రాజెక్టులు రావడానికి అవసరమైన సహా యసహకారాలను అందిస్తామన్నారు. సీనియర్ జర్నలిస్టుగా అందరికి తెలిసిన చంద్రశేఖర్‌లోని దర్శకు డు మంచి సినిమాలు తీయాలని ఆకాంక్షించారు. జివిఎంసి పూర్వడిపూయి మేయర్ దాడిసత్య నారాయ ణ మాట్లాడుతూ మంచి కథాంశంను తీసుకుని ఆకట్టుకునేలా మలిచిన చంద్రశేఖర్ దర్శకత్వ ప్రతిభ మరోసారి అందరి ముందుకు వచ్చిందని అన్నారు.చంద్రశేఖర్ మరిన్నిప్రాజెక్టులు చేసివిశాఖకు పేరుప్ర ఖ్యాతులు తేవాలన్నారు.జబర్దస్త్ అప్పారావు మాట్లాడుతూ దర్శకుడు చంద్రశేఖర్ స్వయంగా తనకు సొంత మేనల్లుడు అని సినిమా తీయాలనే తన చిరకాల వాంఛ కూడా త్వరలోనిజం అవ్వాలని ఆశించా రు. నిర్మాత గౌశెబా జన్మదిన సందర్భంగా అతిథులు వేదికపై శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్ఎన్ఆర్, ఆశపు వీరేశ్వరరావు, పుణ్యవతి దంపతుల ఆశీస్సులతో జివిఎస్ఎన్ రెడ్డి సమర్పణలో డిఎన్‌రాజు ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ 'ప్రేమా నువ్వెక్కడ' టెలి ఎపిసోడ్‌కు ఎడిటింగ్ డిఒపి, సంగీతం అందించిన శ్రీగీతాప్రసాద్‌ను, నటించిన నటీనటులు చలసాని కృష్ణప్రసాద్, కోరుకొండ రంగారావు, ఎం.సనీత, కె.జోషిత,మాస్టర్‌విన్నకోట హర్ష, బండారురాము, రాజీవ్‌లనుమేకప్ అందించిన ధరణిధర్, అక్షర సారథి బిఎస్.చంద్రశేఖర్‌లను వేదికపై అతిథులు ఉచిత రీతన సత్కరించారు.

# మ్యాంగోస్టోర్‌ను ప్రారంభించిన అమేజాన్‌ఫ్రెష్

జగదాంబ, మే 18,ప్రభాతవార్త

అమేజాన్ ఫ్రెష్ ఇటీవల మ్యాంగోస్టోర్‌ను ప్రారంభించింది.అమేజాన్ ఫ్రెష్‌పై 20కి పైగా మామిడి పండ్ల రకాలతో, భారతదేశవ్యాప్తంగా ఉన్న కస్టమర్‌స బంగినపల్లి మామిడి పండ్లను ఎంతో ఆనందించారు. రత్నగిరి అలాఫన్సో, సింధూర, తోతాపురి, కేసర్‌లు ఈ సీజన్‌లో ఇతర ప్రసిద్ధిచెందిన మామిడి ఒర్లరకాలు, పండ్ల నాణ్యత, ఆరోగ్యం, భద్రతను నిర్ధారించడానికి, అమేజాన్‌ఫ్రెష్‌లో ఉన్న అన్ని మామిడి పండ్లు కార్బైడ్‌రహితంగా, సురక్షితంగా పండించబడ్డాయి. అవి కస్టమర్లను చేరుకోవడానికి ముందు కఠినమైన 4స్టెప్స్ నాణ్యతా తనిఖీ ప్రక్రియలకు గురయ్యాయని శ్రీకాంత్ శ్రీరామ్, డైరెక్టర్, అమేజాన్ ఫ్రెషన్ అన్నారు. ఈ వేసవిలో, అమేజాన్ ఫ్రెష్‌పై మామిడిపండ్లు, ఐస్‌క్రీమ్‌లు, పాల ఉత్పత్తులకోసం డిమాండ్ ఎంతగానో పెరిగిందని మేము తెల్సుకున్నామని, మ్యాంగో ఫ్లేవర్‌గల ఐస్‌క్రీంలు, మామిడి ఆధారిత డైరీ పానీయాలు (లస్సీ,యోగర్ట్, షేక్స్) ఐస్‌క్రీంలు,డైరీ పానీయాలశ్రేణులను విక్రయించే యూనిట్లలో సంవత్సరానికి 43శాతం ఇయర్ ఆన్ ఇయర్ పెంపుదలకలిగిందని వివరించారు.

# రాజకీయంగా విభేదించినా..అభివృద్ధికై సహకరించాలి!

## తాగునీరు, విద్యుత్, ఆరోగ్యం ప్రాధాన్యం - 'సర్వసభ్య'లో ఎంపిపి బడుగురమేష్

కొయ్యూరు, మే18, ప్రభాతవార్త



రాజకీయంగా ఎంత విభేదించినా మండలాభివృద్ధికై విపక్షాలు సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపిపి బడుగురమేష్ అభిప్రాయపడ్డారు. శనివారం మండలపరిషత్ కార్యాలయ సమావేశమ ందిరంలో సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఎన్నికలకోడ్ నిబం ధనలకు లోబడి నిర్వహించిన ఈ సమావేశంలో తాగునీరు, విద్యుత్, ఆరోగ్యంపై చర్చించారు. ఈ సంధర్భంగా ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు మాట్లాడుతూ–మండలంలోని ప్రతిపంచాయితీలోని అన్నిగ్రామాల్లో ఎటు వంటి రాజకీయవివక్షకు తావులేకుండా అభివృద్ధిపనులు చేస్తున్నట్టు వివరించారు. తాగునీరు కల్పనకై అధిక్రప్రా ధాన్యతనిస్తున్నట్టు, విద్యుత్‌లేని గ్రామాలకు విద్యుత్‌సౌకర్యం కల్పిస్తున్నట్టు, ప్రజారోగ్యంపై ప్రధానదృష్టి సారించి, వైద్యసిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తత చేస్తున్నట్టు వివరించారు. ఈ సంధర్భంగా శాఖలవారీగా నిర్వహించిన సమీక్షలో రాజేంద్రపాలెం వైద్యాధికారిణి డా.మనోజు మాట్లాడుతూ– మలేరియా ఎక్కువగా నమోదై గ్రామాల్లో విధిగా స్ప్రేయింగ్ చేస్తూ, ప్రత్యేకవైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. విద్యుత్‌శాఖ ఎయి నాగేశ్వర్రావు మాట్లాడుతూ–పివిటిజి గ్రామాలకుసైతం విద్యుత్‌సౌకర్య కల్పనకు స్థంభాలను నిర్మిస్తున్నట్టు వివరించారు. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు అనివార్యకారణాలతో హాజరుకాకపోవడంతో తాగునీటిపై సమస్యలను సభ్యులు తెలియజేయాలని ఎంపిపి కోరారు. జెజెఎం ద్వారా ఇంటింటికి కుళాయిలు నిర్మిస్తున్నట్టు, అలాగే తాగునీటిసమస్య ఉన్న గ్రామాలను గుర్తించామని, ఎన్నికలకోడ్ ముగిసాక పనులు చేపట్టడం జరుగుతుందని ఎంపిపి రమేష్ తెలిపారు. కార్యక్రమంలో వైస్ఎంపిపి అంబటినూకాలమ్మ, ఎంపిటిసిలు ఇరువాడసత్యవేణి, పిల్లాగంగాభవాని, వంతలకుమారి, రత్నం, కమటం అర్జమ్మ, సర్పంచ్‌లు రేగటిముసిలినాయుడు, దడాలరమేష్, చినతల్లి, సెగ్గెరమాదేవి, పాటిరత్నం, నేమానినూకాలమ్మ, మండలపరిషత్ ఎఒ బాలమురళీకృష్ణ, వ్యవసాయాధికారిణి ఉమాదే వి, ఇఒపిఆర్డీ ప్రసాద్, ఎస్ఎఒఐ జెఇ రామకృష్ణ, ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఒ రాజు, వెలుగుఎపిఎం ప్రసాద్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సునీత, బాలామణి, కనకమహాలక్ష్మి, అటవీశాఖ పెదవలస రేంజర్ జగదీష్, కొయ్యూరుఎఫ్ఎస్ఒ సింహాద్రి, పలువురు పంచాయితీకార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మాటలేతప్పా..చేతల్లో కానరాని 'పనులు'..!

## సర్వసభ్యసమావేశంలో అధికారులను నిలదీసిన ఎంపిటిసి సత్యవేణి

కొయ్యూరు, మే18, ప్రభాతవార్త



సమావేశల్లో అధికారులు మాటలు చెప్పడంతప్పా, చేతల్లోచూపించడం లేదని రావణాపల్లి ఎంపిటిసి ఇరువాడసత్యవేణి ధ్వజమెత్తారు. శనివారం మండలపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్యస మావేశంలో ఎంపిటిసి సత్యవేణి మాట్లాడుతూ–ప్రతీ సర్వసభ్యసమావేశంలో తాను ఎన్నో సమస్యలను లేవనెత్తుతున్నానని, అయితే అధికారులు సర్దిచెప్పి పంపుతున్నారని, అయితే అధికారులు ఇచ్చిన హామీలను ఏమాత్రం నెరవేర్చడంలేదని అన్నారు. తమ సెగ్మెంట్ పరిధిలోని బోయవూట, కొత్తవీధి గ్రామాలకు విద్యుత్‌సౌకర్యం కల్పించాలని ఎన్నోసార్లు మొరపెట్టినా విద్యుత్‌శాఖాధికారులు పట్టించు కున్న దాఖలాలు కనబడలేదని నిలదీసారు. దీనికి ఎంపిపి బడుగురమేష్ స్పందిస్తూ–ఈ గ్రామాలకు విద్యుత్‌స్థంభాల నిర్మించేందుకు అటవీశాఖ అనుమతులు లభించలేదని, ఉన్నతాధికారులకు కూడా నివేదించడం జరిగిందన్నారు. ఇంతటితో ఎంపిటిసి ఇరువాడసత్యవేణి సంతృప్తిచెందారు.

# విజయోత్సవానికై వైసిపి సిద్ధం..ఇది నిజం!

## కూటమి ఆశలు అడియాశలే - మండల వైసీపీనేతల ధీమా

కొయ్యూరు, మే18, ప్రభాతవార్త



విజయోత్స వానికై వైసిపి శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని, ఇందులో ఏమాత్రం అనుమానంలేదని, నూటి కినూరుపాళ్లు ఇది యధార్థమని ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, తదితర మండలవై సిపి నేతలు ధీమావ్యక్తం చేసారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ–ఈనెల13న జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సరళినిబట్టి విశ్లేషిస్తే, అభివృద్ధికి, సంక్షేమానికి ప్రజలు ప్రాధాన్యతనిచ్చి, ఓటుకై పోటెత్తారన్నారు. అందుకే పాడేరు నియోజకవర్గంలో పోలింగ్‌శాతం గణనీయంగా పెరిగిందన్నారు. పాడేరుఅసెంబ్లీలో మత్యరాస విశ్వేశ్వరరాజు, అరకుపార్లమెంటులో తనూజారాణి గెలుపుపై ఎటు వంటి అనుమానంలేదన్నారు. విశ్వేశ్వరరాజు కనీసం 7నుండి8వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తారని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో జగన్ మరలా సిఎంకావడం పక్కా అన్నారు. కూటమి పేరుతో ప్రతిపక్షాలు వేసిన ఎత్తులను ప్రజలే చిత్తుచేసారని, వైసిపికి ఓటేసి జగన్ పక్షాన నిలబట్టారని అభివర్ణించారు. ఐస్ఎంపిపి అంబటినూకాలమ్మ, ఎంపిటిసిలు పిల్లాగంగాభవాని, వంతలకుమారి, రత్నం, కమటం అర్జమ్మ, సర్పంచ్‌లు రేగటిముసిలినాయుడు, దడాలరమేష్, చినతల్లి, సెగ్గెరమాదేవి, పాటిరత్నం, నేమా నినూకాలమ్మ, పాటిశేఖర్, చెల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వాసవిమాత జయంతి కార్యక్రమాలు

విశాఖపట్నం, మే 18, ప్రభాతవార్త



శ్రీ కన్యకాపరమేశ్వరి మాతా ఆర్యవైశ్య సంక్షేమం సంఘం ఆధ్వర్యంలో శనివారం వాసవి మాత జయింతి కార్యక్రమాలు నిర్వహించారు. బర్మాకేంపు నందు శ్రీ నూకాంభికా ఆలయ ప్రాంగణంలో బుచ్చిబాబు అర్చకుల ఆధ్వర్యంలో వాసవిమాతకు విశేష పూజలు, కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు.శ్రీ అమ్మవారిని విశేష అలంకరణ చేశారు. ఈ పూజా కార్యక్రమంలో బి.నానాజీ, ఎస్ ఈశ్వరరావు, ఎస్.మురళీ, కె.ప్రకాష్, యువిఎస్ గుప్తా, సంఘ సభ్యులు పాల్గొన్నారు. పూజాకార్య క్రమానికి వచ్చిన అతిధులు బి.ముకుందరావు, బి.సంధ్యారాణి, పి.అప్పారావు, బి సతీష్, బి.శ్రీదేవి, పి.రమేష్, అప్పా రావు తదితరులు హాజరయ్యారు. అనంతరం 300మందికి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

# ఆచార్య జర్రా అప్పారావుకు 'చందు సాహిత్య పురస్కారం'

జగదాంబ, మే 18, ప్రభాతవార్త



ఆచార్య చందుసుబ్బారావు లిటరరీ, కల్చరల్ ట్రస్ట సాహిత్య సేవా పురస్కారం–2024 కు ఎయు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య జర్ర అప్పారావుకు ప్రదానం చేసారు. శనివారం పబ్లిక్ లైబ్రరీలోజరిగిన కార్యక్రమం ట్రస్ట్ చైర్మన్, యుపిఎస్సీ మాజీ సభ్యులు ఆచార్య కెయస్. చలం అధ్యక్షతన జరిగింది.ఆచార్య కెఎస్ చలం అధ్యక్షోపన్యాసం చేస్తూ ఆదివాసుల జీవిత చరిత్రను వెలుగులోకి తెచ్చిన ఆచార్య జర్రా అప్పారావుకు చందుసాహితీ పురస్కారం ఇవ్వడం గర్వకారణమన్నారు.ఒడిషా రాష్ట్రం నుంచి ఆదివాసీలపై రాసిన కవిత్వం ద్వారా నాలుగు జ్ఞానపీఠ్ అవార్డులు పొందారన్నారు.ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్సలర్ ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ జీవితంలో ప్రదానంగా తెల్సుకోవాల్సిన రెండు ముఖ్య విషయాలు పుట్టినరోజు గొప్పతనం, మనం ఎందుకు పుట్టామో తెల్సుకోవడం గొప్ప విషయాలన్నారు. సమాజంలో గుర్తింపును పొందడం కంటే పదవులు గొప్పవికాదని తెలిపారు.ఆచార్య జర్రా అప్పారావు గురించి ఆచార్య వెలమల సిమ్మన్న ప్రసంగిస్తు తెలుగు సాహిత్యాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్ళిన ఘనత ఆచార్య జర్రా అప్పారావుకే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ డిఆర్‌కె,రావు, మేడమస్తాన్‌రెడ్డి, డాక్టర్ డివిసూర్యారావు, అడపా రామకృష్ణ, జెకెడి ప్రసాద్, హనుమంతరావు పోతన, జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మూడు కొత్త రిఫ్రిజిరేటర్లను ప్రవేశపెట్టిన శామ్‌సంగ్

విశాఖపట్నం, మే 18, ప్రభాతవార్త

భారతదేశపు ప్రముఖ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్ వినియోగదారులు కోసం అనుకూలికరించదగిన ఎంపికలను అందించడం ద్వారా భారతీయ గృహాల జీవనశైలిని మెరుగుపరిచే లక్ష్యంతో మూడు కొత్త రిఫ్రిజేటర్‌లను ఆవిస్కరించింది ఈకొత్త రిఫ్రిజేటర్‌లను అవిష్కరించింది. ఈ కొత్త రిఫ్రిజిరేటర్‌లు శామ్‌శాంగ్ తాజా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పవర్డ్ ఇన్వర్టర్ కంప్రెసర్ టెక్నాలజీతో అమర్చబడి ఉన్నాయి శామ్‌సంగ్ కొత్త రిఫిఫ్రటిరేటర్‌లో ఏఐ ఇన్వర్టర్ కంప్రెసర్ మోటారు శక్తి సామర్థ్యాన్ని ఆప్టిమైజ్ చేయడం కొరకు సాంప్రదాయ అంతర్గత డిజైన్‌లో మార్పులు చేస్తుంది శామ్‌సంఘ్ ఎనిమిదివ తరం కంప్రెసర్ శీతలీకరణ సాంకేతికతో విప్లవాత్మక పురోగతిని సూచిస్తుంది. ఏఐ ఇన్వర్టర్ కంప్రెసర్ సెగ్మెంట్ లీడింగ్ 20 సంవత్సరాల వారంటీని కలిగి ఉంది ఇది మన్నికైన పనితీరు, అసాధా రణమైన శక్తి సామర్థ్యానికి హామీ ఇస్తుంది. కొత్త ఐఐ రిఫ్రిజటర్‌లు మూడు విభిన్న మోడళ్లలో అందుబాటులో ఉన్నాయి.

# రయ్... రయ్...

## అమీత వేగంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్న వైనం

యలమంచిలి, మే 17, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ద్విచక్ర వాహనాలకు జోరుకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ప్రధానంగా పట్టణంలోని మెయిన్ రోడ్డుపై ద్విచక్ర వాహనాలు రై రై అంటూ దూసుకుపోతున్నాయి వీటి అతివేగానికి ఎదురుగా వచ్చే వాహనాలు ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా కనబడుతున్నాయి పట్టణంలో కొద్ది రోజుల్లో జరిగిన సంఘటనలే దీనికి ఉదాహరణ యువత ద్విచక్ర వాహనంపై అతివేగంగా నడపడంతో ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించే వీలు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి వీటన్నిటికీ ప్రధాన కారణం అతివేగమే అతివేగాన్ని కళ్లెం వేయడానికి పోలీసులు సైతం వెనుగంజ వేస్తున్నారు. పోలీసు అధికారులు వాహనాలు తనిఖీ ప్రధానంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై దృష్టి సారిస్తున్నారే తప్ప అతివేగంగా వాహనాలు నడిపే వారి యువతను ప్రధానంగా వారికి వాహనాలను కొని ఇస్తున్న తల్లిదండ్రులకు కౌన్సిలింగ్‌లు కూడా తీసుకునే అవకాశం ఉంది కానీ అలా ఎవరూ చేయటం లేదు దీంతో యువత ద్విచక్ర వాహనాలను అధివేగంగా నడపడం పరిపాటిగా మారిపోయింది. వీరు అతికి వేగంగా వాహనాలు నడపడం వల్ల ఎదురుగుండా వచ్చే వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. పోలీస్ ఉన్నతాధికారులు పట్టణంలోని అతివేగంగా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా వ్యవహరించాలని ఎవరు పట్ల కరుణ చూపకుండా అందరిని ఒకే విధంగా చూస్తూ కఠిన చర్యలు తీసుకుంటే కొద్దిగా అన్న ప్రమాదాలను నివారించే అవకాశం ఉందని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇదేవిధంగా యలమంచిలి పట్టణంలో సెల్ఫ్ డ్రైవింగ్ పేరుతో కార్లను అద్దెకిచ్చేవారు క్రమేపి పెరిగిపోవడంతో వీటిని కూడా నియంత్రణలు చేయాలని కోరుతున్నారు. కార్లను సెల్ఫ్ డ్రైవింగ్ పేరుతో ఎవరికి పడితే వారికి ఇవ్వడం వల్ల యువతే ఎక్కువగా సెల్ఫ్ డ్రైవింగ్ పేరుతో వాహనాలను తీసుకుంటున్న వాహనాలకు ప్రమాదాలు జరుగుతున్న బయటికి రాకుండా సెటిల్మెంట్ దారులు సెటిల్ చేస్తున్న దాఖలాలు ఎక్కువగా కనిపిస్తు న్నాయి. పోలీస్ ఉన్నత అధికారులు ఆర్టీవో అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

# పాడేరులో భారీ వర్షం

పాడేరు, మే18, ప్రభాతవార్త



పాడేరు పట్టణంలో శనివారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకూ భారీ వర్షం కురిసింది. దీంతో రహదారులన్నీ వర్షం నీటితో నిండిపోయాయి. సుమారు గంటన్నర వరకూ కుండపోతగా కురిసిన వర్షంతో పాడేరు పట్టణం వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. కుండపోత వర్షంతో జనజీవనం స్తంభించుకు పోయింది.

# 13 కేజీల గంజాయితో ముగ్గురు అరెస్ట్

గొలుగొండ, మే 18, ప్రభాతవార్త

మండలంలో ఏటి గైరంపేట వద్ద 13 కేజీల గంజాయితో ముగ్గురు పట్టు పడ్డారని గొలుగొండ ఎస్సై కృష్ణారావు తెలిపారు. పల్సర్ బైక్ పై బ్యాగుల్లో తరలిస్తుండగా పట్టుకొని తనిఖీ చేయగా గంజాయి బయటపడింది అన్నారు. స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశామని పట్టుబడిన వారిలో చింతపల్లి మండలానికి చెందిన కిందేరి కేశవరావు, కిల్లో సుబ్బారావు, మిట్టి రెడ్డి శ్రీదేవి పట్టుబడ్డరన్నారు. వీరు వద్దనుండి బ్యాగుల్లో 13 కేజీలు గంజాయి, మూడు సెల్‌ఫోన్లు పల్సర్ బైకు స్వాధీనం చేసుకుందామన్నారు. కేసు నమోదు అనంతరం రిమాండ్‌కు తరలించామని ఎస్సై తెలిపారు.

# ఎలాంటి గొడవలు సృష్టించవద్దు

చింతూరు, మే18, ప్రభాతవార్త



అన్ని రాజకీయ పార్టీ నాయకులతో చింతూరు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో శనివారం సాయంత్రం మీటింగ్ పెట్టడం జరిగింది. ఈ మీటింగ్‌లో సీఐ గజేంద్రకుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎటువంటి రాజకీయ గొడవలు జరగకూడదని, ఎలక్షన్ రిజల్ట్ వచ్చేవరకు అదేవిధంగా ఎలక్షన్ రిజల్ట్ వచ్చిన తర్వాత కూడా గ్రామాల్లో ప్రశాంతమైన వాతావరణం ఉండేవిధంగా సహకరించాలని, ఎలక్షన్ రిజల్ట్ వచ్చిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు మీటింగ్ పెట్టవద్దని ఫైర్ క్రాకర్స్‌ను ఉపయోగించవద్దని తెలిపారు.

# పాయకరావుపేటలో ఘనంగా వాసవిమాత జయంతి వేడుకలు

పాయకరావుపేట, మే 18, ప్రభాతవార్త



పాయకరావుపేటలో ఘనంగా వాసవి మాత జయంది వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాసవి మాత జయంతి సందర్భంగా పాయకరావు పేట వాసవిక్లబ్, వనితాక్లబ్ ఆద్వర్యంలో స్థానిక చిత్రమందిర్ సెంటర్లో వాసవి మాతకు కుంకు మపూజ, అన్నదాన కార్యక్రమాన్ని సుమారు 2వేల మందికి నిర్వహించారు ప్రెసిడెంట్లు రాయపూడి జయప్రకాష్ ఏల్చూరి విజయ, కార్యదర్శులు వి.సత్యనారాయణ, ఏ పావని, కోశాధికారులు కే నాని, ఏ సుబ్బలక్ష్మీ, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# సీ క్యాడెట్ కార్ప్స్ క్యాంప్ కిక్ ప్రారంభం



విశాఖపట్నం,మే 18 ప్రభాతవార్త

సీ క్యాడెట్ కార్ప్స్ క్యాంప్ విశాఖపట్నం యూనిట్‌ని నౌసేనాబాగ్‌లో గల కెవి నంబర్ 1లో వేసవి శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ ఉత్తే జక రమైన ఈవెంట్ సముద్ర నైపుణ్యాలు, జట్టుకృషి సాం స్కృతిక మార్పిడిపై దృష్టి కేంద్రీకరించిన క్యాడెట్‌లు వారి నైపుణ్యాలు జ్ఞానాన్ని పరీక్షించడానికి రూపొం దిం చబడిన అనేక థ్రిల్లింగ్ కార్యకలాపాలు వ్యాయామాలలో పాల్గొంటారు. ఈశిబిరం పాల్గొనేవారిలో సముద్ర అ వగాహన, నాయకత్వం స్నేహాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. శబిరం యొక్క ముఖ్యాంశం సీ క్యాడెట్ కార్ప్స్ యొక్క వైవిధ్యం చేరికను జరుపుకునే ఒక శక్తివంత మైన సాంస్కృ తిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రదర్శనలు, సంతీతం, నృత్యం యొక్క గొప్ప సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.


## వార్త CLASSIFIEDS

### CHANGE OF NAME

★ I, KARUKU HEMANTH KUMAR S/O KARUKU SATYA RAO, R/O LIG-10, FNO 18, APHB COLONY, KOMMADI, VIZAG changing my name from KARUKU HEMANTH KUMAR to KARUKU HEMANTH SATISH KUMAR S/O KARUKU SATYA RAO henceforth being called as **KARUKU HEMANTH SATISH KUMAR** for all purposes. (Ro.No.7069)

★ I, KONATHALA SUBHA LAKSHMI W/O KONATHALA KRISHNA APPA RAO, R/O 17-2-37, KARRI PEDDHAYYA GARI STREET, GAVARAPALEM, ANAKAPALLI, changing my name from KONATHALA SUBHA LAKSHMI to KONATHALA NAGA SUBHA LAKSHMI W/O KONATHALA KRISHNA APPA RAO henceforth being called as **KONATHALA NAGA SUBHA LAKSHMI** for all purposes. (Ro.No.7354)

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు.

## సీతంలో ఘనంగా నేషనల్ టెక్నాలజీ డే-2024

మాధవధార, మే 18, ప్రభాతవార్త



స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజినీరింగ్ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యం లో నేషనల్ టెక్నాలజీ డే-2024ను ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జె.ఎన్.టి.యు-గురజాడ విజయనగరంకి చెందిన ప్రొఫెసర్ డా.ఎం. హేమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు సాధించిన సాంకేతికపరమైన విజయాలకు గుర్తుగా ఒక రోజు ఉండాలనే ఉద్దేశంతో ప్రతీ సంవత్సరం మే 11న ఈ టెక్నాలజీ డేను జరుపుకుంటామని చెప్పారు. మొట్ట మొదటి సారిగా 1998 మే 11న దేశంలో శక్తి-1 అణు క్షిపణిని రాజస్థాన్‌లోని పోక్రన్ ఆర్మీ టెస్ట్ రేంజ్ లో నిర్వహించి చరిత్ర సృష్టించారని ఆమె తెలిపారు. దేశ చరిత్రలో అది ఒక మైలురాయిగా మిగిలి పోయిందన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు రోజురోజుకూ టెక్నాలజీలో సరికొత్త ఆవిష్కరణలు జరుగు తున్నాయని, దేశ ప్రజల జీవన విధానంలో టెక్నాలజీ అనేది ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నదని ఆ సందర్భంగా వివరించారు. మన దేశ వెన్నెముక అయిన వ్యవసాయం, వైద్యం, పారిశ్రామిక వంటి వివిధ రంగాలలో టెక్నాలజీ ఎలా ఉపయోగ పడుతుందో వివరించారు. విద్యార్థులందరూ ప్రస్తుత టెక్నాలజీని అవగాహన చేసుకొని సక్రమమైన పద్ధతిలో దానిని ఉపయోగించుకొని సరికొత్త ఆవిష్కరణలు చెయ్యటం ద్వారా దేశాభివృద్ధి జరుగుతుందని సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీతం కళాశాల ప్రిన్సిపల్ డా.డి.వి.రామమూర్తి, ఇ.సి.ఇ విభాగాధిపతి డా.టి.డి.వి.ఎ.నాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీతంలో ఇన్నోవేట్ ఎక్స్- వేర్ ఐడియాస్ మీట్ మెంటర్షిప్‌పై సెమినార్

మాధవధార, మే 18, ప్రభాతవార్త



స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజి నీరింగ్ కళాశాలలో ఇన్నోవేషన్, మెంటర్షిప్ సం స్కృతిని పెంపొందించే ప్రయత్నంలో ఇన్నోవేట్ ఎక్స్-వేర్ ఐడియాస్ మీట్ మెంటర్షిప్ సెమి నార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు విశాఖ పట్టణంకు చెందిన శ్రీయాన్ ఇంజినీరింగ్ అసోసియేట్స్ మేనేజింగ్ పార్ట్నర్ హేమంత్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కుమార్ తన విస్తృతమైన అనుభవం, లోతైన అంతర దృష్టులతో వినూత్న ఆలోచనలను పెంపొందించడంలో, ఇంజినీరింగ్ భవిష్యత్తును రూపొందించడంలో మెంటర్షిప్ కీలక పాత్ర గుర్చి విద్యార్థులకు వివరించారు. సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యారంగం, పరిశ్రమలలో సహకార ఆవిష్కరణ, ప్రాముఖ్యతపై తన అమూల్యమైన ఆలోచనలను పంచుకున్నారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ కుమార్ వంటి వ్యవస్థాపకుల ప్రసంగా లను విద్యార్థులకు ప్రయోజనాత్మకమని, సీతం తమ విద్యార్థుల శ్రేయస్సు కోసం ఇటువంటి ప్రయోజ నాత్మక కార్యక్రమాలను నిర్వహిస్తుందని, విద్యార్థులు సద్వినియోగించుకోవాలని కోరుతూ ఈ కార్యక్ర మాన్ని నిర్వహించిన సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా.జి.రవి కిషోర్ మరియు సివిల్ విభాగాన్ని అభి నందించారు. సివిల్ ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్, ఐఐసి సభ్యుడు జి.గౌతమ్‌కుమార్, అధ్యాపకులు, సీతం ఔత్సాహిక విద్యార్థులతో పాటు హాజరు కావడం సెషన్‌కు చైతన్యాన్ని జోడించింది. వారి చురుకైన భాగస్వామ్యం ఆవిష్కరణ, సహకార సంస్కృతిని పెంపొందించడం పట్ల విద్యాసంస్థల నిబద్ధతను నొక్కి చెప్పింది. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజినీరింగ్ అధ్యాపకులు, పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన హోంగార్డుకు ఆర్థిక సహాయం

అనకాపల్లి, మే 18, ప్రభాతవార్త



పాడేరు పోలీస్ స్టేషన్ నందు హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన హోంగార్డ్ ఎం.రామలింగంకు ఉమ్మడి విశాఖ పట్నం జిల్లాలో విధులు నిర్వహి స్తున్న హోంగార్డులు ఒక రోజు డ్యూటీ అలవెన్స్ రూ.3,86,240 చెక్‌ను తన కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఎస్ఆర్ జిల్లా, పాడేరు పోలీస్ స్టేషన్ హోంగార్డుగా ప్రశంసాపూర్వకమైన విధులు నిర్వహిస్తూ, పోలీసు శాఖకు సేవలు అం దించిన హోంగార్డు ఎం.రామలింగంను అభినందించారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పనిచేస్తున్న హోంగార్డు ఎవరైనా విధి నిర్వహణలో మరణించిన లేదా పదవీ విరమణ పొందిన వారికి ఆర్థికంగా ఆదుకునేందుకు అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే ఒక రోజు డ్యూటీ అలవెన్స్‌ను ఆర్థిక సహాయంగా అందచేయడం అభినందనీ యమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయ భాస్కర్, ఏ.ఓ బి.శారద, కార్యాలయ సిబ్బంది వరలక్ష్మి, రాజేష్ పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారి ఉత్సవాలు

అనకాపల్లి, మే 18, ప్రభాతవార్త



శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం సం పూర్ణ వైశాఖ మాస శుద్ధ దశమి శని వారం ఆలయంలో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినం మహోత్సవాల ఘనంగా జరిగాయి. తెల్లవారుజామున అమ్మవారి పల్లకి ఊరేగింపు, అమ్మవారి నామ భజన సంకీర్తనలతో, మేళ తాళా ములతో వైభవంగా తిరువీధి మహో త్సవం జరిగింది. నిత్య ప్రార్థనలు, గోపూజ, శ్రీ నగరేశ్వర స్వామి శ్రీ జనార్ధన స్వామి వారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. ఆలయ ముఖ మండపంలో శ్రీ అమ్మవారి ఉత్సవ మూర్తికి భక్తులచే ధాన్యాభిషేకం, శ్రీ అమ్మవారికి లక్ష మల్లెపూలతో అర్చన, సామూహిక లలిత సహస్ర నామ స్తోత్ర పారాయణం, పేద మహిళలకు చీరల పంపిణీ, అన్నదానం, అమ్మవారికి 102 రకాల స్వీట్లతో నివేదన, శ్రీ అమ్మవారికి ఊంజల్ సేవ, అమ్మవారి జీవిత చరిత్ర కోలాట నృత్య నాటక రూప ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బిల్లపాటి కృష్ణకుమార్, కార్యదర్శి, కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ పుప్పల శ్రీనివాసరావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సోమలింగపాలెం గ్రామాన్ని సందర్శించిన పరవాడ డి.ఎస్.పి సత్యనారాయణ

యలమంచిలి, మే 18, ప్రభాతవార్త



సోమలింగపాలెం గ్రామాన్ని పరవాడ డి.ఎస్.పి సత్యనారాయణ సందర్శిం చారు. ఈ సందర్భంగా గ్రామంలో గల పెద్దలతో సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి సత్య నారాయణ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగి సిందని ఓట్ల లెక్కింపు వచ్చే నెల 4న జరుగుతుందని ఆ సమయంలో గానీ ముందుగా గానీ గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రజలందరూ ఐక్యతతో ఉండాలని సూచించారు. ఎవరైనా దురుసుగా ప్రవర్తించినచో గ్రామపెద్దలే వారిని వారించాలని కోరారు. ఎటువంటి కేసు నమోదైన కఠినంగా వ్యవహరిస్తామని సూచించారు. కౌంటింగ్ జరిగే రోజున గ్రామంలో ఎటువంటి ర్యాలీలు సమావేశాలు ఏర్పాటు చేయరాదని సూచించారు. దీనికి గ్రామంలో గల ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై సింహాచలం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారికి కుంకుమ పూజలు

నక్కపల్లి, మే 18, ప్రభాతవార్త



మండలంలోని నక్కపల్లి పట్టణంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా పెద్దఎత్తున పట్నంలోని అమ్మవారికి విశేష అలంకరణతో భక్తులు ద్రవ్యార్చనం చేసి పెద్ద ఎత్తున కుంకుమ పూజలు నిర్వహించారు. ముందుగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్నంలోని అమ్మవారి నగర సంకీర్తన కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. ఈ పూజా కార్యక్రమం లకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదం అంద జేశారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సురేష్, కొత్త సందీప్, నున్న నరసింహమూర్తి, గుప్త మామిడి తాతాజీ, నున్న కాశీ విశ్వనాథ్, నున్న సత్తి కొండ, కొత్త రాము, కొత్త శ్రీనివాస్, భగవాన్, సత్యేంద్ర, నున్న వాసు, విశ్వేశ్వరరావు, నున్న మన్యం తదితరులు ఉన్నారు.



## అరకులోయలో నేటి నుండి శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవాలు

### స్వామి కళ్యాణానికి ఏర్పాట్లు -ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సాంస్కృతి కార్యక్రమాలు వాయిదా -జూన్ 15 తరువాత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ

అరకులోయ, మే 18, ప్రభాతవార్త



అరకులోయలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నేటి నుండి శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవాలు ఘనంగా జరగనున్నాయి. ఈ మేరకు స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించేందుకు ఆలయ, ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసింది. అయితే ఎన్నికల కోడ్, 144 సెక్షన్ అమలు లో ఉన్నందున, జిల్లా ఉన్నత అధికారులు ఆదేశాలు, సూచనలు మేరకు 19, 20, 21వ తేదీలలో మూడు రోజులు పాటు జరగాల్సిన సాంస్కృతిక కార్యక్రమాలు (స్టేజి ప్రోగ్రాం)ను మాత్రం తాత్కాలికంగా వాయిదా వేస్తూ, వచ్చే నెల జూన్ 15వ తేదీ తరువాత నిర్వహించేందుకు కమిటీ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా ఆలయ, ఉత్సవ కమిటీ నాయకులు మాట్లాడుతూ శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవంను నేడు యధావిధిగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అయితే ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సంస్కృతిక కార్యక్రమాలను మాత్రం తాత్కాలికంగా వచ్చే నెలకు వాయిదా వేసినట్లు తెలియజేశారు. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి ఆలయ, ఉత్సవ కమిటీకి సహకరించగలరని కోరారు. అలాగే నేటి సాయంత్రం శ్రీ వెంకన్న ఆలయ ప్రాంగణంలో జరగబోయే స్వామి వారి కల్యాణ మహోత్సవంలో భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ, ఉత్సవ కమిటీలు విజ్ఞప్తి చేశాయి.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : పరవాడ డి.ఎస్.పి సత్యనారాయణ

యలమంచిలి, మే 18, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణ పోలీస్ స్టేషన్లో పరవాడ డిఎస్పి సత్యనారాయణ పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఒకటి రెండు చోట్ల చిన్న చిన్న సంఘటనలు జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని అన్నారు. పోలింగ్ పూర్తయిన తర్వాత ఎటువంటి ఘర్షణ వాతావరణం లేకుండా ఉండేందుకు గ్రామీణ ప్రాంతాల్లో పట్టణాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రేంజ్ డీఐజీ విశాల్ గున్ని, జిల్లా ఎస్పీ మురళీకృష్ణ, ఆదేశాల ప్రకారం పరవాడ డీఎస్పీ పరిధిలో గల పెందుర్తి యలమంచిలి రాంబిల్లి మునగపాక అచ్యుతాపురం మండలాల్లో గల గ్రామాలలో ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో పోలింగ్ జరిగిన రోజున ఏమైనా చిన్న చిన్న మనస్పర్థలు ఉంటే ఆరోజు తోటే మర్చిపోవాలని వాటిని మరలా పున్నాగతం కాకుండా చూసుకోవాలని ప్రధాన రాజకీయ పార్టీలను ప్రజలను కోరారు. బైండోవర్ కేసులు నమోదు చేసిన వారు ఎటువంటి ఘర్షణలకు పాల్పడరాదని వారు ఎటువంటి ఘర్షణలోనైనా ఉంటే వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు గ్రామీణ ప్రాంతాల్లో అమ్మవారి పండగ చేసుకోవచ్చని స్టేజ్ ప్రోగ్రాంలో అనుమతి లేదని తెలిపారు. ప్రధానంగా బాణాసంచా కాల్చరాదని ప్రత్యేకంగా తెలిపారు. ఎక్కువ మొత్తంలో బాణాసంచా తయారు చేసేవారు తప్పకుండా వారు ఎవరికైనా అమ్మదలుచుకుంటే ముందస్తుగా అనుమతి పొందాలని తెలిపారు. ఆరో అనుమతి లేనిదే ఎటువంటి కార్యక్రమం చేపట్టరాదని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో వచ్చే నెల నాలుగో తారీఖున కౌంటింగ్ అయిన తర్వాత కూడా గ్రామాలలో ఎటువంటి సమావేశాలు సభలో ర్యాలీలు ఏర్పాటు చేయరాదని అన్నారు. అట్లా ఎవరైనా ఏర్పాటు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారులు ఆదేశానుసారం ప్రతి గ్రామంలోనూ పోలీస్ బందోబస్తు ఏర్పాటు అధికారులు ఆదేశాను సారం ప్రతి గ్రామంలోనూ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డిఎస్పి సత్యనారాయణ తెలిపారు. పోలీసులకు ప్రజలు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ పాపి నాయుడు రూరల్ ఎస్సై సింహాచలం పాల్గొన్నారు.

## యువ ఐ.ఏ.ఎస్ నరేంద్ర పడాల్‌కు ఘనంగా అభినందన సభ

హుకుంపేట, మే 18, ప్రభాతవార్త



మండలంలోని అండిభ పంచాయితీ అండిభ గ్రామంలో ఇటీవల సివిల్స్ లో545 ర్యాంక్ సాధించిన యువ ఐ.ఏ.ఎస్ చిట్టపులి నరేంద్ర పడాల్‌కు స్వగ్రామంలో బంధువులు, ఉద్యోగులు, గ్రామ ప్రజలు రాజకీయ ప్రముఖులు కలిసి శనివారం ఘనంగా సన్మానించారు. గిరిజన థింసా నృత్యాలు, డప్పు వాయి ద్యాలతో స్వాగతం పలికి ఘనంగా అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో దుశ్శాలువాలు, పూల బొకేలతో ఘన సన్మానం చేశారు. ఈ అభినందన కార్యక్రమంలో యువ ఐ.ఏ.ఎస్ నరేంద్ర పడాల్ మాట్లాడుతూ గట్టిగా లక్ష్యం నిర్దేశించుకుంటే సాధారణ మార్కులు సాధించిన వారుకూడా ఐ.ఏ.ఎస్ అవ్వగలరని, పెద్ద లక్ష్యం మనకు భయ పెడుతోందని ఐనా వెను తిరగకుంటే విజయం సాధ్యమన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే లకే రాజారావు మాట్లాడుతూ నేటి యువత తాత్కాలిక ప్రయోజనాలకన్నా భవిష్యత్ కోసం ఆలోచించాలని భావోద్వేగాలకు లోను కాకుండా నిగ్రహంతో ఉండాలని సూశించారు. ఒకటికి రెండుసార్లు, ప్రతినిస్తేనే విజయం సాధ్యమని యువతకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హుకుంపేట మండల పరిషత్ వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు, అండిభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, బీఎస్ పీ నాయకులు సుర్ల అప్పారావు, చీకుమద్దుల సర్పంచ్ సూకూరు బొంజన్న దొర, గన్నేరు పుట్టు మాజీ సర్పంచ్ సూడిపల్లి లక్ష్మీ ప్రమీల, యువ ఐ.ఏ.ఎస్ తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ దాల్ పడాల్, విజయ భారతి, హెచ్ ఎం.తామర్ల నాగేశ్వరరావు, ఈఈ కొండయ్య పడాల్, వైస్ సర్పంచ్ పాడి రాజారావు, మత్స్య కొండమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ సివ్వేరి సత్యనారాయణ, స్టెమ్స్ ప్రతినిధి పాడి నర్సింహా మూర్తి, తమర్బ చిట్టి పడాల్, పెంటు పడాల్, రవీంద్ర పడాల్, దేవి నాయుడు, సాయి ప్రసాద్, మహేష్ బాబు, బాబూరావు, బాలకృష్ణ, రాంబాబు, మహిళలు భూ లక్ష్మీ, నీలవేణి, లక్ష్మీ, పుణ్యవతి, అభిలాష, కొండమ్మ, వరహాలమ్మ, కొండమ్మ, కాసులమ్మ, అనూష తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

### గర్జనలకు వెళ్లకుండా సోదర భావంతో మెలగండి : యలమంచిలి సీఐ గపూర్

మునగపాక, మే 17, ప్రభాతవార్త



ఈనెల 13న జరిగిన ఎన్నికలలో మండల ప్రజలు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నందుకు యలమంచిలి సిఐ గఫూర్ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో ఏ విధమైన అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా ఆయా గ్రామ పెద్దలు, రాజకీయ పార్టీల నాయ కులు ఉద్రిక్తతలకు తావివ్వకుండా ప్రశాంత ఓటింగ్కు సహకరించడం అభినందనీయ మన్నారు. అయితే జూన్ 4వ తేదీ వరకు ఈ ప్రశాంత వాతావరణం కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సమయంలో ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ముఖ్యంగా యువకులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలోకి పోకుండా జాగ్రత్త వహించాలని ఆయన హెచ్చరిం చారు. మండలంలోని ఉమ్మలాడ గ్రామంలో శనివారం ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత సుమారు పది రోజులు వరకు ఘర్షణలు తలెత్తే గ్రామాల్లో 144 యాక్షన్ అమలులో ఉంటుందని ప్రజల ఈ విషయాన్ని గమనించి ఏ విధమైన కొట్లాటలకు పోవద్దని ఆయన సూచించారు. చట్టాన్ని అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.

## కొరుప్రోలుకు జూనియర్ కళాశాలలో సీట్లు భర్తీ ప్రక్రియ

ఎస్.రాయవరం, మే 18, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా, ఎస్.రాయవరం మండలం, కొరుప్రోలు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జూనియర్ కళాశాలలోసీట్ల భర్తీ ప్రక్రియ ప్రారంభమైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ సకురు సత్యన్నారాయణ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేఖరులకిచ్చిన సమాచారం మేరకు ప్రభుత్వం ఈ విద్యాసంవత్సరం నుండి కొరుప్రోలు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను అప్ గ్రేడ్ చేస్తూ జూనియర్ కళాశాల మంజూరు చేసిందని, జూన్ 1వ తేదీ నుండి కళాశాల తరగతులు ప్రారంభమవుతాయన్నారు. ఈ విద్యా సంవత్సరం లో ఎంపిసి, బైపిసి కోర్సులు ప్రారంభమవుతున్నాయన్నారు. ఈ కోర్సుల్లో మెరిట్, రిజర్వేషన్ల ఆధారంగా ఎంపిక జరుగుతుం దన్నారు. ఒక్కో కోర్సుకి నలభైమంది విద్యార్థులు మాత్రమే అనుమతి ఉందన్నారు. ప్రభుత్వం అధ్యాపకుల నియామకం చేపడుతుందన్నారు. దార్లపూడి, పెద గుమ్ము లూరు, తిమ్మాపురం, కొరుప్రోలు, పెదఉప్పలం, గుడివాడ తదితర జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థుల్లో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించి, ప్రతిభ చూపిన వారికి అవకాశముంటుందన్నారు. ఈ నెల మొదటి వారం నుండి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, ఇప్పటికే నలభై సీట్లు భర్తీకి విద్యార్థులు ధరఖాస్తు చేశారన్నారు. మిగిలిన సీట్లకై ఆసక్తి కలవారు కొరుప్రోలు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడిని నేరుగా సంప్రదించాలని సూచించారు.

## కొణతాలను కలిసిన కల్లేపల్లి

నక్కపల్లి, మే 18, ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ మంత్రి ప్రస్తుత అనకాపల్లి జనసేన అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణను టీడీపీ జిల్లా సీనియర్ నాయకులు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు కల్లేపల్లి చిన్న అప్పలరాజు (బాబ్జి రాజు) శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో ఆయనను కలిసిన బాబ్జి రాజు పాయక రావుపేట నియోజకవర్గంలో టీడీపీ విజయం సాధిస్తుందని మంచి మెజార్టీ వస్తుందని చెప్పడంతో పార్టీ వర్గాలను బాబ్జి రాజును అభినందించారు.

## 25న నక్కపల్లి మండల పరిషత్ సమావేశం

నక్కపల్లి, మే 18, ప్రభాతవార్త

నక్కపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 25వ తేదీన మండల పరిషత్ సమావేశ మందిరంలో జరగనున్నదని ఎండిఓ వి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మండల స్థాయిలో ఉన్న అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, పిఎసిఎస్ అధ్యక్షులు హాజరుకావాలని ఆ ప్రకటనలో తెలిపారు.

## తగరపువలస సాయి రవీంద్ర స్కూల్లో ఉచిత నేత్ర వైద్య శిబిరం

భీమునిపట్నం, మే 18, ప్రభాతవార్త



భీమిలి నీడి వెల్ఫేర్, వెంపాడ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో తగరపువలస సాయి రవీంద్ర స్కూల్లో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. మొత్తం 160 మందికి ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 40 మందికి ఆపరేషన్ చేయవలసి ఉందని వైద్యులు తెలిపారు. వీరందరికీ శంకర్ ఫౌండేషన్ నేత్ర వైద్యశాలలో ఉచితంగా ఆపరేషన్ నిర్వహించడంతో పాటు, భోజన సౌకర్యం కల్పిస్తామని శంకర్ ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ శిబిరంలో పాల్గొన్న వారిలో కళ్ళజోడు అవసరమైన వారందరికీ భీమిలి నీడి వెల్ఫేర్, వెరాడా వెల్ఫేర్ సొసైటీ తరుపున ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంపాడ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డా.వెంపాడ శ్రీనివాస్ రెడ్డి, స్కూల్ కరస్పాండెంట్ బోగెల కృష్ణ, భీమిలి నీడి వెల్ఫేర్ ప్రతినిధి స్కూల్ ప్రిన్సిపల్ వాండ్రసి సతీష్, శంకర్ ఫౌండేషన్ డా.గంగాధర్, క్యాంప్ కో-ఆర్డినేటర్ వై పైడ్రాజు, నర్సింగ్ స్టాఫ్ ఉష, పవిత్ర, స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

## తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైన ఏపీ ఈఏపీ సెట్ పరీక్షలు

భీమునిపట్నం, మే 18, ప్రభాతవార్త

తగరపువలస అవంతి కళాశాలలో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఏపీ ఈఏపీ సెట్ ఆన్ లైన్ పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలను ఈ నెల 18 నుండి 23 వరకూ ఆరు రోజులు పాటు ఈ పరీక్షలను ఉదయం 9 గంటల నుండి 12గంటల వరకూ అలాగే మధ్యాహ్నం 2:30 గంటల నుండి 5:30 గంటల వరకూ నిర్వహిస్తామని, పరీక్షకు గంటన్నర ముందే విద్యార్థులను పరీక్షా కేంద్రము లోపలికి పంపించడం జరుగుతుంది. నిమిషం ఆలస్యమైనా అనుమతించడం లేదు. ఈ పరీక్షకు హాజరగు అభ్యర్థులు తమతో పాటు హాల్ టిక్కెట్, ఫోటో గుర్తింపు కార్డు తీసుకొని రావాలన్నారు. అలాగే ఎలక్ట్రానిక్ వస్తువులు అయినా సెల్ ఫోన్, స్మార్ట్ వాచీలను మరే ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రానికి తీసుకు రాకూడదని, విద్యార్థులకు అన్నిరకాల సౌకర్యాలను పరీక్షా కేంద్రములో ఏర్పాటు చేయడం జరిగిందని అవంతి కళాశాల డైరెక్టర్ డా.ఏ.చంద్ర శేఖర్, ప్రిన్సిపాల్ డా.బి.మురళి కృష్ణ తెలిపారు. మొదటి రోజు పరీక్షలకు 175 మంది విద్యార్థులు హాజరయ్యారని పేర్కొన్నారు.

## చినదొడ్డిగల్లు గ్రంథాలయంలో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్

### రిసోర్స్‌పర్సన్ దాడి స్వరూప్

నక్కపల్లి, మే 18, ప్రభాతవార్త



విద్యార్థులు వేసవి విజ్ఞాన శిబిరం సద్వినియోగం చేసుకోవాలని రిసోర్స్ పర్సన్ దాడి స్వరూప్ సూచించారు. వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖా గ్రంథాలయంలో శనివారం గ్రంథాలయాధికారి కె.జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరం కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా దాడి స్వరూప్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వరూప్ విద్యార్థులకు ఆంగ్ల భాషపై మెళుకువలు, అర్థాలు, ఆంగ్లంలో మాట్లాడటం, ఆంగ్లభాషతో విద్యార్థులచే కథలు పుస్తకాలు చదివించడం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వి. రవణమ్మ, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాడేరులో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

పాడేరు, మే18, ప్రభాతవార్త



శ్రీ వాసవి మాత జయంతి పురస్కరించుకుని అల్లూరి జిల్లా పాడేరు పట్టణంలో గల శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయంలో కొలువుదీరి ఉన్న శ్రీ వాసవి మాత విగ్రహానికి వాసవి క్లబ్, పాడేరు హిల్స్ అండ్ వనిత మాంబ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు పాలాభిషేకం నిర్వహించి వాసవిమాత జయంతి వేడుకలను శనివారం నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సుబ్బారావు, ఆదిత్య, వాచ్ హిల్స్ శ్రీనాథ్ శ్రీను, శ్రీనాథ్ కొండాజి, పుట్ట సంతోష్ పుట్టా రమేష్, వనిత మదమాంబ, ఎస్.శిరీష ఎస్.మని, ఎస్.శ్రావణి, ఎస్కె.రూపావతి, క్లబ్ సభ్యులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

### వాసవి క్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో..

అలాగే వాసవి మాత అమ్మవారి జయంతి సందర్భంగా పాడేరు పట్టణంలో వాసవి క్లబ్, వనిత క్లబ్ సభ్యులు వాసవిమాతా చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి (ఎన్) ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఉడా త్రినాధ రావు, వైస్ గవర్నర్ సత్యవరపు సోమరాజు, వాసవి (ఎన్) ఉప్పల వెంకటరత్నం (ఐపిసి) వాస్వియన్ దోకుపర్తి అప్పలరాజు(డివిఎన్ మూర్తి) వాసవి క్లబ్ ప్రెసిడెంట్ డి.వీర్రాజు, వాసవి వనితలు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీని కరిచిన విషపురుగు.. నిలకడగా ఆరోగ్యం

గొలుగొండ, మే 18, ప్రభాతవార్త



మండలంలో రామచంద్రపురం గ్రామానికి చెందిన కోలా రాంబాబు ఉపాధి పని చేస్తుండగా విషపురుగు కలిసి హస్తవ్యస్తతకు గురయ్యాడు. గ్రామ సమీపంలో కొండపోడులో పనిచేస్తుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. తీవ్ర నొప్పితో బాధపడుతుడటంతో తక్షణమే రాంబాబును కృష్ణదేవి పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ప్రమాదం ఏమీ లేదని ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఉపాధి పని చేస్తుండగా ఈ ప్రమాదం జరగడంతో ఉపాధి హామీ సిబ్బంది తక్షణమే స్పందించి ఆసుపత్రికి తరలించారు.



## గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం

గొలుగొండ, మే 18, ప్రభాతవార్త

గొలుగొండ శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రంథాలయ అధికారి రాజబాబు ఆధ్వర్యంలో స్థానిక విద్యార్థులను గ్రంథాలయానికి రప్పించి బోధన అంశాలను వివరించారు. వేసవిలో ఆటవిడుపు కాకుండా విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపే విధంగా ఈ శిబిరంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. చదవడం రాయడం క్విజ్ పోటీలతో పాటు పలు అంశాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం లో గ్రంథాలయ అధికారితో పాటు స్థానిక విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూములను పరిశీలించిన వైఎస్ఆర్సీపీ జనరల్ ఏజెంట్ కూడా సురేష్ కుమార్

పాడేరు,మే18,ప్రభాతవార్త



స్థానిక డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పాడేరు,అరకు నియోజకవర్గాల స్ట్రాంగ్ రూములను వైఎస్ఆర్సీపీ జనరల్ ఏజెంట్ రాష్ట్ర ఎస్టీ సెల్ సం యుక్త కార్యదర్శి కూడా సురేష్ కుమార్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూముల మూడంచెల భద్రత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సార్వత్రిక ఎన్నికలు-2024 సజావుగా జరుగుటకు సహకరించిన జిల్లా ఎలక్షన్ అధికారి వారి కి, రిటర్నింగ్ అధికారి వారికి అన్ని పార్టీల నాయకులకు ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. జూన్ 4న జరుగబోవు కౌంటింగ్ ప్రక్రియతో వైఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు అత్యధిక మెజారిటీతో గెలువబోతున్నారని గెలిచిన ఆనందాన్ని పంచుకునేందుకు పార్టీ తరపున నాయకులు కార్యకర్తలు అభిమానులు పాడేరు జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు.

# నవధన్యాలు సాగుతోనే భూసారం పెంపు

వేపాడ, మే 18, ప్రభాతవార్త



రైతులందరూ నవధాన్యాలను సాగు చేసినప్పుడే భూసారం పెరుగుతుందని ఐసిఆర్‌పిజి రామస్వామి నాయుడు సూచించారు. వీలుపర్తి క్లస్టర్ పరిధిలోని నీలకంఠరాజపురం గ్రామంలో శనివారం నవధాన్యాల ప్యాకెట్లను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ రైతుల వద్ద ఉన్న మినుము, పెసలు, ఉలవలు, నువ్వులు, కందులు విత్తనాలతో పాటు కాయగూర విత్తనాలు చిరుధాన్య విత్తనాలను అదేవిధంగా జీలుగ, జనుము, వరికి ముందు తొలకరిలో సుమారుగా 24 నుంచి 30 రకాల విత్తనాలు ఎకరాకు పది నుంచి 12 కిలోలు విత్తనాలు చేసినట్లయితే భూమిలో ఉండే పోషకాలు పెంచడంతో పాటు పంటకు అవసరమయ్యే పోషకాలను ముందుగా సిద్ధం చేసుకోవడానికి వీలుగా ఉంటుందని సూచించారు.

# ఘనంగా లక్ష్మీగణపతి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

శృంగవరపుకోట, మే 18, ప్రభాతవార్త



మండలంలని బొడ్డవర గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మిగణపతి ఆలయ 15వ వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు శనివారం అత్యంత ఘనంగా జరిగాయి. ఉదయం ఏడు గంటల నుంచి 12 గంటల వరకు స్వామి వారికి అబిషేకాలు హోమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వహించిన పూజా కార్యక్రమాలన్ని అర్చకులు నాయిశర్మ ఆధ్వర్యంలో జరిగాయి. అనంతరం మధ్యాహ్నం ఆలయం వద్ద భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మొత్తం మీద లక్ష్మి గణపతి ఆలయ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.

# జోరుగా బెట్టింగులు

సాలూరు, మే 18, ప్రభాతవార్త



ఎన్నికల ఓట్ల లెక్కింపు తేదీ దగ్గర పడుతుండటంతో సాలూరు నియోజకవర్గంలో కాయ్ రాజా కాయ్ అంటూ బెట్టింగ్‌లు జోరు కొనసాగుతున్నాయని ఎక్కడపడితే అక్కడ చర్చ జరుగుతుంది. ప్రధాన పార్టీలైన వైసీపీ అభ్యర్థి పీడీక రాజన్నదొర అలాగే టీడీపీ కూటమి అభ్యర్థి గుమ్మడి సంద్యారాణి గెలుపుపై లక్షలు పందాలు వేసుకున్నట్లుగా సమాచారం. ఇందులో వైసీపీ నాయకులు తమ పార్టీ ప్రజలకు చేసిన మంచి గెలిపిస్తుందని ఐదోసారి కూడా రాజన్నదొర ఎమ్మెల్యేగా గెలిచి తీరుతారని వారు ధీమాగా ఉంటే ఇంతవరకు ఎమ్మెల్యే పదవిని నోచుకోని సంద్యారాణి ఒకసారి చాన్స్ ఇచ్చి ప్రజలు గెలిపిస్తారని టీడీపీ శ్రేణులు బలంగానే నమ్ముతున్నారు. ఇందుకే బెట్టింగ్ రాయుళ్ళు వైసీపీ అభ్యర్థిపై ఒక లక్ష రూపాయలు పందెం కాస్తుంటే టీడీపీ అభ్యర్థిపై 80 వేలు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా కొన్ని లక్షలు పందాలు వేసినట్లు పలువురు కోడై కూస్తున్నారు. ఇరువైపులా బెట్టింగ్ కానీవరు ఒక నమ్మకమైన వ్యక్తి వద్ద పత్రాలపై సంతకాలు పెట్టి వారు పందెం కాసిన నగదు కూడా అతని వద్ద ఉంచుతున్నట్లుగా ఏముగ్గురు కలిసిన ఇదే మాట్లాడుకుంటున్నారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా జోరుగా బెట్టింగ్‌లు సాగుతున్నట్లు సమాచారం. ఏదిఏమైనా వచ్చే నెల నాలుగో తేదీన ఎవరు గెలుస్తారో అని ఉత్కంఠతకు తెరపడుతుంది. అంతవరకు ఈ బెట్టింగ్ రాయుళ్ళు కాయ్‌రాజా కాయ్ అంటూ ఎవరు పందెం వేస్తారా అని అన్వేషణ కొనసాగిస్తూనే ఉంటారన్నది జగమెరిగిన సత్యం.

# ఏటవాలు కటింగ్ ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

పాచిపెంట, మే 18, ప్రభాతవార్త



పాచిపెంట ముఖద్వారం నుంచి పాత బస్టాండ్ వరకు నూతనంగా నిర్మాణం చేపట్టిన సిసి రోడ్డు పాత బస్టాండ్ వద్ద అదేవిధంగా లూదరన్ చర్చి వద్ద సిసి రోడ్డు చివర్లో ఏటవాలుగా కటింగ్ ఉండటం వలన వచ్చిపోయే వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతూ రాత్రి సమయంలో ప్రమాదాలకు గురవుతున్నారని పలువురు వాపోయారు. ఈ రహదారి గుండా నిత్యం పాచిపెంట మండల కేంద్రం కావటంతో మండలంలో గల వివిధ గ్రామాల నుంచి అదేవిధంగా మండల కేంద్రంలో పని చేస్తున్న ఉద్యోగులు వివధ ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తూ ఉంటారు. పాచిపెంట బీసీ కాలనీ నుంచి శివాలయం వరకు నిర్మాణం చేపట్టేన సిసి రోడ్డు కూడా అదే పరిస్థితిలో ఉండటం వల్ల ప్రయాణీకులు ఇబ్బందులు గురవుతున్నారు. పాచిపెంట ముఖ ద్వారం నుంచి కోటి కాళ్ళవలస జంక్షన్ వరకు మంజూరైన బీటీ రోడ్డు భాగంగా ఈ సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. పాచిపెంట పాత బస్టాండ్ వరకు వర్షకాలంలో గోతుల్లో నీరు నిల్వ ఉండిపోవడంతో దశాబ్దాలు కాలంగా సమస్యతో ప్రయాణీకులు సతమతమవుతున్నారు. సంబందిత అధికారులు ఏ దృక్పథంతో మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర ప్రత్యేక శ్రద్ధ వహించి లూదరన్ చర్చి నుంచి పాత బస్టాండ్ వరకు అలాగే బీసీ కాలనీ నుంచి శివాలయం వరకు సిసి రోడ్డు నిర్మాణాలు చేపట్టించారు. ఎంత చేసినప్పటికీ సంబందిత అధికారులు స్పందించి తక్షణమే సిసి రోడ్ల శివారులో ప్రయాణీకలు వచ్చే పోయే విధంగా సిసి రోడ్డు కటింగ్‌ను పూడ్చి వేసి రాకపోకలు అనుకూలంగా చర్యలు చేపట్టాలని జిల్లా వైఎస్సార్ పార్టీ ప్రధాన కార్యదర్శి డోల బాబ్జి కోరారు.

# ఓట్ల లెక్కింపు కోసం పక్కా ఏర్పాట్లు

పార్వతీపురం, మే 18, ప్రభాతవార్త



సాధారణ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా, సజావుగా నిర్వహించిన విధంగానే ఈవిఎంల ఓట్ల లెక్కింపునకు అవసరమైన ఏర్పాట్లను పక్కా ప్రణాళికతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఉద్యాన కళాశాలలోని మూడెంచల భద్రత, ఓట్లలెక్కింపు కోసం కల్పించాలిస్సన భద్రత, వసతుల ఏర్పాట్లను ఎస్.పి విక్రాంత్‌పాటిల్‌తో కలిసి శనివారం పరిశీలించారు. అధిక సంఖ్యలో లెక్కింపు కేంద్రం బయట జనాలు చేరుకునే అవకాశం ఉన్నందున బారీ వాహనాలను అనుసరించకుండా వారి మళ్లించేందు సూచనలు చేశారు. ఎంట్రెన్స్ మార్గం దగ్గర గుర్తింపు కార్డులు కలిగిన సాధారణ ఏజెంట్లను మాత్రమే అనుమతించేలా పోలీస్ సిబ్బంది నియామకం, బారికేడ్లను ఏర్పాటు అంశాలపై కలెక్టర్, ఎస్పీ చర్చించారు. ఈవిఎంల స్ట్రాంగ్‌రూమ్ భద్రతను పరిశీలించిన అనంతరం, లెక్కింపు కేంద్రం వద్ద ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలను తీసుకోవాలని అధికారులను సూచించారు. పార్లమెంటు బ్యాలెట్ ఓట్ల లెక్కింపు గదులను సిద్ధం చేసి నివేదిక అందజేయాలని ఇన్‌చార్జి డిఆర్‌ఒ కేశవనాయుడును ఆదేశించారు. కంట్రోల్ రూమ్ నుంచి స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పోలీస్ పహరాను పర్యవేక్షించారు. జూన్ 4వ తేదీ లెక్కింపు ముందు రోజు కౌంటింగ్ కేంద్రం సమీపంలోని గ్రామ ప్రజలు బయట ప్రాంత నాయకులకు ఆశ్రయం కల్పించ వద్దని గ్రామాల్లో దండోరా వేయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ డాక్టర్ ఓ దిలీప్‌కిరణ్, కంట్రోల్ రూమ్ ఓఎస్‌డి ఆర్.వి సూర్యనారాయణ, పార్వతీపురం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఒ కె.హేమలత, దిశా పోలీస్ స్టేషన్ డిఎస్పీ పాలకొండ డిఎస్పీ ఎస్.ఆర్. హర్షిత, జి.వి.కృష్ణారావు, పోలీస్ భద్రతా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ ప్రసవం



దత్తిరాజేరు, మే 18, ప్రభాతవార్త

మండల కేంద్రమైన దత్తిరాజేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బలభద్రరాజపురం గ్రామానికి చెందిన గర్భిణీ ప్రసవమై మగబిడ్డకు జన్మనిచ్చింది. ప్రాథమిక వైద్యులు డాక్టర్ ఆనంద్‌కుమార్ వైద్య చికిత్స చేసి మందులు ఉచితంగా అందించారు. గర్భిణీకీ సిబ్బంది నార్మల్ ప్రసవం చేశారు. పుట్టిన బిడ్డ 3.5 కేజిలు బరువు ఉన్నాడని బిసీజీ హెచ్‌ఈపిబి, ఓరల్ పోలియో వ్యాక్సిన్ వేశామని తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారన్నారు.

# వైభవంగా వాసవీ మాత జయంతి ఉత్సవాలు



ఇచ్ఛాపురం, మే 18, ప్రభాతవార్త

స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శనివారం వాసవీమాత 4642వ జయంతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఆర్యవైశ్య సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు వి.వి.ఎస్.ఎస్.ఎస్ గుప్తాతో పాటు స్థానిక సంఘ ప్రతినిధులు వాసవి మాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అబిషేకం ఇతర హోమాలు నిర్వహించి భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. అమ్మవారికి వెండి చీరను అలంకరించి అమ్మవారి కరుణకు ప్రాప్తుల య్యారు. మూల విరాట్‌కు పంచామృత జలాభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు.

# స్ట్రాంగ్ రూంల వద్ద భద్రత పటిష్టంగా ఉండాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా

శ్రీకాకుళం, మే 18, ప్రభాతవార్త ప్రతినిధి



ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్టమైన భద్రత ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనా ఆదేశించారు. శ్రీకాకుళంలోని శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌లను ఆయన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని నమూన్, జిల్లా ఎస్పీ జిఆర్. రాధికలతో కలిసి శనివారం పరిశీలించారు. శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గంతో పాటు ఎనిమిది శాసనసభా నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్‌లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. తలుపులకు వేసిన తాళాలను, తాళాలకున్న సీళ్ళను ఆయన పరిశీలించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. అనధికార వ్యక్తులను స్ట్రాంగ్ రూమ్‌లు ఉన్న ప్రాంతంలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించ వద్దని ఆయన ఈ సందర్భంగా జిల్లా అధికారులకు స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తమీమా అన్సారియా, టెక్కలి రిటర్నింగ్ అధికారి నూరుల్ కమర్, జిల్లా పరిషత్ సీఈవో వెంకటేశ్వరరావు, డీపీవో వెంకటేశ్వరరావు, ఆయా నియోజకవర్గాలకు సంబంధించిన రిటర్నింగ్ అధికారులు, తహశీల్దార్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూమా... లూజ్ రూమా...?

## (బొంకుల దిబ్బ - బాతాఖానీ)

విజయనగరం, మే 18, ప్రభాతవార్త ప్రతినిధి



వెనకటికొకడు " చెప్పేవాడికి వినేవాడు లోకువ" అన్నాడట...." వినేవాడుంటే చెప్పేవాడు ఇంగ్లీష్‌లో కూడా హరికథ చెప్తాడు" అన్నాడట మరొకడు...ప్రస్తుతం కొందరు జిల్లా అధికారుల తీరు అచ్చం అలాగే ఉంది...సార్వత్రిక ఎన్నికల పోలింగ్ అయిపోయిన తర్వాత దాదాపు అంతా సద్దు మణిగింది..."ఎవడి గోల వాడిదే" అనే చందంగా ఎవరి పనుల్లో వాళ్ళు నిమగ్నమయ్యారు... కానీ ఒకరిద్దరు అధికారులు మాత్రం అర్ధం పర్ధం లేని చేష్టలతో...లేని పోని గందరగోళం సృష్టించారు...ఇది చాలదన్నట్టు పొంతన లేని సమాధానాలతో మరింత హై టెన్షన్ వాతావరణం క్రియేట్ చేశారు.. .విజయనగరం తహశిల్దార్ కార్యాలయం నుంచి కలెక్టరేట్ కార్యాలయానికి పోస్టల్ బ్యాలెట్ చేర్చే అంశం జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశమైంది...రాజకీయ వర్గాల్లో సంచలనం రేపింది. ప్రత్యేకించి పోటీ చేసిన ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులను ఉరుకులు, పరుగులు పెట్టించింది....అది స్ట్రాంగ్ రూమా...లేక లూజ్ రూమా... అని ప్రజలు అధికారులను ఆక్షేపిస్తూ అపహాస్యంగా మాట్లాడుకుంటున్నారూ అంటే అధికారులు చేసిన నిర్వాకం ఎలా ఉందో అర్ధం చేసుకోవచ్చు....ఇదంతా ఆ యా ఎన్నికల అధికారుల స్వయంకృతం వల్లే జరిగిందనేది నిర్వివాదాంశం.... బ్యాలెట్లు తరలించే విషయాన్ని అభ్యర్థులకు లేదా వారితో పాటు వారి ఏజెంట్లకు తెలియచెయ్యాలి...వారి సమక్షంలోనే స్ట్రాంగ్ రూమ్ ఓపెన్ చేసి నిర్దేశించిన ప్రదేశానికి తరలించాలి...కానీ ఇక్కడే సంబంధిత ఎన్నికల అధికారులు తప్పటడుగు వేశారు...అభ్యర్థులందరికీ సమాచారం ఇవ్వకుండా ఏ ఒకరిద్దరికో మాత్రమే కబురంపారు... ఇదే వివాదాస్పదమైంది...సమాచారం ఇవ్వలేదని అభ్యర్థులు, ఇచ్చామని అధికారుల మధ్య సంవాదం... సమాచారం ఎలా ఇచ్చారయ్యా మహా ప్రభో అంటే....ఓ అధికారి లిఖిత పూర్వకంగా ఇచ్చామంటాడు... మరో అధికారి మెసేజ్ ద్వారా ఇచ్చామంటాడు...నిజానికి, సమాచారం ఇవ్వడమనే దానికి ఓ పద్ధతీ పాడూ ఉంటుంది...పక్కా రిజిస్టర్ మెయింటెన్ చెయ్యాలి...దానిని కూడా ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలి... అభ్యర్థులందరూ లేదా చాలా మంది రాకపోయినా ఏం చెయ్యాలనే దానిపై ఓ క్లారిటీ ఉండాలి...కానీ ఇక్కడ అవేమీ కనబడలేదు...ఎవరో వచ్చారు కాబట్టి చేసేశామనే ధోరణిలో అధికారులు వ్యవహరించారు... లిఖిత పూర్వకమైన సమాచారం ఇవ్వడంతో పాటు దానికి సంబంధించిన ఎకనాలడ్జ్‌మెంట్ ఉండాలి...అది ముందు రోజు కనిపించలేదు...ఆ తర్వాతి రోజు మాత్రం ఈ పద్ధతి పాటించారు...ఇదెలా అనేదే మిలియన్ డాలర్ల ప్రశ్న...ఎన్నికల ప్రక్రియ మొదలైన నాటి నుంచి దాదాపు ప్రతీ రోజూ ఎన్నికల అధికారులు పక్కా ఏర్పాట్లు...పటిష్టమైన బందోబస్తు...అంటూ సుద్దులు చెప్పారు...సూక్తి ముక్తావళి వల్లించారు...అంతా పక్కాగా ఉండుంటే....మరి ఇదంతా ఎలా జరిగింది...?..ఎందుకు జరిగిందీ అనేదానికి సంతృప్తికరమైన సమాధానం లేదు...అంతా పారదర్శకంగానే జరిగిందనీ...అందరి సమక్షంలోనే జరిగిందనీ....వీడియోగ్రఫీ కూడా ఉందని అధికారులు వివరణగా చెప్పుకొచ్చారు...అంతా నిఖార్సుగానే జరిగుంటే...అందరి సమక్షంలోనే జరిగుంటే ఎందుకింత వివాదాస్పదమవుతుంది...?. ఎందుకింత చర్చ జరుగుతుంది...?. వీడియోగ్రఫీలో కూడా ఓ పార్టీకి చెందిన వాళ్ళే కనిపిస్తున్నారు గానీ మిగిలిన పార్టీల వాళ్ళెందుకు కనిపించడం లేదు..?.మాకు సమాచారం లేదని అదితి గజపతి రాజు, ఆమె తరపు లాయర్ స్పష్టంగా చెప్పారు... స్వతంత్ర అభ్యర్థి మీసాల గీత తరపు లాయర్ కూడా ఇదే విస్పష్టంగా పేర్కొన్నారు...పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థి కలిశెట్టి అప్పల నాయుడైతే ఏకంగా దీనిపై లిఖిత పూర్వకంగా జిల్లా ఎన్నికల అధికారికి ఫిర్యాదు కూడా చేశారు..ఆయనే కాదు..మరో ఒకరిద్దరి నుంచి కూడా ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు వెళ్ళాయి...నిజంగా అధికారులు చెప్పిందే నిజమైతే...ఈ అభ్యర్థులు లేదా వారి తరపు వాళ్ళు ఇవన్నీ ఎందుకు చేస్తారు....ఇంతమంది ఎందుకిన్ని ఫిర్యాదులు చేస్తారు...? అనే సందేహాలకు "ఆకాశంలో కాకులెన్నీ అంటే ఎవరైనా స్పష్టంగా ఎలా చెప్పలేరో" అలాగే సంబంధీకులు కూడా చెప్పలేరు...ఒకవేళ చెప్పినా పైన ఉదహరించినట్టు "చెప్పేవాడికీ-వినేవాడికీ" అనే చందంగానే ఉంటుంది...!.



APPALANAIDU KALISETTI
Contesting Candidate,
No.3-Vizianagaram Parliament Constituency
TELUGU DESAM PARTY

To
The District Electoral Officer,
Vizianagaram,
Andhra Pradesh.

Yours sincerely,
(Appalanaidu Kalisetti)

# సహ్రాక్షి దేవతా స్వరూపం.. దేవిపురం..

విశాఖపట్నం, ప్రభాతవార్త



దేవిపురం, భారతదేశంలో ఆంధ్ర ప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, ఉన్న అరుదైన హిందూమత ఆలయ సముదాయం. ఈ ఆలయ సముదాయం ప్రధానంగా హిందూ మతానికి సంబంధించిన శక్తి పాఠశాలకు అనుబంధముగా ఉంది. అది దేవత స్వరూపమైన సహ్రాక్షి (వెయ్యి కళ్ళు కలిగింది)కి, ఆమె భర్త కామేశ్వరుడు (శివుని అంశ)కు అంకితం.

## ఆలయ విశిష్టత.. శ్రీ మేరు యంత్రం

దేవిపురం ప్రాముఖ్యత సహ్రాక్షి మేరు ఆలయం, శ్రీ మేరు యంత్ర ఆకారంలో నిర్మించిన ఏకైక మూడు అంతస్తుల నిర్మాణం. అంటే శ్రీవిద్య ఉపాసన కేంద్రమైన శ్రీ చక్రం అని పిలిచే పవిత్రమైన హిందూ మతం రేఖాచిత్రం. 108 అడుగుల (33 మీ) చదరపు కొలత గలిగిన బేస్ పై 54 అడుగుల (16 మీ) ఎత్తు, పొడవు గల ఆలయం. ఈ ఆలయం ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుంది. ప్రధాన ఆలయానికి ప్రక్కనే కొండలపై కామాఖ్య పీఠం, శివాలయం ఉన్నాయి. సహ్రాక్షి మేరు ఆలయం గర్భగుడిలో 100 కంటే ఎక్కువగా వున్న మనిషి సైజు విగ్రహాలను ప్రదక్షిణాల ద్వారా చేరు కొనవచ్చును. ఈ దేవాలయంలో విగ్రహాలకు కుల, సంప్రదాయాలు లేదా లింగ నిమిత్తం లేకుండా సొంతముగా పూజ చేసుకోవచ్చు.

## చరిత్ర...

ఎన్.ప్రహ్లాద శాస్త్రి (అమృతఆనంద నాథ సరస్వతి), 2007లో దేవీపురాన్ని స్థాపించాడు. దేవీపురంలో సహ్రాక్షి మేరు ఆలయం నిర్మాణం 1985లో ప్రారంభమైంది. ఈ దేవాలయం పూర్తియై మొదటి కుంభాభిషేకం హిందూమత సంప్రదాయం ప్రకారం 1994లో జరిగింది. పన్నెండవ వార్షికోత్సవం ఫిబ్రవరి 2007లో జరిగింది. దేవీపురం స్థాపకుడు ప్రహ్లాద శాస్త్రి మాజీ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్, అణు భౌతిక శాస్త్రవేత్తగా ముంబైలో ఉన్న టాటా ఫండమెంటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లో 23 సంవత్సరాల కెరీర్ వదిలి 1983లో దేవీపురం ఆలయ పని ఆరంభించారు. అతను ప్రముఖ ఆధ్యాత్మిక గురువు.

శ్రీకాకుళం వార్త



# అయ్యప్ప దేవాలయంలో భారీ అన్నదానం

ఆముదాలవలస, మే18, ప్రభాతవార్త



మునిసిపాలిటీలో కొలువైన అయ్యప్ప దేవాలయంలో శనివారం భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. పుష్కరిణి పార్క్ వద్ద నున్న అయ్యప్ప దేవాలయంలో 8వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు దేవాలయానికి చేరుకుని పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. సుమారు 3000 మందికి పైగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తమ్మినేని విద్యాసాగర్, తమ్మినేని గీత, సిల్లా మల్లికార్జునరావు, అన్నెపు సురేషు, పాతిన రమణమూర్తి, జె.వెంకటేశ్వరరావు, కూన ఆంజనేయులు, కె.వి.సత్యనారాయణ, తమ్మినేని జస్వంత్, భాస్కర్ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 374 పశువులకు ఉచిత జబ్బవాపు వ్యాధి నివారణ టీకాలు

## పశువైద్యాధికారి డా.కిరణ్‌కుమార్

కోటబొమ్మాళి, మే 18, ప్రభాతవార్త



మండలంలోగల కురుడు పంచాయతీ పరిధిలోగల చౌదరికొత్తూరు, బావాజీపేట, యరకయ్యపేట, పొన్నానపేట, యలమంచిలి పంచాయతీలోగల నూకపేట, యలమంచిలి గ్రామాల్లో 374 పశువులకు శనివారం ఉచిత జబ్బవాపు వ్యాధి నివారణ టీకాలు వేయటం జరిగిందని స్థానిక పశువైద్యాధికారి డా.లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఈ టీకాలు షెడ్యూల్ ప్రకారం వేయడం జరుగుతున్నది కావున రైతులందరూ పశు వైద్య సిబ్బందికి సహకరించి తమ పశువులకు టీకాలు వేసుకునే బాధ్యతను తీసుకొని సరైన కాలంలో సక్రమంగా వేయించుకోవాలని వ్యాధులు రాకుండా నివారించుకుంటారని ఆయన కోరారు. ఈ వ్యాధి బారిన పడిన పశువులు ఎక్కువగా మరణిస్తుంటాయి. ఎక్కువగా మూడు మాసాల నుంచి ఏడు మాసాలు దూడలు ఈ వ్యాధి బారిన పడి 90శాతం దూడలు మృతిచెందుతాయి. ఈ వ్యాధి సోకిన పశువులు మేత ఆపడం, లేవలేకపోవడం ఎక్కువగా వెనుక కాళ్ల కండరాలలో గాలి చేరి, కణజాలము కుళ్లుతుంది. దీనివలన అధికంగా 104-105 డిగ్రీల జ్వరం వచ్చి చనిపోతుంటాయి. కావున పాడిరైతులు తమ పశువులను ఈ ఉచిత టీకాలు వేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ కె.ముకుందరావు, శోభ, సహాయకులు నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## సంగాం హత్యపై ఎంక్వయిరీని త్వరగా పూర్తిచేసి

# హంతకులను వెంటనే అరెస్టు చేయాలి

## రాజాం నియోజకవర్గ దళిత జెఎసి సంఘాలు

శ్రీకాకుళం, మే 18, ప్రభాతవార్త



విజయనగరం జిల్లా రేగిడి మండలం, చిన్నశిర్లాం గ్రామంలో ఈ నెల 10వ తేదీ శనివారం అర్ధరాత్రి జరిగిన దళితవాడకు చెందిన ఉత్తరావల్లి సంఘాం అనే విశ్రాంత ఉద్యోగిని హత్య చేసిన ఘటన తెలిసిందే! ఈ క్రమంలో మృతుని ఇంటి వద్దకు పలు దళిత సంఘాల నాయకులు చేరుకుని హత్యకు సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ హత్య చేసిన వ్యక్తులు ఎంతటి వారైనా పోలీసు వారు త్వరగా పట్టుకొని అరెస్టు చేసి, కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేబారికి రామప్పడు, బొత్స బుద్ధుడు, పేకేటి రామారావు, పాండ్రంకి శ్రీనివాసరావు, తేగల మోహనరావు, ఈసరి రాజు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రాజాంలో కామేశ్వరి పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ కల్తీ పెట్రోల్

## లబోదిబో అంటున్న బాధితుడు

రాజాం, మే 18, ప్రభాతవార్త




రాజాంలో అంబేద్కర్ జంక్షన్ దగ్గరలో ఉన్న కామేశ్వరి ఫిల్లింగ్ స్టేషన్లో కల్తీ పెట్రోల్ కలవరం రేపింది. రాజాం పట్టణానికి చెందిన వాసు అనే వ్యక్తి పెట్రోల్ బంక్‌లో తన ద్విచక్ర వాహనంలో సుమారుగా 2 లీటర్లు పెట్రోలు తీసుకున్నారు. అనంతరం కొంత దూరం వెళ్ళి మధ్యదారిలో తన ద్విచక్ర వాహనం అకస్మాతుగా ఆగిపోవడంతో స్థానిక మెకానిక్ షెడ్‌కి తరలించి పరిశీలించగా పెట్రోల్ కల్తీ జరిగిందని మెకానిక్ చెప్పడంతో ఒక్కసారిగా ఖంగుతిన్నాడు. ఈ విషయాన్ని బంకు యాజమాన్యానికి తెలియపరచుగా మాకు ఎటువంటి సంబంధం లేదని చెప్పడంతో మీడియాను ఆశ్రయించాడు. ఈ విషయాన్ని పై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని చెప్పడంతో యాజమాన్యం అంగీకరించడంతో విషయం సద్దుమణిగింది.

# స్ట్రాంగ్ రూంల వద్ద భద్రత పటిష్టంగా ఉండాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా -జిల్లా ఎన్నికల అధికారి డా.మనజిర్ జిలాని సమూన్, ఎస్పీలతో కలిసి స్ట్రాంగ్ రూంల పరిశీలన

శ్రీకాకుళం, మే,18, ప్రభాతవార్త



ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్టమైన భద్రత పాటించే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా ఆదేశించారు. శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూంలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారితో పాటు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధికలతో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. శ్రీకాకుళం పార్లమెంటుతో పాటు, ఎనిమిది శాసన నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడ ఉన్న భద్రతా పరిస్థితులను గమనించారు. తలుపులకు వేసిన తాళాలను, తాళాలకున్న సీళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అన్ని చోట్లా సీసీ కెమెరాలు పరిశీలన చేశారు. తనిఖీ అనంతరం సందర్శకుల రిజిష్టర్ లో ఆయన సంతకం చేశారు. మూడంచెలు గల కేంద్ర పోలీసు బలగాల గార్డును, జిల్లా ఆర్మ్డ్ పోలీసు గార్డు, సివిల్ పోలీసు బందోబస్తులను ఆయన పరిశీలించారు. ఇక్కడి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అనధికార వ్యక్తులను స్ట్రాంగ్ రూంలు ఉన్న ప్రాంతంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించరాద న్నారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం అన్ని విధాలుగా జాగ్రత్తలు వహించాలన్నారు. ఈవిఎం కంట్రోల్ రూంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తమీమా అన్సారియా, టెక్కలి రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా పరిషత్ సీఈవో వెంకటేశ్వరరావు, డిపిఓ వెంకటేశ్వరరావు, ఆయా నియోజకవర్గాలకు సంబంధించి రిటర్నింగ్ అధికారులు డాక్టర్ భరత్ నాయక్, సి.హెచ్. రంగయ్య, అప్పారావు, లక్ష్మణమూర్తి, సుదర్శన్ దొర, రామ్మోహనరావు, తహశీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, KORADA CHANDRA KUMARA GUPTA (Old Name), S/o KORADA RAMA MURTY residence at Dr.No:- 8-6-116, Main Road, Kotabommali Village & post, Kotabommali Mandal, Srikakulam District, Pin-532195, Andhra Pradesh State. Have changed my name from KORADA CHANDRA KUMARA GUPTA (OLD NAME) to KORADA CHANDRA KUMAR GUPTA (new name). Henceforth, I am being called as KORADA CHANDRA KUMAR GUPTA for all purposes.

# భారత్, బంగ్లా టి-20 వార్మప్ మ్యాచ్

## ప్రతీ జట్టూ రెండుకు బదులు ఒకే ఆట

## 27 నుండి కెనడా, నేపాల్‌తో ప్రారంభం




**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్ మ్యాచ్‌లు మరో పన్నెండు రోజుల్లో ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో దానికి ముందు వరల్డ్ కప్ టోర్నీలో పాల్గొనే జట్ల మధ్య వార్మప్ మ్యాచ్‌లను నిర్వహించనుంది. ఈ మేరకు దీనికి సంబంధిం ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ పూర్తి వార్మప్ మ్యాచ్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. ప్రతీ జట్టూ రెండేసి వార్మప్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. అయితే టీ 20 ప్రపంచ కప్ టోర్నీ ప్రారంభానికి తక్కువ సమయం ఉండటం వల్ల 20 జట్లకుగాను ఒక్కో టీమ్ ఒక్కో వార్మప్ మ్యాచ్‌ను మాత్రమే ఆడేలా ప్లాన్ చేసింది. అయితే కెనడా, ఆఫ్ఘనిస్థాన్, స్కాట్లాండ్, పపువా న్యూ గినియా, నమీబియా తదితర జట్లు రెండేసి వార్మప్ మ్యాచ్‌లు ఆడనున్నాయి. ఈ వార్మప్ మ్యాచ్‌లు ఈ నెల 27 నుండి జూన్ 1వ తేదీ వరకూ జరగనున్నాయి. ఇందులో టీమిండియా ఒక వార్మప్ మ్యాచ్ ఆడనుంది. జూన్ 1వ తేదీన న్యూయార్క్ వేదికగా టీమిండియా, బంగ్లాదేశ్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ సెన్ హావర్ పార్క్ మేక్‌షిఫ్ట్ స్టేడియం ఈ మ్యాచ్‌కు వేదిక కానుంది. 34 వేల సీటింగ్ కెపాసిటీ ఉన్న ఈ మైదానాన్ని లెజెండర్ స్ప్రింటల్ ఉసెన్ బోల్ట్ ప్రారంభించాడు. వార్మప్ మ్యాచ్‌ల షెడ్యూల్‌లో ఈనెల 27న కెనడా-నేపాల్ మధ్య మ్యాచ్ ప్రారంభం కానుండగా, అదేరోజు ఒమన్-పపువా న్యూ గినియా, నమీబియా-ఉగండా మధ్య జరగనున్నాయి. 28న శ్రీలంక-నెద ర్లాండ్స్, బంగ్లాదేశ్, యూఎస్ఏ, ఆస్ట్రేలియా-నమీబియా, 29న ఆఫ్గానిస్థాన్-ఒమన్, 30న నేపాల్-యూఎస్ఏ, స్కాట్లాం డ్-ఉగాండా, నెదర్లాండ్స్- కెనడా, నమీబి యా-పపువా న్యూ గినియా, వెస్టిండీస్- ఆస్ట్రేలియా, 31నఐర్లాండ్-శ్రీలంక, స్కాట్లాం డ్-ఆఫ్ఘనిస్థాన్, జూన్1న భారత్-బంగ్లాదేశ్ మధ్య ఈవార్మప్ మ్యాచ్‌లు జరగనున్నాయి. కాగా ఈ నెల 26వ తేదీన ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నీ ముగుస్తుండగా, దానికి దాదాపు వారం రోజుల లోపే ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నమెంట్ ప్రారంభం కానుంది. ఈటోర్నీలో టీమిండి యా తొలి 3 లీగ్ మ్యాచ్‌లను న్యూయార్క్ వేదికగా ఆడాల్సి ఉంది. ఈ మేరకే ప్రయాణ కష్టాలు తగ్గించాలని న్యూయార్క్‌లో వార్మప్ మ్యాచ్ ప్లాన్ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో న్యూయార్క్‌లో వార్మప్ మ్యాచ్ ను కూడా ఆడటం వల్ల టీమిండియాకు అక్కడి వాతావరణం, పిచ్ పరిస్థితులపై అవగాహన రానుంది. దీనికి సంబంధించి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రతినిధి స్పందిస్తూ వరల్డ్ కప్ షెడ్యూల్ చాలా తొందరగా ప్లాన్ చేశారన్నారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 ఫైనల్, ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీకి మధ్య ఓపెనింగ్ మ్యాచ్‌కు కాస్త ఎక్కువ గ్యాప్ ఉండాల్సిందని అన్నారు. పాకిస్థాన్-ఇంగ్లాండ్ జట్లు ద్వైపాక్షిక సిరీస్ ముగించుకుని 24 గంటల లోపే టోర్నీకి సిద్ధమవుతున్నాయని చెప్పారు.



## థాయ్‌లాండ్ ఓపెన్ టోర్నీలో సెమీ ఫైనల్స్‌కు భారత్

**ఢిల్లీ:** థాయ్‌లండ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ఇండియా డబుల్స్ షట్లర్లు అశ్విని పొన్నప్ప-తనీషా క్రాస్టో, సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి సెమీ ఫైనల్ చేరుకున్నారు. యంగ్ స్టర్ మీరబా మైస్నమ్ క్వార్టర్ ఫైనల్లోనే ఇంటిదారి పట్టాడు. బ్యాంకాక్‌లో జరిగిన మెన్స్ డబుల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో టాప్ సీడ్ సాత్విక్-చిరాగ్ 21-7, 21-14తో మలేషియాకు చెందిన జునైది ఆరిఫ్-రాయ్ కింగ్ యప్‌పై వరుస గేమ్స్‌లో విజయం సాధించారు. ఇక విమెన్స్ డబుల్స్ సెమీస్‌లో అశ్విని-తనీషా జంట 21-15, 21-23, 21-19తో సౌత్ కొరియాకు చెందిన ఆరో సీడ్ లీ యు లిమ్-షెన్ సెంగ్ చాన్‌పై మూడు గేమ్స్‌లో పోరాడి అద్భుత విజయం సాధించింది. అయితే మెన్స్ సింగిల్స్ క్వార్టర్స్‌లో ఇండియా యంగ్ షట్లర్ మీరబా లువాంగ్ మైస్నమ్ 12-21, 5-21తో థాయ్‌లాండ్‌కు చెందిన స్టార్ షట్లర్ నాలుగో సీడ్‌కు విటిడ్సాన్ చేతిలో వరుస గేముల్లో ఓడిపోయాడు.

## టీమిండియా కొత్త కోచ్ గౌతమ్!



**ఢిల్లీ:** టీమిండియాకు కొత్త హెచ్ కోచ్‌గా మాజీ ప్లేయర్ గౌతమ్ గంభీర్‌ను నియమించే అవకాశం ఉంది. ప్రస్తుతం జరుగుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నీ 17వ సీజన్ ముగిసిన తర్వాత హెడ్ కోచ్ నియామకంపై గంభీర్‌తో చర్చించాలని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) నిర్ణయం తీసుకున్నట్లు తెలియవచ్చింది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ వచ్చే నెల 1వ తేదీ నుండి నిర్వహించనున్న టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీ తదుపరి ప్రస్తుత టీమిండియా హెచ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ పదవీ కాలం ముగియనుంది. దీంతో రాహుల్ స్థానాన్ని గౌతమ్‌తో భర్తీ చేయాలని క్రికెట్ కంట్రోల్ బోర్డు భావిస్తోంది. కాగా ప్రస్తుతం ముగింపు దశకు చేరుకుంటున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నీలో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు మెంటార్‌గా వ్యవహరిస్తున్న గౌతమ్ జట్టును విజయపథంలో నడిపిస్తున్నాడు.

దీంతో టీమ్ ఇండియా హెడ్ కోచ్ బాధ్యతలు అప్పగించి అతడి అనుభవానిన వాడుకోవాలనే ఆలోచన క్రికెట్ బోర్డు చేస్తోంది. మరోపక్క రాహుల్ ద్రవిడ్ పదవీ కాలం జూన్ నెలాఖరుతో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఇటీవలే ఈ పోస్టుకు దరఖాస్తుల స్వీకరణకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. కోచ్ పదవికి 60 ఏళ్ల లోపు వయస్సు, కనీసం 30 టెస్టులు/ 50 వన్డేలు ఆడాల్సి ఉంది, లేదా టెస్టులు ఆడుతున్న జట్టుకు కనీసం రెండేళ్ల పాటు హెచ్ కోచ్‌గా వ్యవహించి ఉండాలి. లేదంటే ఐపీఎల్ జట్టు, ఇంటర్నేషనల్ లీగ్ జట్టు, ఫస్ట్ క్లాస్ టీమ్, నేషనల్ ఏ జుట్టు ఏదైనా ఒక దానికి కనీసం మూడేళ్ల పాటు హెచ్ కోచ్‌గా పనిచేసి ఉండాలని నోటిఫికేషన్‌లో వెల్లడించింది. దీంతో పలువురు ఇప్పటికే పలువురు ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకున్నారు.

కాగా కొత్త కోచ్ పదవీ కాలం జూలై 1 నుండి 2027 డిసెంబరు 31 వరకూ కొనసాగనుంది. 2027లో జరిగే వన్డే ప్రపంచ కప్ టోర్నీ ముగిసే వరకూ ఈ పదవిలో ఉంటాడు. ఈ ఏడాది చివరిలో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్, ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ-2025 కోసం భారత్ ఆస్ట్రేలియాలో పర్యటిస్తుంది. అలాగే వచ్చే ఏడాది ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు భారత్ పోటీలో ఉంది. ఈ కీలక సిరీస్‌లు ప్రధాన కోచ్ పర్యవేక్షించాల్సి ఉంటుంది.

## వచ్చే ఐపిఎల్ తొలి మ్యాచ్‌కు హార్దిక్ పాండ్య ఔట్



**ఢిల్లీ:** వచ్చే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025, సీజను 18లో తొలి మ్యాచ్‌కు సంబంధించి ముంబై ఇండియన్స్ జట్టు కెప్టెన్ హార్ధిక్ పాండ్య దూరం కానున్నాడు. ప్రస్తుత ఐపీఎల్-2024 టోర్నీ చివరి దశకు చేరుకుంటున్న తరుణంలో స్లో ఓవర్ రేట్ మెయింటెన్ చేసినందుకు గాను ఇండియన్ ప్రీమియర్ లీగ్ అడ్వైజరీ కమిటీ షాక్ ఇచ్చింది. అతడికి భారీ జరిమానాతో పాటు, ఓ మ్యాచ్‌లో పాల్గొనకుండా నిషేధం విధించింది. లక్నో సూపర్ జెయింట్స్‌కు, ముంబై ఇండియన్స్‌కు మధ్య జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా హార్ధిక్‌పై వేటు వేసింది. అతడికి 30 లక్ష రూపాయలు జరిమానా విధించడంతో పాటు, ఒక మ్యాచ్ ఆడకుండా నిషేధించింది. ఇదే సీజన్‌లో మూడోసారి హార్ధిక్ పాండ్య ఈ తప్పిదం చేసిన కారణంగా నిషేధం విధించినట్లు కమిటీ వెల్లడించింది. ఈ మ్యాచ్‌లో కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించినందుకు హార్ధిక్‌పై 30 లక్షల రూపాయలు చొప్పున ఫైన్ విధిస్తూ, ఒక మ్యాచ్‌లో ఆడకుండా నిషేధిస్తున్నాం అని అడ్వైజరీ కమిటీ స్పష్టం చేసింది. అతడితో పాటు, ఇంపాక్ట్ ప్లేయర్ రోహిత్ శర్మతో కలిసి జట్టులోని ప్లేయర్లందరికీ 12లక్షల రూపాయలు లేదా మ్యాచ్ ఫీజులో 50 శాతం కోత ఏది తక్కువైతే అది జరిమానా వేస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొంది. అయితే ప్రస్తుత సీజన్‌లో ముంబై జర్నీ ముగిసింది. లీగ్ దశలో 14 మ్యాచ్‌లు ఆడిన ముంబై కేవలం 4 విజయాలతో పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచింది. దీంతో 2025 సీజన్‌లోనే ముంబై ఇండియన్స్ మళ్లీ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో బరిలోకి దిగుతుంది. నిషేధం కారణంగా ఇందులో ముంబై ఇండియన్స్ జట్టు ఆడే తొలి మ్యాచ్‌లో కెప్టెన్ హార్ధిక్ ఆడే అవకాశాన్ని కోల్పోయాడు. కాగా ఈ ఇండియన్ ప్రీమియల్ లీగ్ 17వ సీజన్‌లోనే దిల్లీ క్యాపిటల్స్ జట్టు కెప్టెన్ రిషభ్ పంత్ కూడా స్లో ఓవర్ రేట్ కారణంగా ఇప్పటికే ఒక మ్యాచ్ నిషేధం ఎదుర్కొన్నాడు.

## స్పెషల్ ట్రేడింగ్‌లో లాభాల్లో ముగిసిన సూచీలు..

**ముంబై, మే 18:** శనివారం సెలవు దినం అయినప్పటికీ, దేశీయ స్టాక్ మార్కెట్లలో రెండు సెషన్లలో ప్రత్యేక లైవ్ ట్రేడింగ్ నిర్వహించబడింది. కొన్ని షరతులతో కొనసాగిన ట్రేడింగ్‌లో బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ గరిష్టానికి చేరింది. మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో రెండో సెషన్ ట్రేడింగ్ ముగింపు సమయంలో బెంచ్ మార్క్ సూచి 89 పాయింట్లు పెరిగి 74వేల పాయింట్ల మార్క్‌కు పైన స్థిరపడింది. ఇక మరో కీలక సూచి నిఫ్టీ 35.9 పాయింట్లు పెరిగి 22,502 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీబ్యాంకు సూచి 89 పాయింట్లు, నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి 224 పాయింట్లు పెరుగుదలతో శనివారం స్పెషల్ లైవ్ ట్రేడింగ్ సెషన్ ముగించాయి. ఈ క్రమంలో ఎఫ్ఎంసిజి కంపెనీల షేర్లలో కోలాహలం కొనసాగడంతో మార్కెట్లను ముందుకు నడిపించాయి. ఎన్ఎస్ఇలో నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్, హిండాల్కో, ఓఎన్‌జిసి, టిసిఎస్, గ్రాసిమ్ ఇండియా, ఎల్‌టి, బ్రిటానియా, ఎస్‌బిఐ, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, దివీస్ ల్యాబ్, భారతీఎయిర్‌టెల్, విప్రో, బజాజ్ ఆటో, బజాజ్ ఫిన్ సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, సిప్లా కంపెనీల షేర్లు తమ ప్రయాణాన్ని లాభాల్లో ముగించాయి. ఇదే క్రమంలో జెఎస్‌డబ్ల్యూ స్టీల్,



మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎల్‌టిఐఎమ్, మారుతి సుజుకి, ఐషర్ మోటార్స్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, కోల్ ఇండియా, కోటాక్‌మహీంద్రా బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటాకన్స్యూమర్ కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## ఐసిఐసిఐ మాజీ చైర్మన్ నారాయణన్ వఘుల్ మృతి



**చెన్నై, మే 18:** ప్రఖ్యాత భారతీయ బ్యాంకర్, ఐసిఐసిఐ బ్యాంకు మాజీ చైర్మన్ నారాయణన్‌వఘుల్ (88 యేళ్లు) శనివారం చెన్నైలో కన్నుమూసినట్లు ఆయన కుటుంబ సభ్యులు ఒక ప్రకటన విడుదల చేశారు. గత రెండు రోజుల క్రితం ఇంట్లో పడిపోవడంతో అపస్మారక స్థితిలోకి ఉన్న ఆయన్ను అపోలో ఆసుపత్రిలో చేర్చారు. అప్పటి నుంచి వెంటిలేటర్‌సపోర్ట్‌తో చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో పరిస్థితి విషమించడంతో శనివారం మధ్యాహ్నం 12:38 గంటలకు ఆయన మృతి చెందారు. 88యేళ్ల వయసు కలిగిన వఘుల్‌కు భార్య, ఇద్దరు పిల్లలు న్నారు. ఐసిఐసిఐ బ్యాంకును స్థాపించడంలో నారాయణన్ ప్రసిద్ధి చెందారు. ఆయన ఈ బ్యాంక్‌కి 24యేళ్లపాటు చైర్మన్‌గా, సిఇఒగా సేవలందించారు. నారాయణన్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో మొదట కెరీర్ ను ప్రారంభించారు. ఆతర్వాత 44యేళ్ల వయసులో 1981లో బ్యాంకు ఆఫ్ ఇండియా చైర్మన్‌గా నియమితులై పబ్లిక్ సెక్టార్ బ్యాంకుకి అతి పిన్న వయస్కుడైన చైర్మన్‌గా గుర్తింపుపొందాడు. 1984వరకు ఆయన అదే పదవిలో ఉన్నారు. నారాయణన్ వఘుల్ ప్రతిభ గురించి ప్రధాని రాజీవ్ గాంధీకి తెలియడంతో, ఆయన్ను 1985లో ఐసిఐసిఐ లిమిటెడ్‌లో చైర్మన్, సిఇఒగా తీసుకున్నారు. 2009వరకు అక్కడే ఉన్నారు. ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ కంపెనీ అయిన ఐసిఐసిఐ సెక్యూరిటీస్‌ను స్థాపించడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. 1991లో ఆర్థిక సరళీకరణ సమయంలో నారాయణన్ అనేక ఆర్థిక సమ్మేళనాలు ఉద్భవించేలా చేశారు. ఆయన 1991లో బిజినెస్ మ్యాన్ ఆఫ్ ది ఇయర్ అవార్డును అందుకున్నారు. నారాయణన్ భారతీయ బ్యాంకింగ్‌లో కొత్త శకానికి పునాది వేశారు. 2006 లో ఎకనామిక్ టైమ్స్ ద్వారా లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులను అందుకున్నారు. వాణిజ్యం, పరిశ్రమలకు చేసిన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం 2009లోపద్మభూషణ్‌తో సత్కరించింది.

# వాణిజ్యం

## ఆర్‌బిఐని గడువు కోరిన 'హిందూజా'!



**ముంబై, మే 18:** అప్పులఊబిలో కూరుకుపోయిన అనిల్ అంబానీ కంపెనీ రిలయన్స్ కేపిటల్ కొనుగోలుదారు హిందూజా గ్రూప్ కంపెనీ దక్కించుకున్న విషయం విదితమే. ఈ క్రమంలో కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయడానికి మరింత సమయంలో పడుతోంది. వాస్తవానికి దీనిపై రిలయన్స్ కేపిటల్ అడ్మినిస్ట్రేటర్ ఆర్‌బిఐని సంప్రదించారు. హిందూజా గ్రూప్ కంపెనీకి ఆస్తులను బదలీ చేయడానికి 10 రోజుల సమయం కోరారు. వాస్తవానికి రిలయన్స్ కేపిటల్‌ఆస్తులను హిందూజా గ్రూప్ కంపెనీ ఏషియా ఎంటర్‌ప్రైజెస్‌కు బదలీ చేసేం దుకు గడువు పూర్తయింది. అయితే అనుకున్న దాని కంటే ప్రక్రియ ఆలస్యం అవడంతో ప్రస్తుతం రిలయన్స్ కేపిటల్ అడ్మినిస్ట్రేషన్ మే 27 వరకు ఆర్‌బిఐ నుంచి గడువు పొడిగింపును కోరింది. ఎన్‌సిఎల్‌టి ఆర్డర్‌ప్రకారం హిందూజా గ్రూప్‌కంపెనీ కోసం రిజల్యూషన్ ప్లాన్‌ను అమలు చేయడానికి గడువు మే 27గా ఉంది. ముంబై బెంచ్ ఫిబ్రవరి 27న రిజల్యూషన్ ప్లాన్‌ను ఆమోదిస్తూ, మే 27లోగా రిజల్యూషన్ ప్లాన్‌ను అమలు చేయాలని ఇండస్ ఇండ్ ఇంటర్నేషనల్ హోల్డింగ్స్ లిమిటెడ్‌ను ఆదేశించింది. ఈ డీల్ కింద రూ.9,650 కోట్ల పరిష్కార ప్రణాళికను ట్రిబ్యునల్ ఆమోదించిన విషయం విదితమే. ఇటీవల ఇండస్ ఇండ్ ప్రతినిధి మాట్లాడుతూ కొనుగోలును వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. మే 27, 2024 నాటికి ఎన్‌సిఎల్‌టి గడువులోగా దీన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ఐఆర్‌డిఎఐ ఆమోదం పొందిన 48గంటల్లో బిడ్ మొత్తాన్ని చెల్లించడం ద్వారా డీల్‌ను పూర్తి చేస్తామని ఇండస్ ఇండ్ ఇంటర్నేషనల్ చైర్మన్ అశోక్ హిందూజా గతంలో చెప్పారు.

## శ్రీలంకలో ఫోన్‌పే సేవలు..

**ముంబై, మే 18:** భారత దేశంలో డిజిటల్ చెల్లింపుల విభాగంలో పురోగతి ప్రపంచ దేశాలను కూడా ఆకర్షిస్తోంది. ప్రతిరోజూ కోట్ల మంది ప్రజలకు నిరంతరాయంగా సేవలు అందిసునతన్న యుపిఐ వ్యవస్థ ఇతర దేశాలకు కూడా విస్తరిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా శ్రీలంకలో భారత ఫిన్‌టెక్ దిగ్గజం ఫోన్‌పే తన సేవలను అందించడానికి రంగం సిద్ధం చేసుకుంది. దేశంలోని టాప్ యుపిఐ చెల్లింపు ఆటగాళ్లలో ఒకరుగా ఉన్న ఫోన్ పే ప్రస్తుతం తన సేవలను పొరుగున ఉన్న శ్రీలంకకు కూడా విస్తరిస్తోంది. ఈక్రమంలో భాగంగా ఫోన్‌పే లంకకు చెందిన లంకపే సంస్థతో బాగస్వామ్యం కుదుర్చుకుంది. దీంతో దేశీయ స్టార్టప్ కంపెనీ తన వ్యాపారాన్ని ద్వీపదేశంలోనూ ప్రారంభించింది. ఇకపై భారతీయ పర్యాటకులు శ్రీలంకను సందర్శించే టప్పుడు సులభంగా లంకపే క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేసి చెల్లింపులు చేయవచ్చని కంపెనీ వెల్లడించింది. ఈ చెల్లింపు గందరగోళాల నుంచి ప్రజలకు సహాయం చేయడానికి ఫోన్ పే ఇప్పుడు డబ్బు బదలీని సులభతరం చేసింది. ఇక్కడ ఎవరైనా వ్యక్తి ఫోన్ పే యాప్ ద్వారా లంకపే క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేసి, చెల్లింపు చేసినప్పుడు వారినుంచిమొత్తం డబ్బు భారతీయ కరెన్సీలో డెబిట్ చేయబడుతుంది. అలాగే ట్రాన్సాక్షన్ సమయంలోనే మారకం రేటు కూడా మీకు చూపబడుతుంది. ఇది భారతీయ ప్రయాణికులకు ఉపయుక్తంగా ఉంటుందని లంకపే సిఇఒ సన్నా డి సిల్వా సంతోషం వ్యక్తం చేశారు. భారత దేశంలో 2016లో ప్రవేశపెట్టబడిన ఫోన్ పే యాప్ ప్రస్తుతం 520 మిలియన్ల మంది వినియోగదారులను కలిగి ఉంది. అలాగే 38 మిలియన్ల మంది వ్యాపారులు ఉన్నారు. ఈ డిజిటల్ చెల్లింపు సంస్థ ద్వారా ప్రస్తుతం దాదాపు రోజుకు 230 మిలియన్ల లావాదేవీలు జరుగుతాయి.




## డబ్బు విత్‌డ్రా రూల్స్ మార్చిన ఇపిఎఫ్‌ఒ

**న్యూఢిల్లీ, మే 18:** ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యంలో పనిచేస్తున్న ఉద్యోగులు తప్పనిసరిగా పిఎఫ్ చెల్లిస్తుంటారు. అయితే కొన్ని అత్యవసర, అనుకోని సమయాల్లో ఈ మొత్తాన్ని తిరిగి విత్‌డ్రా చేసుకునేందుకు వెసులుబాటు కల్పించబడుతుంది. దీనికి సంబంధించిన కీలక నిబంధనల్లో మార్పులు చేయబడ్డాయి. వాస్తవానికి పిఎఫ్ అనేది పదవీ విరమణ సమయంలో తీసుకునే మొత్తం. కానీ ప్రస్తుత కాలంలో చాలా మంది తమ అవసరాలకు అనుగుణంగా మధ్యలోనే పిఎఫ్ విత్‌డ్రా చేసేస్తున్నారు. ఈ క్రమంలో మానవ ప్రమేయం వల్ల అనేక సార్లు చెల్లింపులు ఆలస్యం అవుతున్నాయి. దీనిని పరిష్కరించేందుకు ఇపిఎఫ్‌ఒ తాజాగా ఆటో సెటిల్‌మెంట్ పద్ధతిని ప్రవేశపెడుతోంది. ప్రజల పిఎఫ్ సొమ్ము విత్‌డ్రావల్ అభ్యర్థనలను సులభతరం చేసే ప్రక్రియను కొన్ని నెలల క్రితం ప్రారంభించగా ప్రస్తుతం అది అమల్లోకి వచ్చింది. ఎడ్యుకేషన్, వివాహం క్లెయిమ్‌ల కోసం రూల్ 68కె కింద ఆటోసెటిల్‌మెంట్ సౌకర్యం అందించబడింది. ఇదే క్రమంలో రూల్ 68బి కింద గృహ కొనుగోలుకు క్లెయిమ్‌లను ఆటోమేట్ చేసినట్లు ఇపిఎఫ్‌ఒ మే 13న విడుదల చేసిన సర్క్యులర్ ద్వారా తన సభ్యులకు వెల్లడించింది. అలాగే వైద్య చికిత్స కోసం పిఎఫ్ మొత్తాన్ని ముందస్తుగా పొందేందుకు రూల్ 68జె కింద ఇచ్చే మొత్తాన్ని ఏప్రిల్ 16, 2024న జారీ చేసిన సర్క్యులర్ ద్వారా పెంచారు. పైన పేర్కొన్న నాలుగు అవసరాలకు మానవ ప్రమేయం లేకుండా రూ.లక్ష వరకు సభ్యులు ఆటో-సెటిల్‌మెంట్ కింద డబ్బు విత్ డ్రా చేసుకునేందుకు అనుమతించబడ్డారు. పిఎఫ్ సభ్యులు రూల్ 68జె కింద అనారోగ్య చికిత్స కోసం ఇపిఎఫ్‌ఖాతా నుంచి కొంతభాగాన్ని ఉపసంహరించుకోవచ్చు. అలాగే తన కుటుంబసభ్యులు చికిత్సకోసం తీసుకునేందుకు అనుమతి ఉంటుంది. అలాగే రూల్68కె కింద పిఎఫ్ ఖాతాదారుడు తన కుమార్తె లేదా కుమారుడు, సోదరి లేదా సోదరుని వివాహానికి డబ్బువిత్‌డ్రా చేయవచ్చు. పిల్లల ఉన్నత విద్యకు కూడా దీని కింద పిఎఫ్ సొమ్ము ఉపసంహరణకు అనుమతి ఉంది. ఇక చివరిగా రూల్ 68బి కింద ఇంటి కొనుగోలు లేదా నిర్మాణం కోసం డబ్బును విత్‌డ్రా చేసుకోవడానికి అనుమతిస్తుంది. అలాగే ఇంటి రెనోవేషన్, మార్పులు చేర్పులకు కూడా పిఎఫ్ సొమ్మును అడ్వాన్స్ రూపంలో ఉపసంహరించుకోవచ్చు.



## అమెజాన్ ఉద్యోగులకు ఎంతో కష్టం!

**వాషింగ్టన్, మే 18:** ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్‌లో కిందిస్థాయి ఉద్యోగులు దుర్భర జీవితం గడుపుతున్నారని ఓ అధ్యయనం వెల్లడించింది. అమెజాన్ వేతనాలను గంటకు 15 డాలర్లకు పెంచిన ఐదు సంవత్సరాల తర్వాత, పరిశోధకులు చేసిన సర్వేలో సగంమంది వేర్‌హౌస్ వర్కర్లు తాము తిండికి, వసతికి కూడా ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. అమెరికాలో అమెజాన్ ఉద్యోగులు పరిస్థితి మెరుగుపడిందా, తిండితింటున్నారా, ఆకలితో ఉంటున్నారా, అదే, ఇతర చెల్లింపులు చేయగలుగుతున్నారా వంటి అంశాలతో వారి ఆర్థిక శ్రేయస్సుపై ఒక సర్వే నిర్వహించింది. ఇందులో 53 శాతం మంది తాము గడచిన మూడు నెలల్లో తిండికి కూడా కష్టాలు పడినట్లు నివేదించారు. ఇంది అద్దెలు, ఇతర చెల్లింపులకు అవస్థలు పడినట్లు 48శాతం మంది పేర్కొన్నారు. సియాటిల్‌కు చెందిన వాల్ మార్ట్ తర్వాత అమెరికాలో రెండవఅతిపెద్ద ప్రైవేట్ కంపెనీ అమెజాన్. యుఎస్ వేర్ హౌసింగ్‌పరిశ్రమ వర్క్ ఫోర్స్‌లో అమెజాన్ 29 శాతం వాటాను కలిగి ఉందని పరిశోధకుల అంచనా. అమెజాన్ వేర్‌హౌస్‌లలో పనిచేసే ఉద్యోగులను సోషల్ మీడియా ప్రకటనల ద్వారా 98 ప్రశ్నలతో కూడిన ఆన్‌లైన్ సర్వే చేసింది అధ్యయన బృందం. యుఎస్ వ్యాప్తంగా 42 రాష్ట్రాల్లోని మొత్తం 1,484 మందికార్మికుల నుంచి స్పందనలను క్రోడీకరించి నివేదికను విడుదల చేసింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.